రెండవ పంచవర్ష ప్రణాళిక

శ్రీకాకుళం జిల్లా

1959-60

ప్రణాళిక, స్థానిక పరిపాలనాశాఖ

ఆంధ్ర ప్రదేశ్

రెండవ పంచవర్ష ప్రణాళిక

శ్రీకాకుళం జిల్లా

1959-60

ప్రణాళిక, స్థానిక పరిపాలనాశాఖ

ఆంధ్ర ప్రదేశ్

25 న. పై.

విషయసూచిక

వరుస సంఖ్య	వివరాలు	పేజీ నెం.
	మనవిమాట	(ముందుపేజీ)

మొదటిభాగం

1.	సాధారణ విషయాలు	1
2.	రెండవప్రణాళికలోని నాలుగవ సంవత్సరపు కార్యక్రమ స్వరూపం	13

రెండవ భాగం

అభివృద్ధి కార్యక్రమాలు

1.	వ్యవసాయోత్పత్తి	25
2.	చిన్నతరహా నీటిపారుదల పనులు	37
3.	భూమి అభివృద్ధి	40
4.	పశు గణాభివృద్ధి	41
5.	అడవులు	44
6.	మత్స్య సంవర్ధన	46
7.	సహకారం, గిడ్డంగులు, మార్కెట్లు	49
8	జాతీయ విస్తరణ సేవా కేంద్రాలు, సామాజికాభివృద్ధి కేంద్రాలు	58
9.	పంచాయితీలను పటిష్ఠం చేయటం	60
10.	పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు ...	61
11.	విద్యుచ్ఛక్తి	62
12.	గ్రామీణ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు	63

13. చేనేత పరిశ్రమ 68
14. రోడ్లు 70
15. విద్య 74
16. వైద్యం 83
17. ప్రజారోగ్యం 85
18. గ్రామీణ, పట్టణ నీటి సరఫరా 87
19. గృహ నిర్మాణం 88
20. కార్మికులు- కార్మిక సంక్షేమం 88
21. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు కులాల సంక్షేమం.... 90
22. షెడ్యూల్డు తెగల సంక్షేమం.... 95
23. స్త్రీ సంక్షేమం 103
24. సాంఘిక సంక్షేమం 104
25. మునిసిపలు రోడ్లు, అభివృద్ధి పనులు 105
26. రేడియో ప్రసారం 105
27 ప్రచారం 106
28. అర్థగణాంకశాఖ 107
29. తంతి తపాలా సౌకర్యాలు 107
30 రైలు మార్గాలు 107
31. శ్రీకాకుళం జిల్లా ప్రణాళిక, అభివృద్ధిసంఘం సభ్యుల జాబితా 110

మనవిమాట

రాజ్య ప్రణాళికలోని జిల్లావారీ వివరాలను పొందుపరుస్తూ ప్రచురించిన జిల్లా ప్రణాళికల వరసలో 1959—60 సంవత్సరానికి సంబంధించిన యీ ప్రచురణ నాలుగవది. ఈ ప్రచురణయొక్క మొదటి భాగంలో జిల్లాకు సంబంధించిన సాధారణ గణాంక సమాచారం యివ్వబడింది. సాధ్యమైన మేరకు నేటివరకు లభ్యమయిన గణాంక వివరాలు యిందు పొందుపరుప బడినాయి. రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద రాజ్య ప్రభుత్వం తలపెట్టిన నాలుగవ సంవత్సరపు కార్యక్రమాన్ని గురించి కూడ క్లుప్తంగా యీ భాగంలో వివరింపబడింది. ఇక రెండవ భాగంలో తంతి, తపాలా, రైలుమార్గాలతో సహా అభివృద్ధి కార్యక్రమాల వివరాలు యివ్వబడినాయి. ఈ ప్రచురణ జిల్లా పరిషత్తులకు కొంత ఉపయోగకరంగా ఉంటుందని, యీ ప్రచురణను యింకా మేలుగా రూపొందించటానికి పరిషత్తులు సూచనలు చేస్తాయని ఆశించబడుతున్నది. సూచనలు ఎవరు పంపినా సంతోషంతో స్వీకరించబడతాయి. వాటిని హైదరాబాదులోనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళికాశాఖ డిప్యూటి కార్యదర్శిగారికి పంపవచ్చును.

హైదరాబాదు.
తేది, 13-12-1959.

సి. నరసింహం
ప్రభుత్వ కార్యదర్శి
ప్రణాళిక, స్థానిక పరిపాలనా శాఖ

మొదటి భాగం

సాధారణ విషయాలు

సాధారణ విషయాలు

విస్తీర్ణం, వర్గీకరణ

ఈ జిల్లా విస్తీర్ణం 3,902 చదరపు మైళ్లు. ఇందులో 2 రెవిన్యూ డివిజన్లు, 11 తాలూకాలు ఉన్నాయి. 1956—57 సంవత్సరంలో యీ జిల్లాలోని భూమి క్రింది విధంగా వర్గీకరించబడింది.

	విస్తీర్ణం ఎకరాలలో	మొత్తంవిస్తీర్ణంలో శాతం
మొత్తం భూమి విస్తీర్ణం	24,91,076	—
అడవులుండే ప్రదేశం	4,33,217	17.4
బీడు భూమి, సాగుక్రిందకురాని భూమి	4,52,891	18.2
వ్యవసాయేతర కార్యాలకు ఉపయోగించబడుతున్న భూమి	71,198	2.9
సాగుకు లాయక్ అయిన బంజరు	2,04,929	8.2
శాశ్వత పచ్చికబీళ్ళు, యితర పచ్చిక బయళ్లు	93,385	3.8
సాగు చేయబడే నికరపు విస్తీర్ణంలో చేర్చబడని నానా రకాల చెట్లు, తోటలు, పంటలు ఉండే భూమి	25,792	1.0
ప్రస్తుత బంజర్లు	1,37,608	5.5
ఇతర బంజర్లు	1,39,295	5.6
మొత్తం సాగుచేయబడే భూమి	9,32,761	37.4
ఒకసారికి మించి సాగుచేయబడే భూమి	2,46,362	9.9
మొత్తంపంట భూమి	11,79,123	47.3

వేర్వేరు ఋతుపవనాలవల్ల మొత్తం వర్షపాతం
(అంగుళాలలో)

	1956—57	1955—56	మామూలు
నైఋతి ఋతుపవనాలు	42.3	34.0	26.9
ఈశాన్య ఋతుపవనాలు	13.0	21.2	10.5
శీతాకాలం	0.1	0.4	0.9
వేసవికాలం	1.9	3.2	4.3
మొత్తం	57.3	58.8	42.6

నీటి వనర్లు. నీటి పారుదల

నాగావళి, వంశధార, బాహుద నదులు యీ జిల్లాలో ముఖ్యనీటిపారుదల వనర్లు. పార్వతీపురం తాలూకాలోని తోటపల్లి దగ్గర నాగావళి నదిపై ఆనకట్ట ఒకటి నిర్మించబడింది. ఇక్కడినుండి నీటిపారుదల కాలువలు త్రవ్వబడినాయి. నాగావళినది, దాని ఉపనది అయిన స్వర్ణముఖితో కలిసి పాలకొండ, శ్రీకాకుళం తాలూకాలోని చాలా భూములకు, పార్వతీపురం తాలూకాలలోని కొన్ని భూములకు నీటి పారుదలను కలుగచేస్తున్నది. వంశధార నదివల్ల పాతపట్టణం, శ్రీకాకుళం తాలూకాలోని పలు ప్రాంతాలకు నీటి పారుదల జరుగుతున్నది. ఇచ్ఛాపురం తాలూకాలోని భూములకు బహుదనది నీటి పారుదలజరుగుతున్నది.

ఈ జిల్లాలోని నీటివనర్లు, వాటిద్వారా 1956—57 లో యీ జిల్లాలో నీటి పారుదల జరిగిన భూమి విస్తీర్ణం వివరాలు క్రింద యివ్వబడినాయి.

నీటి వనర్లు

1.	ప్రభుత్వ కాలువలు	....	79
2.	ప్రయివేటు కాలువలు	....	17
3.	బావులు		
	(ఎ) గొట్టపు బావులు	....	—

	(బి) నీటిపారుదలకు మాత్రం ఉపయోగించబడే యితరబావులు.	—
	(i) ప్రభుత్వమువారివి.	
	(ఎ) రాతికట్టడం గలవి.	—
	(బి) రాతికట్టడం లేనివి	—
	(ii) ప్రయివేటువి	
	(ఎ) రాతికట్టడం గలవి	4,715
	(బి) రాతికట్టడం లేనివి	4,215
4.	గృహకార్యాలకు మాత్రం ఉపయోగించ బడుతున్న బావులసంఖ్య	10,900
5.	ఉపయోగంలో లేని బావులసంఖ్య	40
6.	రిజర్వాయర్లు	—
7.	చెరువులు	
	(ఎ) నూరు ఎకరాలు అంతకన్న ఎక్కువ ఆయకట్టు కలవి	1,992
	(బి) నూరు ఎకరాలకన్న తక్కువ ఆయకట్టు గలవి	7 324

నీటిపారుదల జరుగుచున్న భూమి విస్తీర్ణం

1	ప్రభుత్వ కాలువలద్వారా	1,68,550
2.	ప్రయివేటు కాలువలద్వారా	13,307
3.	చెరువులద్వారా	2,45,137
4.	బావులద్వారా	

	(ఎ) కేవలం నీటి పారుదలకు ఉపయోగించ బడేవి	....	[illegible],112
	(బి) ఇతర నీటి పారుదల వనరులకు తోడ్పడేవి	....	3,[illegible]5
	(సి) ఇతర వనరులు (ఊటకాలువలు మొదలయినవి)	....	21,642
5.	నీటిపారుదల జరుగుచున్న మొత్తం భూమి	....	4,77,[illegible]48
6.	పంటపండే నికరపు భూమిలో నీటి పారుదల జరిగే భూమి శాతం	....	5[illegible].2
7.	ఒకే సంవత్సరంలో ఒకసారి కంటె ఎక్కువగా నీటి పారుదల జరిగే విస్తీర్ణం	....	68,579
8.	నీటిపారుదల వల్ల పంటలు పండే మొత్తం భూమి విస్తీర్ణం	....	5,46,827
9.	పంటపండే మొత్తం విస్తీర్ణంలో నీటిపారుదల జరిగే విస్తీర్ణం యొక్క శాతం	....	46.8
10.	స్వంత ఆయకట్టుండే బావులు	....	—
11.	గుర్తించ బడిన నీటిపారుదల వనరులకు తోడ్పడే బావులు	....	[illegible],770
12.	నీటిపారుదల జరిగే మొత్తం నికరపు విస్తీర్ణంలో స్వంత ఆయకట్టుండే బావులద్వారా		

నీటిపారుదల జరిగే విస్తీర్ణం యొక్క శాతం	....	5.8
13. అయిలు ఇంజన్ల సంఖ్య.	...	8

పంటలు

వరి, జొన్న, కుంబు, మొక్కజొన్న, రాగి, కొఱ్ర, వరగు, సమాయి—యివి యీ జిల్లాలో పండించబడే ముఖ్యమైన ఆహారపంటలు. చెరకు, జనుము ముఖ్యమైన వ్యాపార పంటలు. వేరుశెనగ, నువ్వులు, పొగాకుకూడ పండించబడుతున్నాయి. ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలోని కోస్తా ప్రాంతాలలో కొబ్బరి తోటలు ఎక్కువగా ఉన్నాయి. పనసతోటలు, జీడితోటలు కొబ్బరితోటల తర్వాత చెప్పుకోదగ్గవి. 1956—57 లో సాగుచేయబడిన భూమి పండించబడిన పంటల వివరాలు క్రింద యివ్వబడినాయి.

పంటలు	విస్తీర్ణం ఎకరాలలో	మొత్తం పంట (టన్నులలో)
1. చిరుధాన్యాలు		
1. వరి	5,40,546	2,38,630
2. గోధుమ	—	—
3. జొన్న	13,417	2,800
4. సజ్జ	26,794	6,470
5, బార్లి	—	—
6. మొక్కజొన్న	1,055	400
7. రాగి	92,823	35,610
8. కొఱ్ఱ	1,758	400
9. వరగు	6,155	1,730

10.	సమాయి	10,924	2,070
11.	ఇతర చిరుధాన్యాలు	22,814	4,330
	మొత్తం చిరుధాన్యాలు	7,16,286	2,92,440

2. పప్పుధాన్యాలు

1.	శనగలు	127	20
2.	పెసలు	73,405	7,080
3.	కందులు	5,607	810
4.	మినుములు	14,504	1,350
5.	ఉలవలు	37,390	3,010
6.	ఇతర పప్పుధాన్యాలు	17,759	1,080
	మొత్తం పప్పుధాన్యాలు	1,48,792	13,350

3. సంబారాలు

1.	పోకచెక్కలు	15	---
2.	మిరపకాయలు	8,024	6,450
3.	అల్లం	46	వివరాలు అందుబాటులో లేవు
4.	పసుపు	1,693	,,
5.	వెల్లుల్లి	2,405	,,
6.	ధనియాలు	96	,,
7.	చింతపండు	4,841	,,
8.	ఇతర సంబారాలు	1,566	,,
	మొత్తం సంబారాలు	18,687	6,450

4. చక్కెర పంటలు

1. చెరకు	21,250	17,191
2. తాటి	2029	వివరాలు అందుబాటులో లేవు
3. ఇతరములు	2,364	,,
మొత్తం చక్కెర పంటలు	25,643	17,191

5. పండ్లు కూరగాయలు

1. (ఎ) తాజాపండ్లు

(i) అరటి పండ్లు	4,010	వివరాలు అందుబాటులో లేవు
(ii) నిమ్మజాతికి చెందిన పండ్లు	483	వివరాలు అందుబాటులో లేవు
(iii) మామిడిపండ్లు	19,981	,,
(iv) ఇతర తాజాపండ్లు	156	,,
మొత్తం తాజా పండ్లు	25,724	,,

(బి) ఎండుపండ్లు

(i) జీడిగింజలు	6,107	వివరాలు అందుబాటులో లేవు
(ii) ఇతరఎండుపండ్లు	5	,,
మొత్తం ఎండుపండ్లు	6,112	,,
మొత్తం ఎండు పండ్లు, తాజాపండ్లు,	31,836	---

2. కూరగాయలు

(ఎ)	బంగాళ దుంపలు	326	---
(బి)	క్రరపెండలము	1,204	వివరాలు అందు బాటులో లేవు
(సి)	చిలగడ దుంపలు	1,234	,,
(డి)	ఉల్లిగడ్డల్లు	2,126	10,250*
(ఇ)	ఇతరకూరగాయలు	1,427	1,671
	మొత్తం కూరగాయలు	6,317	11,921
	మొత్తం పండ్లు, కూరగాయలు దుంప పంటలతో సహా	38,153	11,921

6. వివిధ రకాలకు చెందిన

యితరఆహారపంటలు	1,307	—
మొత్తం ఆహారపంటలు	9,48,542	—

ఆహారేతర పంటలు

1. నారలు

1.	ప్రత్తి	1,202	130 (బేళ్లు)
2.	బొంబాయి జనుము	92,838	2,06,560
3.	జనుము	710	వివరాలు అందు బాటులో లేవు
4.	ఇతర నారలు	—	---
	మొత్తం నారలు	94,750	2,06,690

2. నూనె గింజలు

(ఎ) ఆహారంలో ఉపయోగించ బడేవి

1.	వేరుశనగ	76,041	34,980టన్నులు
2.	కొబ్బరి	12,522	120
3.	నువ్వులు	26,755	3,770
4.	రేప్ విత్తనాలు, ఆవాలు	691	—
5.	కుసుమలు	—	—
6.	ఇతరములు	—	—
	మొత్తం	1,16 009	38,870

(బి) ఆహారంలో ఉపయోగించ బడనివి

(i)	ఎల్లగిసె విత్తనాలు	—	—
(ii)	ఆముదాలు	701	60
(iii)	నిగర్ విత్తనాలు	9,346	వివరాలు అందు బాటులో లేవు
(iv)	ఇతరములు	228	,,
	మొత్తం ఆహారంలో ఉపయోగించబడని నూనె గింజలు	10,275	60
	మొత్తం నూనె గింజలు	1,26,284	—

3. ఆద్దకం రంగులు, తోళ్ల పరికరాలు

(1)	నీలిమందు (అద్దకం కోసం)	1	—
(2)	ఇతర అద్దకపు రంగులు	—	—
	మొత్తం అద్దకం రంగులు	1	—

4. మందులు, మత్తు పదార్థాలు		
1. కాఫి	—	—
2. జనుము	---	—
3. తమలపాకులు	409	—
4. పొగాకు	3,870	1,570
5. ఇతర మందులు, మత్తు పదార్థాలు	1,907	—
మొత్తం మందులు, మత్తు పదార్థాలు	6,186	1,570
5. పశు గ్రాసపు పంటలు	311	
6. పచ్చి ఎరువు పైరులు		
1. జనుము	51	—
2. నీలిమందు	361	—
3. ఇతరములు	372	—
మొత్తం పచ్చి ఎరువు పైరులు	784	—
7. వివిధ ఆహారేతర పంటలు	2,264	
1. మొత్తం ఆహారేతర పంటలు	2,30,581	19,581
2. మొత్తం పంట భూమి	11,79,123	—
3. ఒకసారి కంటె ఎక్కువగా పండే భూమి	2 46.362	—
4. నికరపు పంట భూమి	9,32,761	—

స్థానిక పరిపాలన

30—9—59 తేదీ నాటికి యీ జిల్లాలో శ్రీకాకుళం, సాలూరు, బొబ్బిలి, పార్వతీపురములలో నాలుగు మునిసిపాలిటీలు, 1,305 పంచాయతీలు ఉన్నాయి.

తపాలా కార్యాలయాలు

1—4—1959 తేదీ నాటికి యీ జిల్లాలో ఒక హెడ్ ఆఫీసు, 28 సబ్. ఆఫీసులు, 359 బ్రాంచి ఆఫీసులు, 28 టెలిగ్రాఫ్ ఆఫీసులు 4 టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు. 17 పబ్లిక్ కాల్ ఆఫీసులు ఉన్నాయి.

రైలు మార్గాలు

ఈశాన్య రైల్వేకు చెందిన 147 మైళ్ళ బ్రాడుగేజి రైలుమార్గం, 21 మైళ్ళ న్యారోగేజి రైలుమార్గం యీ జిల్లాలో ఉన్నాయి. మద్రాసు కలకత్తా రైలుమార్గం చీపురుపల్లి, శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, సొంపేట, ఇచ్ఛాపురం తాలూకాలమీదుగా పోతుంది. టెక్కలి తాలూకాలోని నౌపడ నుండి పాతపట్నం మీదుగా ఒరిస్సా రాష్ట్రంలోని పర్లాకిమిడి, గుణుపూరులకు ఒక న్యారోగేజి రైలుమార్గం ఉన్నది. విజయనగరం రాయపూరు బ్రాడుగేజి రైలుమార్గం సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం తాలూకాలమీదుగా పోతుంది. బొబ్బిలినుండి సాలూరుకు బ్రాడుగేజి రైలుమార్గం ఉన్నది. పాలకొండ, నరసన్నపేట తాలూకా కేంద్రాలకు మాత్రం రైలు సౌకర్యంలేదు

రోడ్లు

ఈ జిల్లాలో 1,011 మైళ్ల రోడ్లు ఉన్నాయి. అవి క్రింది విధంగా వర్గీకరించ బడినాయి, (1-4-1959)

		మైళ్లు.
1.	జాతీయ రహదారులతో సహా రాజ్యరహదార్ల శాఖచే నిర్వహించ బడుతున్న రోడ్లు.	584

2.	మునిసిపాలిటీలచే నిర్వహించబడుతున్న రోడ్లు.	62
3.	స్థానిక సంస్థలచే నిర్వహించ బడుతున్న రోడ్లు.	365
	మొత్తం.	1,011

సహకారం

30—6—1957 తేదీనాటికి యీ జిల్లాలో 12 రాజ్య మరియు కేంద్ర పరపతేతర సంఘాలు, 975 వ్యవసాయ సహకార సంఘాలు, 112 వ్యవసాయేతర సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో సభ్యుల సంఖ్య వరుసగా 2,768; 99204 మరియు 24,019.

విద్య

1955—56 లో యీ జిల్లాలోని విద్యా సంస్థల సంఖ్య క్రింద యివ్వబడింది.

1.	ఉన్నతపాఠశాలలు,	45
2.	మాధ్యమిక పాఠశాలలు.	9
3.	ప్రాథమిక పాఠశాలలు.	2,295
4.	వయోజన విద్యా కేంద్రాలు,	159
5.	ప్రత్యేక పాఠశాలలు, వృత్తి విద్యా కేంద్రాలు.	8
6.	కళాశాలలు. (వృత్తి విద్యాకళాశాలలు కలుపుకొని)	1
	మొత్తం.	2,517

వైద్యం, ఆసుపత్రులు.

శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు రెండింటిలోను కలిపి 27. జనరలు ఆసుపత్రులు, 25 వైద్యశాలలు ప్రత్యేకచికిత్స కోసం 2 ఆసుపత్రులు ఉన్నాయి.

రెండవ ప్రణాళికలోని నాలుగవ సంవత్సరపు కార్యక్రమ స్వరూపం

ప్లానింగు కమీషను ఉద్యోగులతోను, కేంద్ర మంత్రాంగశాఖల ఉద్యోగులతోను రాజ్య ప్రభుత్వోద్యోగులు సంప్రదింపులు జరిపిన తరువాత రెండవ ప్రణాళిక యొక్క నాలుగవ సంవత్సరపు కార్యక్రమం క్రింద రు. 37.66 కోట్ల మొత్తాన్ని ఖర్చుపెట్టడానికి నిర్ణయించబడింది. అయితే వివిధ విషయాలను పరిశీలించిన తరువాతను, ప్రణాళిక, అభివృద్ధి విషయాలను గురించి సలహాలనిచ్చుటకు ఏర్పాటు చేయబడిన రాజ్యాలవారి సంఘంలో యీ విషయాన్ని గురించి సమగ్రచర్చలు జరిపినఅనంతరం రాజ్యప్రభుత్వం వారు ఈ సంవత్సరం ఖర్చుపెట్టదలచిన మొత్తాన్ని రు. 42.03 కోట్లకు పెంచడానికి నిర్ణయించారు. ఈ విధంగా కేటాయింపు మొత్తాన్ని పెంచటానికి ముఖ్య కారణాలేవంటే:

1. ఈ సంవత్సరం కేటాయింపు మొత్తాన్ని హెచ్చుచేయక పోయినట్లయితే రెండవ ప్రణాళిక యొక్క ఆఖరిసంవత్సరంలో చేయవలసిన పనులు ఎక్కువగా మిగిలిపోతాయి;

2. పెంచబడిన కేటాయింపు మొత్తాన్ని ఖర్చుపెట్టటానికి తగిన విధంగా రాజ్యపరిపాలనా యంత్రాంగం సంసిద్ధం చేయబడింది;

3. ప్రస్తుతమున్న ఆదాయమార్గాలను పూర్తిగా వినియోగించుకోవలసిన అవసరం ఎంతో ఉన్నది;

4. రాజ్య ప్రభుత్వం యొక్క ఆదాయమార్గాలుకూడ యీపాటి ప్రణాళికను అమలు పరచటానికి చాలినంతగా వున్నాయి.

ప్రతి అభివృద్ధి కార్యక్రమంక్రిందా కేటాయించబడిన మొత్తం పెంచబడింది. ఈ వివరాల్ని మొదటి పట్టికలో చూడవచ్చును.

ఈ సంవత్సరం ఖరుపెట్టదలచిన మొత్తం ఇదివరకటి సంవత్సరాలకంటే చాలఎక్కువ. గత సంవత్సరం మొదట నిర్ణయించి, తరువాత సవరించబడిన

మొత్తాలకంటే ఇది వరుసగా రు. 12 మరియు 7 కోట్లు ఎక్కువ. ప్రణాళిక యొక్క మొదటినాలుగు సంవత్సరాల్లోను కేటాయించబడిన మొత్తం వివరాలు రెండవ పట్టికలో చూడవచ్చును.

వివిధ విషయాల పద్దుక్రింద యివ్వబడిన కార్యక్రమాల కేటాయింపు విషయంలో చేయబడిన కొద్దిపాటి తగ్గింపు మినహా మిగతఅన్ని అభివృద్ధి కార్యక్రమాల క్రిందా కేటాయింపు మొత్తం అధికం చేయబడింది. అయితే 1958-59 సంవత్సరంతో పోల్చిచూస్తే కేటాయింపులో ఎక్కువభాగం పరిశ్రమలకు, రవాణాకు, సాంఘిక కార్యక్రమాలకు ప్రత్యేకించబడిన విషయం విదితం కాగలదు. అయినప్పటికి వివిధ కార్యక్రమాలకు దాదాపు గత సంవత్సరంలో యివ్వబడిన క్రమంలోనే ప్రాధాన్యం యివ్వబడింది.

ఈ సంవత్సరం అమలు పరచటానికి ప్రతిపాదింపబడిన పథకాలు. వాటికి కేటాయించబడిన డబ్బు, సాధించదలచిన లక్ష్యాలను గురించిన సమగ్ర వివరణలు రెండవ భాగంలో చూడవచ్చును.

ఈ సంవత్సరపు కార్యక్రమాన్ని గురించి సంగ్రహంగా తెలపటం కోసం 1959--60 లో సాధించదలచిన లక్ష్యాలను గురించిన వివరాలు క్రింద యివ్వబడినాయి.

కొన్ని లక్ష్యాల వివరాలు.

పద్దు	యూనిట్లు	1959—60 సంవత్సరపు లక్ష్యాలు
1. వ్యవసాయం		
ఆహార ధాన్యాల ఉత్పత్తి	000 టన్నులు	
(i) పెద్దతరహా నీటిపారుదల పనులు	,,	190.60
(ii) చిన్నతరహా నీటిపారుదల పనులు	,,	38.70
(iii) భూమి అభివృద్ధి	,,	44.50

(iv)	ఎరువులు, రసాయనిక ఎరువులు	,,	43.00
(v)	మేలురకం విత్తనాలు	,,	21,00
(vi)	సస్య రక్షణ	—	—
(vii)	పై కార్యక్రమాల క్రింద ఉత్పత్తికి వీలు కల్పించ బడిన తరువాత మేలురకం వ్యవసాయ విధానాలు అవలంబించటానికి		89.60
			427·40
	ఆహారేతర పంటలవల్ల తగ్గించు:		11.30
			416.10

		000	
	చిన్నతరహా నీటిపారుదల పనులు	ఎకరాలు	
	నీటిపారుదల కల్పించబడుతున్న భూమి	—	వివరాలు అందుబాటులో లేవు
	విత్తనాల క్షేత్రాలు	సంఖ్య	188
(i)	భూమి స్వాధీనం చేసుకోబడినట్టి వాటి సంఖ్య	—	—
(ii)	వ్యవసాయ కార్యకలాపాలు ప్రారంభించ బడినట్టి వాటి సంఖ్య.	—	—
(iii)	విత్తనాల ఉత్పత్తి ప్రారంభమైన వాటి సంఖ్య	—	—

		000	
	ఎరువులు	టన్నులు	
(i)	పట్టణాలలో గోతి ఎరువు	,,	245 16
(ii)	గ్రామాల్లో గోతి ఎరువు	,,	ప్రతి పంచాయతీలోను 75 టన్నులు
(iii)	పచ్చి ఎరువులు	,,	0.40

రసాయనిక ఎరువులు	000 టన్నులు	
(i) అమ్మోనియం సల్ఫేటు	,,	148.40
(ii) సూపర్ ఫాస్ఫేటు	,,	47.50
(iii) యూరియా	,,	19.50
(iv) అమ్మోనియం నైట్రేట్	,,	27 50
(v) కాల్షియం అమ్మోనియం నైట్రేటు	,,	8.00
రాజ్య ప్రభుత్వంచే భూములలో స్థిరపరచే బడేటటువంటి భూముల్లేని కుటుంబాలు	సంఖ్య	వివరాలు అందు బాటులో లేవు

2. పశుగణాభి వృద్ధి

కీలక గ్రామ పథకం.

కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు	సంఖ్య	11
కీలక గ్రామ కేంద్రాలు	,,	66

3. సహకారం

చిన్న తరహా సంఘాలు.

(i) పటిష్ఠం చేయబడేవి	సంఖ్య	1,000
(ii) క్రొత్తవి	,,	1,000
(iii) సహకార వ్యవసాయ సంఘాలు	,,	12
(iv) సహకార వ్యవసాయ సంఘాలు. విస్తీర్ణం ఎకరాలలో		3,376
సహకార ఏజన్సీల ద్వారా యివ్వ బడే వ్యవసాయ ఋణం	రూపాయలు లక్షలలో (సంవత్సరానికి)	
స్వల్పకాలిక ఋణాలు	,,	1,320

మధ్యకాలిక ఋణాలు	,,	130
దీర్ఘకాలిక ఋణాలు	,,	171
మార్కెటింగు ఫైనాన్సు	,,	450

4. సామాజికాభివృద్ధి బ్లాకులు

(జాతీయ విస్తరణ సేవా కేంద్రాలతోసహా)

సంఖ్య	సంఖ్య	మొదటిదళ బ్లాకులు 26
		రెండవదళ బ్లాకులు. 20
జనాభా	మిలియన్లు	1,675
ఉపయోగం పొందే గ్రామాల సంఖ్య	సంఖ్య	1,600

5. పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు

సంభవమయ్యే అదనపు నీటిపారుదల	000 ఎకరాలు	418
అదనంగా నీటిపారుదల కల్పించబడే భూమి	,,	418

6. విద్యుచ్ఛక్తి

అదనపు ఇన్‌స్టాల్డు కెపాసిటి	000 కిలోవాట్లు	29.750
33 కిలోవాట్లకు మించిన ట్రాన్సుమిషను లైన్లు	మైళ్ళు	290
33 కె.వి. మరియు అంతకంటె తక్కువ ట్రాన్సుమిషనులైన్లు	మైళ్ళు	400
విద్యుతీకరణం చేయబడే పట్టణాలు, గ్రామాల సంఖ్య.	సంఖ్య	200

7. వరద నివారణ.

అదనంగా రక్షణకల్పించబడే భూమి	000 ఎకరాలు	48

8. రోడ్లు.

నిర్మించబడే కంకరరోడ్లు.	మైళ్ళు	29.4

9. విద్య.

సంస్థలు.	సంఖ్య	
ప్రాథమిక పాఠశాలలు, జూనియరు బేసిక్ పాఠశాలలు కలుపుకొని	,,	1,600
జూనియరు బేసిక్ పాఠశాలలు		419
మాధ్యమిక పాఠశాలలు, సీనియరు బేసిక్ పాఠశాలలు కలుపుకొని	,,	32
సీనియరు బేసిక్ పాఠశాలలు	,,	—
ఉన్నత పాఠశాలలు.	,,	18
హైయ్యర్ సెకండరీ పాఠశాలలు	.	10
బహుళార్థ సాధక పాఠశాలలు	,,	4
సాంకేతిక విద్య—డిగ్రీ/డిప్లొమా	,,	—
వివిధ తరగతులలో చేర్చుకోబడే విద్యార్థుల సంఖ్య	డిప్లొమా	1,150
	డిగ్రీ	360
i నుండి v తరగతి వరకు	సంఖ్య ,,	50,000
vi నుండి viii తరగతి వరకు	,,	20,910
ix నుండి xi తరగతి వరకు	,,	6,900

ఉపాధ్యాయులకు శిక్షణ శిక్షణ పాఠశాలల్లో (బేసిక్, నాన్ బేసిక్ తరగతులు కలుపుకొని) చేర్చుకోబడే వారి సంఖ్య	సంఖ్య	2,250
శిక్షణ కళాశాలలలో (బేసిక్, నాన్-బేసిక్ తరగతులు కలుపుకొని) చేర్చుకోబడేవారి సంఖ్య	సంఖ్య	200

10. ఆరోగ్యం

ఆరోగ్య కేంద్రాలు	సంఖ్య	
సామాజికాభివృద్ధి కార్యక్రమం కింద ఇతర కార్యక్రమం క్రింద	,,	20
కుటుంబ నియంత్రణ కేంద్రాలు	సంఖ్య	
i పట్టణ కేంద్రాలు	,,	15
ii గ్రామీణ కేంద్రాలు	,,	44
శిక్షణ సౌకర్యాలు		
i డాక్టర్లు	సంఖ్య	450
ii నర్సులు	,,	120
iii దాయీలు	,,	720
iv సహాయక నర్సు-మంత్రసానులు	,,	90
v మంత్రసానులు	,,	158

11. గృహనిర్మాణం

పారిశ్రామిక గృహవసతి		
నిర్మించ బడిన యూనిట్లు	,,	1,365
తక్కువ ఆదాయం గలవారికి గృహ నిర్మాణం	,,	—

నిర్మించ బడిన యూనిట్లు సంఖ్య	ఆర్. సి. ఎఫ్.	680
	డి. టి. పి.	180

12\. కార్మికులు, కార్మిక సంక్షేమం.

వృత్తి పనివారికి శిక్షణ	సంఖ్య	వివరాలు అందు బాటులో లేవు
శిక్షణ కేంద్రాలు	,,	—
శిక్షణ యివ్వబడిన వారి సంఖ్య	,,	1 816

13\. వెనుకబడిన తరగతుల సంక్షేమం.

షెడ్యూల్డు తెగలు.		
స్కాలరుషిప్పులు	,,	2,465
సహాయం చేయబడిన కుటుంబాలు	,,	637
తెరవబడిన వైద్యాలయాలు	,,	—
నిర్మించబడిన రోడ్లు.	మైళ్ళు	78
షెడ్యూల్డు కులాలు.		
స్కాలరు షిప్పులు	సంఖ్య	4,900
సహాయంచేయబడిన కుటుంబాలు	,,	850
విముక్త జాతులు.		
స్కాలరు షిప్పులు	,,	—
పునరావాసం కల్పించబడిన కుటుంబాలు,	,,	275
ఇతర వెనుకబడిన తరగతులు.		
స్కాలరు షిప్పులు	,,	5,780
సహాయంచేయబడిన కుటుంబాలు	,,	—

మొదటి పట్టిక

1959—60 సం.పు ప్రణాళికలో కేటాయించబడిన మొత్తం వివరాలు
(రూపాయలు లక్షలలో)

వరుస సంఖ్య	అభివృద్ధి కార్యక్రమం	1959-60 లో కేటాయింపు ఆంధ్ర	తెలంగాణా	ఆంధ్ర ప్రదేశ్	మొత్తం ప్రణాళిక కేటాయింపుకు శాతం
1	2	3	4	5	6
	వ్యవసాయ కార్యక్రమాలు –	687.142	373.080	1060.222	25.23
1.	వ్యవసాయోత్పత్తి	120.710	47.180	167.890	4.00
2.	చిన్నతరహా నీటిపారుదల పనులు	105. 81	69. 19	175.000	4.16
3.	భూమి అభివృద్ధి	5.300	—	5.300	0.13
4.	పశుసంవర్ధన	66.062	21.470	87.532	2.08
5.	పాడిపరిశ్రమ, పాల సరఫరా	12.550	15.940	28.490	0.68
6.	అడవులు	16.520	21.720	38.240	0.91
7.	భూసార సంరక్షణ	13.810	6.060	19.870	0.47
8.	మత్స్య సంవర్ధన	15.710	7.290	23.000	0.55
9.	సహకారం, గిడ్డంగులు, మార్కెటింగు	81.370	58.270	139.640	3.32
10.	వివిధ విషయాలు	3.000	1.360	4.360	0.10
11.	జాతీయ విస్తరణ సేవా కేంద్రాలు, సామాజికాభివృద్ధి కార్య క్రమాలు.	240.850	119.150	360.000	8.57
12.	పంచాయితీలను పటిష్టం చేయటం.	5.450	5.450	10.900	0.26

వరుస సంఖ్య	అభివృద్ధి కార్యక్రమం	1959-60 లో కేటాయింపు ఆంధ్ర	తెలంగాణా	ఆంధ్ర ప్రదేశ్	మొత్తం ప్రణాళిక కేటాయింపుకు శాతం
1	2	3	4	5	6
	నీటి పారుదల, విద్యుచ్ఛక్తి	994.960	711.090	1706.050	40.60
13.	బహుళార్థ సాధక ప్రాజెక్టులు	445.000	255.000	700.000	16.66
14.	పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు.	242.470	265.220	507.690	12.08
15.	విద్యుచ్ఛక్తి.	307.490	190.870	498.360	11.86
	పరిశ్రమలు,	219.720	75.410	295.130	7.02
16.	పెద్దతరహా, మధ్యతరహా పరిశ్రమలు	83.850	—	83.850	1.99
17.	గ్రామీణ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు	88.750	54.630	143.380	3.41
18.	చేనేత పరిశ్రమలు	47.120	20.780	67.900	1.62
	రవాణా	145.920	64.430	210.350	5.01
19.	రోడ్లు.	116.090	64.430	180.520	4.30
20.	రోడ్డు రవాణా	29.830	—	29.830	0.71
	సాంఘిక కార్యక్రమాలు	514.980	361.826	876.806	20.86
21.	విద్య.	188.670	134.610	323.280	7.69
22.	వైద్యం	88.060	61.940	150.000	3.57
23.	ప్రజారోగ్యం	46.540	30.390	76.930	1.83

వరుస సంఖ్య	అభివృద్ధి కార్యక్రమం	1959-60 లో కేటాయింపు ఆంధ్ర	తెలంగాణా	ఆంధ్ర ప్రదేశ్	మొత్తం ప్రణాళిక కేటాయింపుకు శాతం
1	2	3	4	5	6
24.	గ్రామీణ, పట్టణ నీటి సరఫరా	16.340	33.280	49.620	1.18
25.	గృహ నిర్మాణం	46. 17	66. 08	112.250	2.67
26.	కార్మికులు, కార్మిక సంక్షేమం	16.510	14.050	30.560	0.73
27.	వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల సంక్షేమం	40.920	14.350	55.270	1.32
28.	షెడ్యూల్డుతెగల సంక్షేమం	48.160	5.666	53.826	1.28
28.	స్త్రీ సంక్షేమం	4.110	1.460	5.570	0.13
30.	సాంఘిక సంక్షేమం	19 500	—	19.500	0.46
	వివిధ విషయాలు.	49.250	4.710	53.960	1.28
31.	రాజధాని అభివృద్ధి.	20.000	—	20.000	0.48
32.	మునిసిపలు రోడ్లు, అభివృద్ధి పనులు	11.590	—	11.590	0.28
33.	రేడియో ప్రసారం	4.860	1.670	6.530	0.15
34.	ప్రచారం.	3.760	3.040	6.800	0.16
35.	అర్థ గణాంక శాఖ.	9.040	—	9.040	0.21
	మొత్తం.	2611.972	1519.546	4202.518	100.00

రెండవ భాగం

అభివృద్ధి కార్యక్రమాలు

వ్యవసాయోత్పత్తి

మేలురకం విత్తనాల ఉత్పత్తి, పంపకం

(విత్తనాల క్షేత్రాలు, విత్తనాల స్టోర్లు)

వ్యవసాయోత్పత్తిని ఎక్కువచేసే ఉద్దేశంతో ప్రతి బ్లాకులోను ఒక విత్తనాల క్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి, ఒక విత్తనాల స్టోరును నిర్మించడానికి సంబంధించిన పథకం భారత ప్రభుత్వం వారి ప్రోద్బలంతో ప్రారంభించబడింది. ప్రాథమిక విత్తనాల క్షేత్రాలను నిర్వహించటం కోసం రిజిస్టరయిన ఉత్పత్తి దారులకు పంపకం చేయుడానికి గాను పెద్ద ఎత్తున మూల విత్తనాలను ఉత్పత్తి చేసేటందుకు యీ విత్తనాల క్షేత్రాలు ఉపయోగపడతాయి. రిజిస్టరయిన ఉత్పత్తిదారులు తమ పొలాల్లో మేలు రకం విత్తనాలను వ్యవసాయశాఖవారి కట్టుదిట్టమైన పర్యవేక్షణ క్రింద ఉత్పత్తి చేస్తారు. ఇందులో సగం విత్తనాలు వీరినుండి సేకరించబడి రైతులకు సరఫరా చేయుటంకోసం వివిధ విత్తనాల స్టోర్లలో నిలువ చేయబడతాయి. ఈ సంవత్సరంలో 129 విత్తనాల క్షేత్రాలను, 129 విత్తనాలస్టోర్లను ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి గాను ప్రణాళికలో రు. 42.29 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 4.95 లక్షల మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించ బడింది. ఈ మొత్తంతో 17 విత్తనాల క్షేత్రాలు, 17 విత్తనాలస్టోర్లు ఈ జిల్లాలో ఏర్పాటు చేయబడతాయి.

తక్కువ ధరలకు విత్తనాల సరఫరా

ఈ పథకం క్రింద మేలురకం వరి, జొన్న, గోధుమ, మొక్కజొన్న, కాయధాన్యాల విత్తనాలు రిజిస్టరయిన ఉత్పత్తిదారులనుండి కొనబడి తగ్గింపు ధరలకు రైతులకు సరఫరా చేయబడతాయి. ఇలా తగ్గింపుధరలకు సరఫరా చేయబడే వరి, గోధుమ, మొక్కజొన్న విత్తనాల ఖరీదు మణుగుకు రెండు రూపాయలు; జొన్న విత్తనాల ఖరీదు మణుగుకు ఒక రూపాయి. ఈ పథకం 1956—57 నుండి తెలంగాణా ప్రాంతంలో అమలు నందున్నది. ఈ సంవత్సరంలో యీ పథకాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడ విస్త

రింప చేయడానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు గాను 1959—60 ప్రణాళికలో రు. 7.53 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులోరు. 5.22 లక్షల మొత్తం ఆంధ్ర ప్రాంతంలో విత్తనాలను పంచడానికిగాను ప్రత్యేకించ బడింది. మిగత రు. 2.31 లక్షల మొత్తం తెలంగాణా ప్రాంతానికి ప్రత్యే కించబడింది. ఈ జిల్లాలోని రైతులకుకూడ యీ పథకం క్రింద సమకూరే లాభాలు లభ్యమవుతాయి.

పంట చీడల, తెగుళ్ల నివారణ

పంటలకు తగిలే చీడలను, తెగుళ్లను అరికట్టేటందుకు నివారణ చర్య లను తీసికోవడం కోసం వ్యవసాయశాఖ డిపోలలో ఉన్న పరికరాలను ఎక్కువ చేయటానికిగాను స్ప్రియర్లను (పిచికారీలు), డస్టర్లను (పొడిచల్లుసాధనాలు) కొనటానికి యీ పథకం క్రింద ఉద్దేశించ బడింది. ప్రతిజిల్లా కేంద్రంలోను నియమించ బడిన ప్లాంట్ ప్రొటెక్షన్ అసిస్టెంట్లకు సలహాలివ్వటంకోసం ఇద్దరు ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు (మైకాలజీకి ఒకరు, ఎంటమాలజీకి ఒకరు) నియ మించబడినారు. సస్యరక్షణ చర్యలు తీసికోవటం కోసం ఒక సంచార దళం కూడ 1957—58 లో ఏర్పాటు చేయబడింది. ఈ దళానికి మూడు సంచార వ్యానులు సమకూర్చ బడినాయి. ఇవి యిప్పుడు ఆంధ్ర ప్రాంతంలో పని చేస్తున్నాయి. ఈ పథకం క్రింద నియమించబడిన సిబ్బందిని, సంచార సస్య రక్షణ దళాన్ని కొనసాగించటానికి, విద్యుచ్ఛక్తితో నడుపబడే 70 స్ప్రియర్లను. చేతితో నడుపబడే 500 డస్టర్లను కొనటానికిగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 5.42 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.49 లక్ష యీ జిల్లాకు ప్రత్యేకించ బడింది.

అద్దెకొనుగోలు పద్ధతిపై వ్యవసాయ పనిముట్ల పంపకం.

షుగర్ కేన్ క్రషర్లు (చెరకుగానుగలు), బండ్ ఫార్మర్లు (గట్లు వేసే పని ముట్లు), త్రాషింగు మెషన్లు (గింజవిడదీసే యంత్రాలు), విన్నోయింగ్ ఫాన్లు, (గాలిచక్రాలు) మొదలయినటువంటి మేలురకం వ్యవసాయ పనిముట్లను నగదు చెల్లించి చిన్న తరహా రైతులు కొనుక్కోలేరు. ఇందువల్ల అవసర మున్న ఆంధ్రప్రాంతంలోని రైతులకోసం వీటినికొని ఆయిలు ఇంజన్లు, ఎలక్ట్రిక్

మోటారు పంపు సెట్ల విషయంలో వలనే అద్దె-కొనుగోలు పద్ధతిపై రైతులకు పంపకం చేయటానికి యీ పథకం క్రింద ఉద్దేశించ బడింది. ప్రతిరైతుకు వ్యక్తిగత హామీపై రు 800 ల వరకు షనిముట్ల రూపంలో ఋణం యివ్వ బడుతుంది. ఈ ఋణంపై సంవత్సరానికి నూటికి నాలుగు రూపాయల వడ్డీ లెక్కకట్టబడుతుంది. ఈ మొత్తం నాలుగు సమానవాయిదాలలో వసూలు చేయబడుతుంది. 1957—58 లోను 1958—59 లోను యీ పథకం అమలు జరుపబడింది. ఈ సంవత్సరంలో యీ పథకం కొనసాగించ బడుతుంది. ఇందుకు రు. 1.00 లక్ష కేటాయించ బడింది. ఇందులో రు. 0.10 లక్ష యీ జిల్లాలో వినియోగించ బడుతుంది.

పట్టణాల్లో కంపోస్టు ఎరువుతయారి, పంపకం.

పట్టణాల్లో కంపోస్టు ఎరువు తయారిని, పంపకాన్ని అధికంచేసే ఉద్దేశంతో యీ పథకం క్రింద మునిసిపాలిటీలకు, మేజరు పంచాయితీలకు ఋణాలు యివ్వబడతాయి. ఆంధ్ర ప్రాంతంలో స్థానిక సంస్థలకు ఋణా లను యివ్వటం కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 3.00 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ జిల్లాలోని స్థానిక సంస్థలకుకూడ యీ ఋణ సహాయం లభిస్తుంది. 7,500 టన్నుల కంపోస్టు ఎరువు తయారు చేయబడి యీ జిల్లాలోని రైతులకు పంపకం చేయబడుతుందని, ఇది 1,500 ఎకరాల భూమికి సరిపోగలదని, ఇందుమూలంగా అదనంగా 187.5 టన్నుల పంట పండుతుందని ఆశించ బడుతున్నది.

స్థానికంగా లభ్యమయ్యే చెత్తచెదారాలతో ఎరువుల తయారి.

స్థానికంగా లభ్యమయ్యే చెత్త చెదారం మొదలైన వాటిని నిలువచేసి మేలురకపు పద్ధతులలో కంపోస్టు తయారు చేయడం ద్వారా గ్రామ సీమల్లో ఎరువుల ఉత్పత్తిని అధికం చేయడమే యీ పథకంయొక్క లక్ష్యం. మొట్ట మొదట బ్లాకు ప్రాంతాలలో యీ పథకాన్ని అమలు జరపడానికి, తరువాత రెండవ ప్రణాళికాంతంనాటికి రాజ్యం అంతటికీ యీ పథకాన్ని విస్తరింపచేయ డానికి ప్రతిపాదింప బడింది. 1957—58 లోను 1958-59 లోను రాజ్యంలోని 56 బ్లాకులలో యీ పథకం అమలు జరుప బడింది. ఎరువులను తయారు

చేయడంకోసం స్థానికంగా లభ్యమయ్యే పదార్థాలను అభివృద్ధి చేయడానికి అవలంబించ వలసిన విధానాలను గురించి 12,565 మంది రైతులకు శిక్షణ యివ్వబడింది. ఇద్దరు ఫీల్డు మెన్యూరియల్ ఆఫీసర్లు, 20 మంది కంపోస్టు ఇన్‌స్పెక్టర్లు, 20 మంది ఫీల్డు మెన్‌లు, ఒక అప్పరు డివిజను గుమాస్తా, యిద్దరు లోయరు డివిజను గుమాస్తాలు, ముగ్గురు టైపిస్టులు, నలుగురు జవానులతో కూడినప్రత్యేక సిబ్బంది కూడ యీ పథకం క్రింద నియమించ బడింది. పై సిబ్బందిని కొనసాగించటానికి, మరి 47 బ్లాకులకు, యీ పథకాన్ని విస్తరింప చేయడానికిగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 4.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ 47 బ్లాకుల్లో 30 ఆంధ్రప్రాంతంలోను, 17 బ్లాకులు తెలంగాణాప్రాంతంలోను ఉంటాయి. ఈ సంవత్సరంలో 13,000 మందిరైతులకుశిక్షణ యివ్వబడుతుందనికూడ ఆశించబడుతున్నది. ఈ సంవత్సరంలో ఈ పథకం భద్రగిరి, మురపాక, రామభద్రపురం బ్లాకులకు యీ పథకం విస్తరింప చేయబడుతుంది. ఈ జిల్లాలోని రైతులుకూడ ఈ పథకం వల్ల ప్రయోజనం పొందుతారు.

మలమూత్రాదులనుండి గోతి ఎరువును తయారు చేయడం

సఫాయి సౌకర్యాలున్న గ్రామపంచాయితీలలో మలమూత్రాదులనుండి, చెత్తనుంచి గోతి ఎరువును ఉత్పత్తి చేయడాన్ని ఈ పథకం ఉద్దేశిస్తున్నది. 1958—59 లో ఆంధ్రప్రాంతంలోని 66 పంచాయితీలకు, తెలంగాణా ప్రాంతంలోని 33 పంచాయితీలకు మొత్తం 99 పంచాయితీలకు ఋణాలను ఇవ్వడానికి రూ. 2.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని పంచాయతీలకు ఋణాలక్రింద మరొక రూ. 2.00 లక్షలు ఇవ్వడానికి ఉద్దేశింపబడింది. అందులో కొంత మొత్తం ఈ జిల్లాలోని పంచాయతీలకుకూడా ఇవ్వబడుతుంది. సుమారు 400 టన్నుల గోతి ఎరువు ఉత్పత్తి చేయబడుతుంది. 80 ఎకరాలలో యిది ఉపయోగించబడుతుంది. ఇందువల్ల ఈ జిల్లాలో అదనంగా 10 టన్నుల పంట పండుతుంది.

చేతితో నడుపబడే స్ప్రేయర్లను, డస్టర్లను తగ్గింపు ధరలకు సరఫరా చేయడం

పంటలకు పెద్ద ఎత్తున చీడలు, తెగుళ్లు తగిలినప్పుడు వీలయినంత త్వరగా సస్య రక్షణ చర్యలను తీసికోవడానికిగాను రైతులు, సహకార

సంఘాలు, పంచాయితీలు మొదలైన సంస్థలు కావలసినన్ని స్ప్రేయర్లను డస్టర్లను కలిగి యుండేటట్లు చేయడమే యీ పథకం యొక్క ఉద్దేశం. కొన్న ధరలో సగం ధరకు యీ పరికరాలు సరఫరా చేయబడతాయి. మిగత సగం ధరను కేంద్ర, రాజ్య ప్రభుత్వాలు భరిస్తాయి. 500 చేతితోనడుప బడే స్ప్రేయర్లను, డస్టర్లను కొనటంకోసం 1958—59 లో రు. 0,90 లక్ష మంజూరు చేయబడింది. ఇంకా 500 స్ప్రేయర్లను, డస్టర్లను కొని సరఫరా చేయడం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.90 లక్ష కేటాయించ బడింది. ఇందులో 25 యీ జిల్లాల్లో రు. 0.045 లక్ష వ్యయంతో సరఫరా చేయబడతాయి.

ఆంధ్ర ప్రదేశ్ లో పండ్లతోటల అభివృద్ధికి సంబంధించిన పథకం

ప్రస్తుతం పండ్లతోటల క్రింద ఉన్న ప్రాంతాన్ని అధికం చేయడం క్రొత్త ప్రాంతాల్ని పండ్లతోటల క్రిందకు తీసుకురావడం మూలంగా పండ్ల ఉత్పత్తిని పెంచడానికి, వ్యవసాయోత్పత్తిని వివిధ మార్గాలలో అభివృద్ధిచేసే టందుకు పండ్ల ఉత్పత్తిని అధికంచేయడానికిగాను ప్లానింగు కమీషనువారు చేసిన సిఫారిసులకు అనుగుణంగాను యీపథకం 1957—58లో ప్రారంభించ బడింది. ఈ పథకంక్రింద రైతులకు పాత పండ్ల తోటల సముద్ధరణ కోసం ఎకరానికి రు. 65 ల చొప్పున స్వల్పకాలిక ఋణాలు, క్రొత్త ప్రాంతాలను పండ్లతోటల క్రిందకు తీసుకొని రావడం కోసం ఎకరానికి రు. 150 లు మొదలు కొని రు. 300 ల వరకు దీర్ఘకాలిక ఋణాలు మంజూరు చేయబడతాయి. 1957—58 1958—59 సంవత్సరాలలో రు. 11.00 లక్షల వరకు ఋణాలు యివ్వబడినాయి. ఈ పథకాన్ని కొనసాగించటం కోసం ప్రణాళికలో రు. 8.86 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 1.36 లక్షల మొత్తం కడప జిల్లా అనంతరాజు పేటలో ఉన్న ఫ్రూట్ స్పెషలిష్టు ఆధీనంలో ఉంచ బడింది. అవసరం కలిగే జిల్లాలకు యీ డబ్బు తిరిగి పంపకం చేయడానికి వినియోగించ బడుతుంది. మిగిత మొత్తంలో రు. 0.40 లక్ష యీ పథకం క్రింద యీ జిల్లాలో ఋణాలు పంపకం చేయడానికిగాను వినియోగించ బడుతుంది.

ప్రత్తి పంట అభివృద్ధి పథకం

బీడు భూములను, బంజరు భూములను సాగు క్రిందకు తీసుకురావడం, ఆహారేతర పంటలకు బదులు ప్రత్తి పంటను వేయడం, రెండు పంటలను వేయడం, పంటకుపంటకు మధ్య ప్రత్తిని పండించటం, మేలురకపు విత్తనాలను పంపకం చేయడం, రసాయనిక ఎరువుల వాడకం మొదలైనటువంటి విస్తృతమయిన, తీవ్రమయిన వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా యీపథకం క్రింద రెండవ ప్రణాళికా కాలంలో ఒక్కొక్క బేలు 392 పౌనులుండే 20,000 బేళ్ల ప్రత్తిని అధికంగా ఉత్పత్తి చేయటానికి ప్రతిపాదింపబడింది. మొదటి మూడు సంవత్సరాల కాలంలో ఉత్పత్తి 12,000 బేళ్ల వరకు పెరిగింది. ఈ పథకం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.40 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ పథకాన్ని నిర్వహించ వలసిన బాధ్యత అప్పగించబడిన క్రింది అధికార్లకు పై మొత్తం క్రిందివిధంగా పంపకం చేయబడింది. విత్తనాలు మొదలయిన వాటిని కొని వారు పంపకం చేస్తారు.

			రూపాయలు, లక్షలలో,
1.	కాటన్ ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసరు, వ్యవసాయ శాఖ డైరెక్టరేటు	...	0.9190
2.	అసిస్టెంట్ కాటన్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు, అదిలాబాదు	....	0.1495
3.	,, కడప	....	0.1743
4	,, గుంటూరు,	....	0.1572
	మొత్తం	....	1.4000

ఈ జిల్లాలో 5 ఇంపీరియల్ మణుగుల ప్రత్తి విత్తనాలు సరఫరా చేయబడతాయి. ఇవి 1,030 ఎకరాలలో ఉపయోగించబడతాయి. ఇందువల్ల 165 బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి చేయబడుతుంది.

చెరకు పంటకు ఎక్కువగా ఎరువు వేయడానికి సంబంధించిన పథకం

పంటదిగుబడి ఎక్కువ అయ్యేటందుకు చెరకు పంటకు ఎరువులను ఎక్కువగా వేయడాన్ని ప్రచారంలోకి తీసికొనిరావడమే ఈ పథకంయొక్క ఉద్దేశం. ఈ పథకం 1958-59 చివరి భాగంలో అమలు జరపబడింది. ఆంధ్రలో 28 మంది, తెలంగాణాలో 12 మంది కాంగార్‌లచే వివిధ కేంద్రాలలో ఈ పని జరపబడుతున్నది. ఈ పథకాన్ని 1959—60 లో కొనసాగించడానికి ఉద్దేశింప బడింది. అందుకు రూ. 0.30 లక్ష మొత్తం ప్రణాళికలో కేటాయించబడింది. ఈ జిల్లాలో చెరకు పండించే వవ్యసాయదారులకుకూడా ఈ పథకంవల్ల లాభం చేకూరుతుంది.

ఆంధ్రలో చెరకుపంట అభివృద్ధి

అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు పరచడం మూలంగా చెరకుపంట దిగుబడిని, చెరకురసంయొక్క నాణ్యతను అభివృద్ధి చేసేఉద్దేశంతో 1956-57 లో యీ పథకం చెరకుపండే శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, చిత్తూరు, అనంతపురం జిల్లాలో అమలు పరచబడింది. రెండవ ప్రణాళికాంతం నాటికి చెరకు ఉత్పత్తిని నూటికి 33 1/3 వంతులు పెంచడమే యీ పథకంయొక్క అంతిమ లక్ష్యం. వీలయినచోటల్లా క్రొత్త ప్రాంతాలను చెరకు పంటక్రిందకు తీసుకరావడం మూలంగా అదనంగా చెరకు పంట పండించ బడుతుంది. పై జిల్లాల్లో యీ పథకం 20 అభివృద్ధి కేంద్రాల్లోను, 5 మండల కేంద్రాలోను అమలులో ఉంది. ఈ సంవత్సరం యీ కార్యక్రమంపై కేంద్రాలలో కొనసాగించ బడుతుంది. ఇందుకు ప్రణాళికలో రు. 3.07 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0 56 లక్ష ఈ జిల్లాలో పై కార్యక్రమాన్ని కొనసాగించుటకు గాను ప్రత్యేకించ బడింది.

జీడితోటల అభివృద్ధి

రాజ్యంలో ఉన్న బంజరు భూములను జీడితోటల క్రిందకు తీసుకువచ్చే ఉద్దేశంతో క్రొత్తగా ఎంపికచేయబడిన ప్రాంతాలలో నాటుటకుగాను 15,000 పౌన్ల మంచిరకం జీడిగింజలను సేకరించటానికి ప్రతిపాదింపబడింది. జీడి తోటలను విస్తరింపచేసేటందుకుగాను తగిన ప్రదేశాలను నిర్ణయించడంకోసం శ్రీకాకుళం, తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాలలోని భూమిని సర్వేచేయ టానికికూడ ప్రతిపాదింపబడింది. క్రొత్త భూములను జీడితోటల క్రిందకు తీసికొనివచ్చుటకు రైతులను ప్రోత్సహించే నిమిత్తం వారికి ఎకరానికి రు. 100 లు చొప్పున ఋణాలనివ్వటానికికూడ యీ పథకం క్రింద ప్రతి పాదింపబడింది.

ఒక క్యాషునట్ డెవలప్‌మెంటు ఆఫీసరును, నలుగురు అసిస్టెంట్లను, ఒక అప్పరు డివిజను గుమాస్తా, 5 మంది జవానులను నియమించడంద్వారా యీ పథకం 1958—59 లో అమలు జరుపబడింది. 3,000 ఎకరాల భూమిని జీడితోటల క్రిందకు తీసుకురావటంకోసం ఋణాలు యివ్వబడినాయి. ఈ సంవత్సరంలో యీ పథకాన్ని కొనసాగించడానికి, 6,000 ఎకరాల భూమిని జీడితోటల క్రిందకు తీసుకురావడానికిగాను ప్రణాళికలో రు. 6.11 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.12 లక్ష అవసరం అయ్యే జిల్లాలకు అదనంగా డబ్బును సర్దటం కోసం ప్రధాన కార్యస్థానంలో రిజర్వునందు ఉంచబడింది. రు. 0.11 లక్ష సిబ్బంది క్రింద అయ్యే ఖర్చు మొదలయినవాటికోసం ప్రత్యేకించబడింది. మిగత మొత్తంలో రు. 0.26 లక్ష యీ జిల్లాలో 1,260 ఎకరాల భూమిని జీడితోటల క్రిందకు తీసుకురావటం కోసం ఋణాలుగా ఇవ్వబడుతుంది.

చెరకుపంటకు చీడలు, తెగుళ్లనుండి రక్షణ కల్పించడం.

చెరకు పంటకు తగిలే చీడలు, తెగుళ్ళలో చెరకు మొవ్వు చచ్చుట, కాటుక తెగులు ముఖ్యమైనట్టివి. ఈ తెగుళ్ళను అదుపులో పెట్టడానికి

సక్రమమైన చర్యలను సకాలంలో తీసికోవడం అవసరం. సకాలంలో నివారణ చర్యలను తీసికొనడానికి వీలు కల్పించే నిమిత్తం ప్రతి మండల కేంద్రానికి విద్యుచ్ఛక్తితో నడుపబడే రెండు స్ప్రేయర్లను (పిచికారీలు), డస్టర్లను (పొడి చల్లు సాధనాలు) సరఫరా చేయడానికి, ఇన్‌సెక్టిసైడల్, ఫంగిసైడల్ స్ప్రేయర్ల ఉపయోగాన్ని ప్రదర్శన పూర్వకంగా తెలియచేయడానికి ప్రతి పాదింపబడింది. ఈ రసాయనిక మందులు తగ్గింపు ధరలకు సరఫరా చేయ బడతాయి, 1957—58 లో ఈ పథకం ప్రారంభించబడింది. 1959—60 లో కొనసాగించబడుతుంది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.24 లక్ష కేటా యించ బడింది. ఈ పథకం అమలులో ఉన్న 7 జిల్లాలలోని 15,800 ఎకరాల భూమిలో పై చర్యలు తీసికోబడతాయి. పై మొత్తంలో రు. 0.048 లక్ష ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ జిల్లాలో 3,160 ఎకరాల భూమికి ఈ పథకంవల్ల ప్రయోజనం చేకూరుతుంది.

ఆంధ్రలో పోకతోటల పెంపకం

రాజ్యంలో ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న పోక చెక్కలు యీ రాజ్యం యొక్క జనాభా అవసరాలకు సరిపడగాలేవు. ఇందువల్ల ఆంధ్రలో పోకతోట లను పెంచుతున్న వారికితగు ప్రోత్సాహం ఇచ్చేటందుకు యీ పంట బాగా పండడానికి అనువుగా ఉండే ప్రదేశాలలో ప్రదర్శనక్షేత్రాలను ఏర్పాటుచేయ డానికి ప్రతిపాదింపబడింది. ఒక్కొక్క ప్రదర్శనక్షేత్రపు విస్తీర్ణం 10 సెంట్లు ఉంటుంది. 1957—58 సంవత్సరపు ఉత్తర భాగంలో యీ పథకం క్రింది 10 కేంద్రాలలో ప్రారంభించబడింది. 1958—59 లో యీ పథకం కొన సాగించబడింది.

కేంద్రం ఏర్పాటు చేయబడిన గ్రామం పేరు	తాలూక	జిల్లా
1. కోడూరు	హిందూపురం	అనంతపురం

2.	హాళ్ళకెల	మడకశిర	అనంతపురం
3.	అంగనపూడి	అనకాపల్లి	విశాఖపట్టణం
4.	నరసాపూరు	నరసాపూరు	పశ్చిమగోదావరి
5.	బంగనపల్లి	నరసాపూరు	పశ్చిమగోదావరి
6	తాటిపాక	రాజోలు	తూర్పుగోదావరి
7.	నందంపూడి	అమలాపురం	తూర్పుగోదావరి
8.	ఊటుకూరు	కొవ్వూరు	నెల్లూరు
9.	కలూరు	కర్నూలు	కర్నూలు
10	కవిటి	ఇచ్ఛాపురం	శ్రీకాకుళం

ఈ ప్రదర్శనక్షేత్రాలను కొనసాగించటంకోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.03 లక్ష కేటాయించబడింది.

కొబ్బరి తోటల విస్తరణ పథకం

కొబ్బరి తోటల పెంపకానికి సంబంధించిన వివిధ విషయాలను గురించి చేసిన పరిశోధనల ఫలితాలను ఉత్తమ ప్రచార వ్యవస్థద్వారా తీవ్రప్రచారం చేయడం మూలంగాను, కొబ్బరితోటలను వేసేవారికి ఎంపిక చేయబడిన మేలు రకం కొబ్బరి మొక్కలను సరఫరా చేయడం మూలంగాను కొబ్బరి తోటలను విస్తారంగా పెంచడానికి యీ పథకం క్రింద ఉద్దేశించ బడింది. ఒక కోకోనట్ డెవలప్‌మెంటు ఆఫీసరు, 5గురు అసిస్టెంట్లు, 15 మంది ఫీల్డుమెన్లు, 10 మంది మేస్త్రీలు, ముగ్గురు అప్పరు డివిజను గుమాస్తాలు, 7 మంది లోయరు డివిజను గుమాస్తాలు, యిద్దరు టైపిస్టులు, 8 మంది జవానులు, ఒక జీపు డ్రయివరు, ఒక క్లీనరుతోకూడిన సిబ్బందిని నియమించడంద్వారా ఈ పథకం పోంపేట, అంబాజీపేట, సామర్లకోట, నరసాపూరు, రుద్రూరు కేంద్రా

ంలో 1958—59 లో అమలుపరచ బడింది. ఈ సంవత్సరం కూడ యీ పథకం కొనసాగించ బడింది. ఇందుకు ప్రణాళికలో రు. 1.75 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.35 లక్ష యీ జిల్లాలో సోంపేట కేంద్రాన్ని కొనసాగించడం కోసం ప్రత్యేకించ బడింది. ఈ సంవత్సరం యీ కేంద్రంలో 40,000 కొబ్బరి కాయలు ఉత్పత్తి చేయ బడతాయని ఆశించ బడుతున్నది.

ఆయిలు ఇంజన్లను నడుపుటలో రైతులకు శిక్షణ

ఈ పథకం తెలంగాణా ప్రాంతంలో అమలులో ఉన్నది. ఆయిలు ఇంజన్లను నిర్వహించటం, నడపడానికి సంబంధించిన విషయాలలో రైతులకు శిక్షణ యిచ్చే ఉద్దేశంతో యీ పథకాన్ని 1958—59 లో ఆంధ్ర ప్రాంతానికి విస్తరింపచేయటం జరిగింది. ఈ పథకాన్ని కొనసాగించటానికి, 420 మంది రైతులకు శిక్షణ యివ్వటానికిగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.16 లక్ష కేటాయించబడింది.

సిబ్బందికి సంబంధించిన సమగ్ర పథకం

వ్యవసాయ శాఖకు సంబంధించిన ప్రణాళికా పథకాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ క్రింద విజయవంతంగా అమలు జరిపేటందుకుగాను వ్యవసాయశాఖ ప్రధాన కార్యాలయంలోను, జిల్లాలలో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయాలలోను అదనంగా పర్యవేక్షణ (సాంకేతిక) సిబ్బందిని, మినిస్టీరియల్ సిబ్బందిని నియమించటానికి ప్రతిపాదించ బడింది. 1956—57 నుండి ఈ పథకం అమలు నందున్నది. ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలో నియమించబడిన అదనపు సిబ్బందిని కొనసాగించే నిమిత్తం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 2.93 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో కొంత మొత్తరి యీ జిల్లాలో యింతకుముందు నియమించ బడిన సిబ్బంది కొనసాగింపుకుగాను వినియోగించబడుతుంది.

భూసార పరిశీలన పథకం

రెండవ ప్రణాళిక ఆఖరు అయ్యే నాటికి కొన్ని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి అవడం మూలంగా లభించే నీటిపారుదల సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవడానికి వీలుగా రాజ్యంలోని పలురకాల భూములకు సంబంధించి వివిధ పంటలకు ఎంత నీరు కావలసింది, ఎంతెంత ఎరువు వెయ్యవలసింది వివరాలు సేకరించి ఆ సమాచారాన్ని, సలహాలను సకాలంలో రైతులకు అందచేయడానికి ఉద్దేశించబడింది. ఇందుకు రాజ్యంలోని వివిధ కేంద్రాలలో ఆ యా ప్రాంతాలలో పండే పంటలను పండించడం ద్వారాను, రసాయనిక యెరువులను ఉపయోగించడం ద్వారాను భూసార పరిశీలనలు జరపడానికి ప్రతిపాదింపబడింది. ఈ పని బాపట్లలో ఉన్న అసిస్టెంటు అగ్రికల్చరల్ కెమిస్టు పర్యవేక్షణ క్రింద జరుగుతుంది. ఈ సంవత్సరంలో 6 జిల్లాలలో యీ పథకం కొనసాగించబడుతుంది. ఇందుకు రు. 0.96 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 0,176 లక్ష యీ జిల్లాలోని శ్రీకాకుళం, పార్వతీపురం కేంద్రాలలో ప్రయోగాలు జరుపుటకుగాను ప్రత్యేకించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో నలగర్ కమిటీవారి సిఫారసులను అమలు పరచుటకుగాను లాంఛన ప్రాయమయిన కేటాయింపు

రాజ్యాలలో నమూనా వ్యవసాయ సంస్థలను స్థాపించే విషయంగురించి వ్యవసాయ శాఖకు చెందిన అన్ని వర్గాల సిబ్బందికూడ తమకు అప్పగించబడిన కార్యక్రమాన్ని బాధ్యతతో నిర్వహించేటందుకు వీలుగా అధికారాలను కలిగియుండటంకోసం అనిస్థాయిలలోని వ్యవసాయాధికారులకు అధికారాలను అప్పగించే విషయంగురించి రాజ్య ప్రభుత్వాల పరిశీలనార్థం సిఫారసులు చేయుటానికిగాను భారత ప్రభుత్వంవారు 1957—58 లో వ్యవసాయ పరిపాలనా సంఘం అన్న పేరుతో ఒక కమిటీని నియమించారు. కమిటీవారి నివేదిక అందచేయబడింది. ఈ కమిటీవారి సిఫారసులను పరిశీలించి, అమలుపరచటంకోసం అంతిమ ప్రతిపాదనల వివరాలను తయారు చేయుటానికి ముందుగానే లాంచన ప్రాయంగా 1959—60 లో రు. 1.00 లక్ష కేటాయించబడింది

వ్యవసాయోత్పత్తి సూచీలను తయారు చేయటం

రాజ్యంలోని వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వివిధసూచీలను సంకలనం చేయటానికి యీ పథకం క్రింద ప్రతిపాదింప బడింది. వ్యవసాయోత్పత్తికి, పొలాలలో పంటల ధరలకు, వ్యవసాయ కూలీకి సంబంధించిన సూచీలు యిందులో ఉంటాయి. 1957—58లో యీ పథకం అమలు పరచబడి. 1958—59 లో కొనసాగించబడింది. ఈ సంవత్సరంలోకూడ యీ పథకాన్ని కొనసాగించటం కోసం రు. 0.06 లక్ష కేటాయించబడింది.

పట్వారీల పనిపై పర్యవేక్షణ

భూమి వివరాలు, పంట వివరాలు మొదలైన వాటిని మొదట పట్వారీలు, కరణాలు తయారు చేస్తారు. ముఖ్యమైన పంటల విషయంలో సరియైన వివరాలు జిల్లా స్థాయిలో సేకరించి సరిచేయడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం. వేర్వేరు పంటల క్రింద రాజ్యంలో ఉన్న భూమి అంచనాలను సక్రమంగా తయారుచేయడానికి ఈ వివరాలు అవసరం. ఈ పథకాన్ని ఈ సంవత్సరం రాజ్యంలోని అన్ని జిల్లాలలోను అమలు జరపటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు అవసరమైన సిబ్బంది నియమించబడుతుంది. ఈ సంవత్సరపు ప్రణాళికలో యీ పథకంకోసం రు. 0.35 లక్ష మొత్తం కేటాయించబడింది ఈ వివరాలకోసం భూములను పరిశీలించే పనిని రెవిన్యూ ఇనస్పెక్టర్లు నిర్వహిస్తారు. ఈ పథకంక్రింద నియమించబడిన తహశీలుదార్లు, ఎకనామిక్ ఇన్వెస్టిగేటర్లు, వారు చేసే పనిపై అజ్మాయిషీ వహిస్తారు. విధానాల్ని నిర్ణయించడం, పర్యవేక్షణజరపడం, సేకరించినవివరాల్ని సంకలనం చేయడం మొదలైన పనులను అర్థగణాంక శాఖవారు నిర్వహిస్తారు.

చిన్న తరహా నీటి పారుదల పనులు

బకాయి పనులు

ఈ జిల్లాలో బకాయిపనుల నిర్వహణనిమిత్తం 1959—60 సంవత్సరానికి రు. 0.30 లక్ష కేటాయించబడింది. ఈ పనుల వివరాలుక్రింద ఇవ్వబడినాయి.

వరుస సంఖ్య	పథకం పేరు	కేటాయించబడిన మొత్తం రూపాయలు, లక్షలలో
1.	సూరపాడు ఆనకట్ట పథకం	0.10
2.	వోనిగడ్డ ఆనకట్ట పథకం	0.20

మందగెడ్డ ఆనకట్ట పథకం

పాలకొండ తాలూకా వోనిగ్రామం దగ్గర ఉన్ననాగావళి నదికి ఉపనది అయిన వోనిగెడ్డమీద 200 అడుగుల ఆనకట్టనొక దాన్ని నిర్మించ డానికి ప్రతిపాదింపబడింది. ఈ పథకం పూర్తయింతర్వాత 277 ఎకరాల ఆయకట్టుకు లాభం చేకూరుతుంది. ఇంతేకాక ప్రస్తుతమున్న 73 ఎకరాల ఆయకట్టుకు కూడ నీటిపారుదల సవ్యంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించ డానికి గాను 1959-60 సంవత్సరానికి రు. 1.00 లక్ష కేటాయించబడింది.

చెరువుల అభివృద్ధి పథకం

రెండవ ప్రణాళికాకాలంలో ఆంధ్ర జిల్లాలలో కొన్ని చిన్నతరహా నీటి పారుదల పనులను ప్రారంభించడానికి, కొన్ని చెరువులను పునరుద్ధరించడానికి ప్రతిపాదింప బడింది. ఇందువల్ల క్రొత్తగా 9,469 ఎకరాల ఆయకట్టుకు ప్రస్తుతమున్న 29,545 ఎకరాల ఆయకట్టుకు నీటిపారుదల జరుగుతుంది. ఈ సంవత్సరానికి యీ పథకంక్రింద రు. 13.12 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ పథకంవల్ల యీ జిల్లాకుకూడ లాభం చేకూరుతుంది.

ఫిల్టరు పాయింటు బావులు

ఈ పథకంక్రింద వ్యవసాయదార్ల పొలాల్లో ఫిల్టరుపాయింటు గొట్టపు బావులు త్రవ్వబడతాయి. ఫిల్టరు పాయింట్లు యితర పరికరాలు వారికి సరఫరా చేయబడతాయి. సరఫరా చేయబడిన గొట్టాలు, పరికరాల పూర్తి ఖరీదు వారినుండి వసూలు చేయబడుతుంది. అవసరమయిన పంపింగ్ యంత్రాలను కొనుక్కొనేటందుకుగాను ప్రతి వ్యక్తికి రు. 2,500 లు మించకుండా ఋణాలు మంజూరు చేయబడతాయి. ప్రభుత్వం వారిచే నిర్ణయించ

బడే వడ్డీతో యీ ఋణాలు రైతులనుండి 5 సమాన వాయిదాలలో వసూలు చేయబడతాయి. 140 ఫిల్టరు పాయింటు బావులు త్రవ్వేటందుకు ఋణాలు ఇవ్వడంకోసం 1959—60 సంవత్సరానికి రు. 3.50 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.025 లక్ష మొత్తం యీ జిల్లాలో 1 ఫిల్టరు పాయింటు బావిని త్రవ్వటానికి ఋణం ఇచ్చేటందుకై ప్రత్యేకించబడింది.

అద్దె కొనుగోలు పద్ధతిపై ఆయిలు ఇంజన్లు, ఎలక్ట్రిక్ మోటార్ల పంపకం

నీటిపారుదలకోసం నీటిని తోడేటందుకై ఆయిలు ఇంజన్లను, ఎలక్ట్రిక్ మోటారు పంపుసెట్లను కొనుక్కోలేని రైతులకు అవి సరఫరా చేయబడుతున్నాయి. ఆయిలు ఇంజన్ల విషయంలో రు. 4,000 లకు మించకుండాను, ఎలక్ట్రిక్ మోటార్ల విషయంలో రు. 2,000 లకు మించకుండాను యీ ఋణాలు ఇవ్వబడతాయి. నూటికి నాలుగు రూపాయలు వడ్డీ, మూడు రూపాయలు సెంటేజి చార్జి కలిపి యీ ఋణాలు 5 నుండి 7 వాయిదాలలో వసూలు చేయబడతాయి. 122 ఆయిలు ఇంజన్లు, 155 ఎలక్ట్రిక్ మోటారు పంపు సెట్లు సరఫరాచేసే నిమిత్తం ఈ సంవత్సరానికి రు. 8 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.76 లక్ష యీ జిల్లాకు 11 ఆయిలు ఇంజన్లను, 16 ఎలక్ట్రిక్ మోటార్లను సరఫరా చేయటంకోసం ప్రత్యేకించబడింది.

గొట్టపు బావులు, పవరు డ్రిల్లు పథకం

ఈ పథకంక్రింద భారతప్రభుత్వంవారి సహాయంతో టి.సి.ఎమ్. కార్యక్రమంక్రింద ప్రయోగాత్మక పద్ధతిపై 25 గొట్టపు బావులను ఆంధ్రప్రాంతంలో త్రవ్వటానికి ప్రతిపాదింపబడింది. 1958—59 లో 15 గొట్టపు బావులు త్రవ్వబడినాయి. ఈ పథకాన్ని కొనసాగించేటందుకు ఈ సంవత్సరానికి రు. 10.27 లక్షల మొత్తం కేటాయించబడింది. పవరు డ్రిల్లు పథకాన్ని అమలుజరపటానికి చేయబడిన కేటాయింపుకూడ పై మొత్తంలో చేరిఉంది. పవరుడ్రిల్లు పథకంక్రింద పవరుడ్రిల్లు యంత్రాలను కొనడం, అసిస్టెంటు ఇంజనీర్లను యితర సహాయక సిబ్బందిని నియమించడం, పరికరాల తయారీ, మరమ్మతు

లకుగాను వర్కుషాపులను ఏర్పాటు చేయటం మొదలయినపనులు నిర్వహించ బడతాయి. ఈ పథకం వల్ల యీ జిల్లా రైతులకుకూడ లాభం చేకూరుతుంది.

క్రొత్త బావులకు సబ్సిడీ పథకం

వ్యవసాయోత్పత్తిని హెచ్చు చేసేటందుకుగాను నీటి పారుదలకు ఉపయోగపడే బావులను త్రవ్వుకోవటానికిగాను యీ పథకంక్రింద రైతులకు సబ్సిడీ యివ్వబడుతుంది. ఒక్కొక్క బావికి రు. 750 ల చొప్పున యీ సబ్సిడీ యివ్వబడుతుంది. ఆంధ్రప్రాంతంలో 1,750 బావులను త్రవ్వుటకు సబ్సిడీల నివ్వటంకోసం 1959—60 సంవత్సరానికి రు. 13.125 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.50 లక్షల మొత్తం యీ జిల్లాలో 200 బావులను త్రవ్వటంకోసంప్రత్యేకించబడింది.

చిన్నతరహా నీటిపారుదల పనుల అభివృద్ధి పథకాలు

ఈ జిల్లాలో ముఖ్యంగా ప్రభుత్వంవారిచే స్వాధీనం చేసుకోబడిన ఎస్టేట్లలోఉన్న వాడకంలోలేని. గండ్లుపడిన చిన్నతరహా నీటిపారుదల చెరువులను పునరుద్ధరించే ఉద్దేశంతో చిన్నతరహా నీటిపారుదల వనరుల పునరుద్ధరణకు, అభివృద్ధికిగాను యీ జిల్లాకు రు. 3.00 లక్షలమొత్తం కేటాయించబడింది.

భూమి అభివృద్ధి

భూమిని సాగుక్రిందకు తేవటం; ట్రాక్టర్లు, బుల్‌డోజర్ల సహాయంతో వ్యవసాయం చేయటం

ఎక్కువగా ఉన్న గిరాకీదృష్ట్యా, రెండవ ప్రణాళికాకాలంలో బుల్‌డోజర్లను కొనటానికి ప్రతిపాదించబడింది. ఈ బుల్‌డోజర్లు రైతులకు అద్దెకు ఇవ్వబడతాయి. విదేశీ మారకద్రవ్యం యిబ్బందివల్ల యింతవరకు బుల్‌డోజర్లు ఖరీదుచేయబడలేదు. అయినప్పటికీ ఈ సంవత్సరంలో 5 బుల్‌డోజర్లను కొనటానికిప్రతిపాదింపబడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 5.80 లక్షల,

మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో రైతులకుకూడ అద్దెకు తీసుకోవటానికి యివి అందుబాటులో ఉంటాయి.

పశుగణాభివృద్ధి

కీలక గ్రామ పథకం

పశుగణాభివృద్ధికోసం నిర్ణీత ప్రాంతాలలో తీవ్రకృషి చేయటానికి యీ పథకం ఉద్దేశించబడింది. ఈ పథకంక్రింద నాసిరకం ఎద్దులకు విత్తుకొట్టడం, కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాల నియంత్రణ క్రింద పశువుల ఉత్పత్తి కార్యక్రమాన్ని అమలుజరపటం, సబ్సిడీ పద్ధతిపై దూడలను పెంచడం, సహకార పద్ధతులపై పశుగ్రాస వనరులను అభివృద్ధిపరచడం జరుగుతుంది. 1957—59 సంవత్సరాలలో 10 కీలకగ్రామ కేంద్రాలు ఆంధ్రలో స్థాపించబడినాయి. ఇంకా 9 కేంద్రాలను ప్రారంభించటానికి, యిప్పుడున్న వాటిని కొనసాగించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను 1959—60 ప్రణాళికలో రు. 11.107 లక్షలమొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.598 లక్ష ఒక క్రొత్త కీలక గ్రామ కేంద్రాన్ని కొనసాగించుటకుగాను ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది.

జిల్లా, రాజ్య పశుప్రదర్శనాలు.

పశువుల పెంపకపు దార్లకు ఉత్సాహం కలిగించటానికి, శాస్త్రీయ పద్ధతులతో పశువులను పెంచడం, మేపడం, నిర్వహించడం గురించి జనసామాన్యానికి తెలియ చెప్పటానికిగాను రాజ్య, జిల్లా పశుప్రదర్శనలను ఏర్పాటు చేసేటందుకు యీ పథకం క్రింద తలపెట్టబడింది. 1959—60 లో 4 జిల్లా పశు ప్రదర్శనలను ఒక రాజ్య పశుప్రదర్శనను ఏర్పాటు చేయుటకుగాను యీ జిల్లాకు రు. 0.022 లక్ష మొత్తం కేటాయించ బడింది.

కోళ్ల పరిశ్రమ విస్తరణ, అభివృద్ధి కేంద్రాలు

భారత ప్రభుత్వం వారిచే ప్రారంభించ బడిన పైలట్ ప్రాజెక్టు అభివృద్ధి పథకం క్రింద ఆంధ్ర ప్రాంతంలో 12 కోళ్ల పెంపకపు విస్తరణ, అభివృద్ధి

కేంద్రాలు 1957—59 సంవత్సరాలకాలంలో ప్రారంభించ బడినాయి. 1959—60 లో యింకా 4 కేంద్రాలను ప్రారంభించటానికి, యింతకు ముందు ప్రారంభించిన వాటిని కొనసాగించటానికిగాను ప్రతిపాదింప బడింది. ఇందుకు ప్రణాళికలో రు. 2.76 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.051 లక్ష యీ జిల్లాలో ఒక విస్తరణ కేంద్రాన్ని కొనసాగించేటందుకు గాను ప్రత్యేకించ బడింది.

వివిధ రకాల పశువుల సరఫరా

స్థానిక పశుగణ స్థాయిని పెంచే ఉద్దేశంతో ఆబోతులను, దున్నపోతులను, మేకలను, పోతుపందులను, ఆడపందులను, పొట్టేళ్లను విదేశీరకం కోడిపుంజులు, పెట్టలను, గ్రుడ్లను తక్కువ ధరలకు రైతులకు రెండవ ప్రణాళికా కాలంలో పంపకం చేయటానికి ప్రతిపాదింప బడింది. అంటే కొన్న ధరలో సగం ధరకు తగ్గించి యివి సరఫరా చేయబతాయి. 1959-60 లో ఈ జిల్లాలో పంపకం చేయడానికి ఉద్దేశించ బడిన పశువుల సంఖ్య. అందుకయ్యే ఖర్చు వివరాలు క్రింద యివ్వబడినాయి.

		సంఖ్య	కేటాయించటబడిన మొత్తం (రూపాయలు లక్షలలో)
1.	ఆబోతులసరఫరా	9	0.0945
2.	దున్నపోతులు	10	0.105
3.	మేకపోతులు	8	0.009
4.	ఆడమేకలు	10	0.008
5.	పోతుపందులు	5	0.133
6.	ఆడపందులు	3	0.008
7.	పొట్టేళ్లు	6	0.005
8.	విదేశీ కోడిపుంజులు	170	0.019
9.	కోడిపెట్టలు	170	0.019
10.	గ్రుడ్లు	300	0.003

జిల్లా వెటర్నరీ కార్యాలయాల్లోను, ప్రధాన కార్యాలయంలోను అదనపు సిబ్బంది నియామకం

పని ఎక్కువ కావడంవల్ల అవసరమైన అదనపు సిబ్బందిని ప్రధాన కార్యాలయంలోను, చింతలదీవి ప్రభుత్వ పశుగణక్షేత్రంతోసహా జిల్లా వెటర్నరీ కార్యాలయాల్లోను నియమించడానికి తలపెట్టబడింది. అందుకు 1959—60 ప్రణాళికలో రు. 0.72 లక్ష మొత్తం కేటాయించబడింది. ఆ మొత్తంలో ఈ జిల్లాకు రు. 0.037 లక్ష మొత్తం కేటాయించబడింది.

గాళ్లవ్యాధి నిర్మూలనాపథకం

దేశంలో గాళ్లవ్యాధిని నిర్మూలించే ఉద్దేశంతో భారత ప్రభుత్వంవారు వ్యాధిరాకుండా పశువులన్నిటికి టీకాలు వేయడానికి ఒక పథకాన్ని ప్రారంభించారు. ఈ టీకాలువేసే ఉద్యమంక్రింద టీకాలు వేయబడకుండా మిగిలిపోయిన పశువులకోసం గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో టీకాలు వేయటానికిగాను మరొక పథకంకూడ మంజూరు చేయబడింది. టీకాల మందు దొరకకపోవడం మొదలయినటువంటి కొన్ని చిక్కుల కారణంగా ఈపని పూర్తిచేయడానికి వీలులేకపోయింది. అందువల్ల ఈ రెండవ పథకాన్ని పై జిల్లాలలో కొనసాగించడానికి తలపెట్టబడింది. మొదట ప్రారంభించబడిన పథకం కృష్ణానదికి ఉత్తరాన ఉన్న జిల్లాల్లో యీ సంవత్సరం పూర్తవుతుంది. అయితే యీ జిల్లాల్లోకూడ టీకాలు వేయబడకుండా మిగిలిపోయిన పశువులకుకూడ టీకాలువేసే నిమిత్తం పై రెండవ పథకం ప్రారంభించబడుతుంది. ఈ పథకాన్ని అమలు పరచేటందుకు 1959—60 ప్రణాళికలో రు. 1.95 లక్షల మొత్తం కేటాయించబడింది. అందులో రు. 0.243 లక్ష యీ జిల్లాకు కేటాయించబడింది.

సంచార పశువైద్యశాలలు, ప్రథమచికిత్సాకేంద్రలు, చిన్నతరహా పశు వైద్యశాలలు

పశువైద్యశాలలు

గ్రామీణప్రాంతాలలోను, పట్టణప్రాంతాలలోను పశువులకు ఉత్తమంగా వైద్యసహాయాన్ని కలుగజేయడానికి, అంటువ్యాధులను కట్టుదిట్టంగా నివారించడానికికూడా ఈ పథకాలు ఉద్దేశించబడ్డాయి. 1959—60 సంవత్సరంలో

ఇదివరకే ప్రారంభించబడిన పాత వైద్యశాలలను, సంచార పశువైద్యశాలలను ప్రథమ చికిత్సా కేంద్రాలను కొనసాగించడమే కాకుండా ఈ జిల్లాలో రు. 0.43 లక్ష వ్యయంతో రెండు సంచార వైద్యదశాలను, ఒక ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించడానికి తలపెట్టబడింది.

జిల్లా పశువైద్య శాఖాధికార్లకు జీపుల సరఫరా

జిల్లా పశువైద్యాధికార్లు తరచుగాను, అకస్మాత్తుగాను, తమ క్రింద సిబ్బంది పనిచేసే తావులకు వెళ్ళి వారు చేసే పనిని తనఖీచేసి వారిని అప్రమత్తులుగా ఉంచాలంటె ఆ అధికార్లు జీపులు కలిగియుండటం ఎంతైనా అవసరం అందుచేత 1959—60 ప్రణాళికలో రు. 0.049 లక్ష మొత్తం కేటాయించబడింది. అందులో రు. 0.045 లక్ష మొత్తం ఇదివరకే పరఫరా చేయబడిన జీపు నిర్వహణకుగాను ఈ జిల్లాకు కేటాయించబడింది.

అడవులు

కార్యాచరణ పథకాలు

ఈ జిల్లాలోని అటవీ విభాగాలకు సంబంధించి కార్యాచరణ పథకాలను తయారు చేయటంకోసం సర్వేపనిని, సరిహద్దురేఖలను ఏర్పరచడానికి సంబంధించిన పనిని నిర్వహించడంకోసం 1959—60 ప్రణాళికలో రు. 0·485 లక్ష కేటాయించబడింది.

సరుగుడు తోటల విస్తరణ.

రోజురోజుకు ఎక్కువవుతున్న వంటచెరకు అవసరం దృష్ట్యా ఆంధ్ర ప్రాంతంలోని కోస్తాప్రదేశాల్లో సరుగుడుతోటలు వేయబడినాయి. 1959—60 లో యీ జిల్లాలోని 150 ఎకరాల భూమిలో యీ తోటలను వేయడానికి, పాతతోటలను నిర్వహించడానికి ప్రతిపాదింపబడింది· ఇందుకు రు. 0.25 లక్ష వ్యయమవుతుంది.

అడవుల పునరుద్ధరణ.

అటవీశాఖ వారిచే స్వాధీనం చేసికోబడినట్టి ఎస్టేటు, పంచాయితీ అడవుల ఉత్పాదక శక్తిని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఆ అడవులలో పునరుద్ధరణ

క్షేత్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ జిల్లాలో 1,200 ఎకరాల ప్రదేశంలో పునరుద్ధరణ క్షేత్రాలను వేయుటానికి, పాత క్షేత్రాలను నిర్వహించటానికిగాను ఈ సంవత్సరానికి రు. 0.37 లక్ష కేటాయించ బడింది.

రిజర్వు అడవులలో చెట్టుచేమ నశించిన కొండలమీద అడవుల పెంపకం

భూసారం కొట్టుకొని పోకుండా నివారించే నిమిత్తం యీ పథకం క్రింద రిజర్వు అడవులలో చెట్టుచేమ నశించిన కొండ వాలులలో గట్లువేసే పద్ధతిని అటవీ పెంపక క్షేత్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ జిల్లాలో యింకా 10 ఎకరాల ప్రదేశంలో యీ అటవీ పెంపక కార్యక్రమాన్ని అమలు పరచేటందుకు, పాత క్షేత్రాలను నిర్వహించేటందుకుగాను 1959–60 ప్రణాళికలో రు. 0.01 లక్ష కేటాయించ బడింది.

ఏజెన్సీ అడవుల్లో రోడ్లు

ఆంధ్రలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లను అభివృద్ధిపరచడానికి యీ పథకం ఉద్దేశించబడింది. 1959—60 సం. లో 77 1/2 మైళ్ళ పొడవున రోడ్లు వేయడానికి ప్రతిపాదింపబడింది. ఇందుకు ప్రణాళికలో రు. 3.97 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.33 లక్షల మొత్తం యీ జిల్లాలో 26 మైళ్ళపొడవున రోడ్లను వేయడానికి ప్రత్యేకించబడింది.

ఏజెన్సీప్రాంతాలలో భవనాల నిర్మాణం

ఎస్టేటు అడవులమీద తగినంత నియంత్రణ జరిపించటానికి, అక్రమంగా చెట్లను పడగొట్టటాన్ని నిరోధించేటందుకుగాను ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న అటవీ శాఖాధికార్లకు, తాబేదారి సిబ్బందికి నాలుగు వసతిగృహాలను నిర్మించటంకోసం 1959—60 సంవత్సరానికి యీ జిల్లాకు రు. 0.215 లక్ష కేటాయించబడింది.

కలప రవాణా నియమావళి.

కలపను దొంగ రవాణా చేయకుండా నివారించడానికి గాను కలపను- ఒక చోటనుండి మరొక చోటకు చేరవేయడం మీద కట్టు దిట్టమైన పర్యవేక్షణ జరపడానికి ఈ పథకం ఉద్దేశించ బడింది. 1959—60 లో అంధ్రప్రాంతపు డివిజన్లు అన్నింటిలోను 80 మంది ఠానాదార్లు నియమించ బడతారు. ఇందుకు

ప్రణాళికలో రూ. 0.35 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఆ మొత్తంలో రూ. 0.0175 లక్ష మొత్తం నలుగురు కానాదార్ల నియామకానికి గాను ఈ జిల్లాకు ప్రత్యేకించ బడింది.

మత్స్యసంవర్ధన

అధికంగాచేపపిల్లల సేకరణ, వాటి పంపిణీ.

గోదావరి, కృష్ణానదుల్లోను, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని డెల్టా ప్రాంతాల్లో ఉన్న నీటిపారుదల కాలువలలోను చేప పిల్లలు పుష్కలంగా లభిస్తాయి. చేపల ఉత్పత్తిని ఎక్కువ చేయటంకోసం రాజ్యంలోని జలాశయాల్లో నిలువ చేయడానికిగాను చేప పిల్లల్ని, అందులోను త్వరగా పెరిగే రకాల్ని, పై నదులనుండి కాలువలనుండి సేకరించటానికి యీ పథకం క్రింద ఉద్దేశించ బడింది. ఈ చేపలు సేకరించ బడే ప్రాంతాలనుండి నిలువ చేయబడే ప్రాంతాలకు పీటినిరవాణా చేయటంకోసం 1957—58 లో 12 వ్యానులు కొనబడినాయి. ప్రత్యేక సిబ్బందికూడ నియమించ బడింది. ప్రస్తుతమున్న సిబ్బంది సహాయంతోను, వ్యానుల సహాయంతోను 1959-60 లో 2 కోట్ల చేపపిల్లలను సేకరించటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 1.93 లక్షలమొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.30 లక్ష యీ జిల్లాలో 20 లక్షల చేప పిల్లలను సేకరించటానికి గాను ప్రత్యేకించ బడింది.

చేపల మార్కెట్లు

రాజ్యంలో ఉన్న చేపల మార్కెట్లు చాలా వరకు అపరిశుభ్రంగాను, మురికిగాను ఉన్నాయి. చేపల మార్కెట్లను నిర్మించి వాటిని పరిశుభ్రమైన స్థితిలో ఉంచ వలసిన బాధ్యత సామాన్యంగా స్థానిక సంస్థలు, మునిసిపాలిటీలు వహించాలి. అయినప్పటికీ వాటి ఆదాయ మార్గాలు చాలా తక్కువగా ఉన్న కారణం వల్ల మార్కెట్ల నిర్మాణానికి సబ్సిడీల నివ్వటం ద్వారా స్థానిక సంస్థలకు సహాయం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఆంధ్ర ప్రాంతంలో 4 పెద్దవి 5 చిన్నవి చేపల మార్కెట్లను నిర్మించటం కోసం స్థానిక సంస్థలకు,

మునిసిపాలిటీలకు సబ్సిడీల నివ్వటానికిగాను 1959—60 సంవత్సరానికి రు. 1.23 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో ఒక మార్కెట్టును యీ జిల్లాలో నిర్మించుటకు ప్రభుత్వ సహాయం లభిస్తుంది.

ఉప్పు సబ్సిడీ పథకం

అవసరానికి మించి లభ్యమయ్యే చేపలను పరిశుభ్రమైన పరిస్థితులలో నిలువ చేసికొనేటందుకు బెస్తవారికి యీపథకం క్రింద ఉప్పు తగ్గింపుధరలకు సరఫరా చేయబడుతున్నది. ఇందువల్ల వారు తమకష్టానికి తగిన ప్రతిఫలం పొందడానికి వీలు చేకూరుతుంది. ప్రస్తుతం ఆంధ్రలోని కోస్తాజిల్లాలలో చేపలను శుభ్రపరచే కేంద్రాలు 14 ఉన్నాయి. 1959—60 లో పెటిని కొనసాగించడానికి ప్రతిపాదింపబడింది. ఇందుకు రు. 0.53 లక్ష ఖర్చవుతుంది. ఇందులో రు. 0.15 లక్ష యీ జిల్లాలో 600 టన్నుల చేపలను శుభ్రపరచడాకిగాను ప్రత్యేకించబడింది.

నాటుపడవల అభివృద్ధి.

చేపలు దొరికే తావులకు వీలయినంత త్వరగాచేరుకొని ఎక్కువ చేపలను బెస్తవారు పట్టేటందుకు వీలుకల్పించే నిమిత్తం బెస్తవారికి, వారి సహకార సంఘాలకు 1959—60 లో రు. 4.33 లక్షల వ్యయంతో యంత్రాలమర్చిన 21 పడవలను కొని యివ్వటానికి ప్రతిపాదింప బడింది. ఇవి తగ్గింపు ధరలకు వారికి సరఫరా చేయబడతాయి. అంటే కొన్నధరలో 2/3 వ వంతు ధరకు వారికి యివి యివ్వబడతాయి. యంత్రాలమర్చబడిన పడవలు 21 లోను 4 యీ జిల్లాలో పంచబడతాయి.

శీఘ్ర రవాణా సౌకర్యాలు

పట్టిన చేపలు ఎక్కువ భాగం చెడిపోకుండా నివారించే టందుకు 1957—59 లలో 10 వ్యానులు, 2 క్యారియర్ పడవలు కొనబడ్డాయి. ప్రస్తుతం రవాణా సౌకర్యాలు లేని రోడ్లుమీద నడపబడే ఈ వ్యానులకు ప్రతి సంవత్సరం అయ్యే ఖర్చుకోసం 1959—60 లో రూ. 1.00 లక్ష

మొత్తం ప్రత్యేకించ బడింది. ఆ 14 వ్యాసులలోను రెండు యీ జిల్లాకు లభ్య మౌతాయి.

క్రొత్తరకం నైలాను వలలు

ప్రస్తుతం బెస్తలు ప్రత్తితోను, జనుముతోను చేసిన వలలను వాడుతున్నారు. ఇవి అంతమన్నికైనవికావు. తరచుచేపలు వలలు తెంపుకుని పోవడం కూడా జరుగుతు ఉన్నది. తత్ఫలితంగా బెస్తలు వారుపడ్డ శ్రమకు తగిన ఫలితం పొందడం లేదు. నైలాను వలలు బాగా ఉపయోగపడుతున్నట్లు కనుగొనబడింది. అందువల్ల 200 నైలాను వలలు అసలు ఖరీదులో 33⅓వంతుకు 1959—60 లో బెస్తలకు పంపకం చేయడానికి ఉద్దేశింపబడింది. వీటి ఖరీదు చేపలుపట్టని సీజను వదలి 5 సంవత్సరాల కాలపరిమితితో తేలిక వాయిదాలలో వారినుండి వసూలు చేయబడుతుంది. ఆ 200 వలల్లో 50 వలలు ఈ జిల్లాలో పంపిణీ చేయబడతాయి.

బెస్తవారికి దుంగల సరఫరా.

పేదరికంవల్ల దుంగల ఖరీదు అధికం కావడంవల్ల బెస్తలు తాము మొదటినుంచి వాడుతున్న దుంగలు పాతవై పోయినప్పటికి క్రొత్తవాటిని కొనుక్కోలేక పోతున్నారు. అందువల్ల అసలు ఖరీదులో మూడవవంతుకు 1959—60 లో 320 దుంగలను ఈ పథకం క్రింద పంపిణీ చేయడానికి ఉద్దేశించ బడింది. ఈ ఖరీదు 5 సంవత్సరాలకాల పరిమితితో తేలిక వాయిదాల మీద వసూలు చేయబడుతుంది. అందులో 60 దుంగలు ఈ జిల్లాలో పంపిణీ చేయబడతాయి.

పడవల నిర్మాణపు కేంద్రం

చిన్న పడవలను నిర్మించేట్టందుకు ప్రస్తుతం రాజ్యంలో ఏవిధమైన నిర్మాణ కేంద్రంగాని లేదు. పడవలను ఎక్కువచేయడం పడవలకు యంత్రాలను సమకూర్చడం వల్ల ఎక్కువగా పడవలు కావలసివస్తున్నాయి. ఈ అవసరాన్ని తీర్చడానికిగాను, తూర్పు గోదావరి జిల్లాలో రూ. 1.00 లక్ష వ్యయంతో

1958-—59లో ఒక నిర్మాణ కేంద్రం నెలకొల్పబడింది. ఈ సంవత్సరంలో రూ. 1.00 లక్ష మొత్తం ఈ కేంద్రాన్ని నిర్వహించడానికి, 60 పడవలను తయారుచేయడానికిగాను ప్రణాళికలో కేటాయించబడింది. అందులో 12 పడవలు ఈ జిల్లాకు సరఫరా చేయబడతాయి.

సహకారం, గిడ్డంగులు, మార్కెట్లు.

గ్రామీణ పరపతి సంఘాల విస్తరణ.

ఇది కొనసాగుతూ వస్తున్న పథకం. అఖిల భారత గ్రామీణ పరపతి పరిశీలన సంఘంవారు సూచించిన పద్ధతుల ననుసరించి రాజ్యంలోని గ్రామీణ పరపతి సంఘాలను పునర్వ్యవస్థీకరించటానికి, పటిష్ఠం చేయటానికి, విస్తరింప చేయటానికి యీ పథకం క్రింద ఉద్దేశించబడింది. సహకార శాఖలో సిబ్బందిని పెంచటంద్వారాను, సెంట్రలు బ్యాంకులు, పెద్ద తరహా సంఘాలచే అదనంగా నియమించ బడిన పర్యవేక్షక, నిర్వాహక సిబ్బందికి అయ్యే ఖర్చు క్రింద సహాయం చేయటం ద్వారాను యీ పథకం రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలో అమలు జరుప బడింది.

జాతీయ అభివృద్ధి మండలివారు సహకార విధానాన్ని గురించి ఒక తీర్మానాన్ని చేశారు. గ్రామీణులతో సహకార సంఘాల నిర్మాణం జరగాలని అందువారు నొక్కి వక్కాణించారు. ఈ తీర్మానాన్ని పురస్కరించుకొని ఈ సంవత్సరం పెద్ద తరహా సంఘాలను గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేయటం నిలుపుదల చేయబడుతుంది అయితే ఆంధ్ర ప్రాంతంలో క్రొత్తగా 350 చిన్న తరహా సంఘాలను ఏర్పాటు చేయటానికి, ప్రస్తుతమున్న 500 చిన్న తరహా సంఘాలను పటిష్ఠం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందువల్ల యీ సంవత్సరం అంతమయ్యేలోగా నూటికి 82 గ్రామాలు, నూటికి 32 మంది గ్రామీణ ప్రజలు సహకార సంఘాల క్రిందకు తీసుక రాబడతారు. 1,020 లక్షల వరకు స్వల్పకాలిక ఋణాలు, రు. 100 లక్షల వరకు మధ్యకాలిక ఋణాలుకూడ యివ్వబడతాయి. పరిపాలన శాఖనుండి ఆడిటు శాఖను విడతీయటానికి సంబంధించిన పథకాన్నికూడ ఈ సంవత్సరంలో

అమలు జరపటానికి ప్రతిపాదింపబడింది. రిజిస్ట్రారుకు ఆర్థిక సలహాదారు అని వ్యవహరింపబడే ఒక జాయింటు రిజిస్ట్రారుకూడ ప్రధాన కార్యాలయంలో నియమించబడతారు. గ్రామీణ పరపతి విస్తరణ పథకానికి సంబంధించిన పనినిమాత్రం యీయన ప్రత్యేకంగా నిర్వహిస్తారు. ఈ జిల్లాలో అమలు జరుపబడే కార్యక్రమం క్రింది విధంగా ఉంటుంది. 100 చిన్న తరహా సంఘాలు క్రొత్తగా ఏర్పాటు చేయబడతాయి. ప్రస్తుతమున్న 65 చిన్న తరహా సంఘాలు పటిష్టం చేయబడతాయి. పాత సంఘాల్లో 8,500 మంది సభ్యులు, క్రొత్త సంఘాలలో 5,000 మంది సభ్యులు చేర్చుకోబడతారు. రు. 80.00 లక్షలవరకు స్వల్పకాలిక ఋణాలు రు. 10.00 లక్షల వరకు మధ్య కాలిక ఋణాలు యివ్వబడతాయి.

పై కార్యక్రమాన్ని అమలు జరపటంకోసం యీ జిల్లాకు రు. 86,430లు కేటాయించబడినాయి. ఈ డబ్బు క్రిందివిధంగా వినియోగించబడుతుంది.

		రూపాయలు
1.	చిన్నతరహా సంఘాలకు సబ్సిడీలు.	
	(ఎ) 1958—59 లో ప్రారంభించబడిన సంఘాలకు	8,200
	(బి) 1959—60 లో ప్రారంభించబడే సంఘాలకు	6,500
2.	(ఎ) పెద్దతరహా సంఘాలకు సబ్సిడీలు	6,300
	(బి) గ్రామీణ సంఘాలకు సీనియరు ఇనస్పెక్టర్ల నియామకం క్రింద ఖర్చు	700
3.	సెంట్రలు బ్యాంకులకు సబ్సిడీలు.	
	(ఎ) ఇంతకుముందు నియమించబడిన పాత సూపరు వైజర్లకుగాను	7,000
	(బి) 1559—60 లో నియమించబడే క్రొత్త సూపరు వైజర్లకుగాను	3,600

4. అదనపు సిబ్బందిక్రింద ఖర్చు

(ఎ) ప్రణాళికయొక్క మొదటి రెండు సంవత్స రాలలో పరపతి విస్తరణ కార్యక్రమానికి గాను నియమించబడిన సీనియరు, జూని యరు ఇనస్పెక్టర్లకు	7,090
(బి) పైలట్ పథకానికిగాను సిబ్బంది నియా మకం	—
(సి) కో-అపరేటివ్ సబ్-రిజిస్ట్రార్స్‌ఫార్ క్రెడిట్	8,200
(డి) కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారులు (సి. డి.), ఠైపిస్టులు, జవానులు	10,400
(ఇ) పార్వతీపురం సర్కిలులో (క్రొత్తది) 1957-58 లో నియమించబడిన సిబ్బందికి	26,000
(ఎఫ్) డిప్యూటి రిజిస్ట్రార్ల సర్కిళ్ళు ప్రతి ఒక్క దానిలోను 1959—60 లో ఒక్కొక్క జూనియరు ఇనస్పెక్టరు నియామకానికి	2,440
మొత్తం	36,430

భూమి తనఖా బ్యాంకుల అభివృద్ధి

నీటి పారుదల వసతిని కల్పించడం, భూమిని సాగుక్రిందకు తీసుకురావటం మొదలయిన శాశ్వతమైన అభివృద్ధి పనులను భూములలో చేయటంకోసం యీ పథకంక్రింద 25 సంవత్సరాలలో తీర్చుకోదగ్గ దీర్ఘకాలిక ఋణాలు ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులద్వారా రైతులకు యివ్వబడతాయి. రు. 6.60 లక్షల వరకు దీర్ఘకాలిక ఋణాలు ఈ సంవత్సరంలో యీ జిల్లాలో

యివ్వబడతాయి. ఈ సంవత్సరానికి యీ జిల్లాకు కేటాయించబడిన రు. 7,200 లు క్రింది విధంగా వినియోగించబడతాయి

1.	ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలో ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులలో నియమించబడిన అదనపు సూపరు వైజరుల క్రింద ఖర్చు	3,200
2.	ఈ సంవత్సరం నియమించబడే అదనపు సూపర్ వైజరుల క్రింద ఖర్చు	—
3.	భూమి తనఖా బ్యాంకుల పర్యవేక్షణకోసం నియమించబడే సహకార సబ్-రిజిస్ట్రార్లు, వారి జవానుల క్రింద ఖర్చు	4,000
	మొత్తం	7,200

సహకార మార్కెటింగ్ అభివృద్ధి

ఇది కొనసాగుతూ వస్తున్న పథకం. వ్యవసాయదారులకు, ముఖ్యంగా చిన్నరకం మధ్యరకం ఉత్పత్తిదారులకు, స్టోరేజి, గిడ్డంగి, మార్కెటింగు సౌకర్యాలను కలిగించడం, తద్వారా వ్యవసాయోత్పత్తులకు సహకార మార్కెటింగు సౌకర్యాన్ని ఇతోధికంగా కలుగచేయడమే యీ పథకం లక్ష్యం. వ్యవసాయోత్పత్తులమీద స్వల్పకాలిక ఋణాలుకూడ రైతులకు యివ్వబడతాయి. ఇంతేకాక మార్కెటింగు సంఘాలద్వారా రసాయనిక ఎరువులు, అవసరమయ్యే యితర సామాగ్రి రైతులకు సరఫరా చేయబడతాయి. గ్రామాల స్థాయిలో పనిచేసే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కార్యక్రమాలకు, మండీ కేంద్రాలలో పనిచేసే మార్కెటింగు సంఘాల కార్యక్రమాలకుమధ్య సమన్వయం చేకూర్చడానికికూడ యీ పథకం ఉద్దేశించబడింది.

ఈ పథకం యొక్క పై లక్ష్యాలను సాధించటం కోసం రెండవ ప్రణాళికలో ప్రాథమిక మార్కెటింగు సంఘాలను పునర్వ్యవస్థీకరించి, పటిష్ఠం చేయటానికి ఉద్దేశించబడింది. మండీ కేంద్రాలలో ప్రధాన గిడ్డంగులను గ్రామాల స్థాయిలోని మండీలలో ఉప గిడ్డంగులను నిర్మించటానికి, ప్రత్తి జిన్నులు, నూనె మిల్లులు, చెరకు క్రషర్లు మొదలయిన ప్రాసెసింగు ప్లాంటులను నెలకొల్పటానికిగాను సంఘాలకు సహాయం చేయటంకోసం రాజ్య ప్రభుత్వం యీ కార్యక్రమాలలో పాల్గొంటుంది. శిక్షణ పొందిన సిబ్బంది సహాయం, ఆర్థిక సహాయంకూడ యీ సంఘాలకు యివ్వబడుతుంది. ఈ సంవత్సరంలో క్రింది కార్యక్రమం యీ జిల్లాలో అమలు జరుపబడుతుంది.

1.	వ్యవసాయోత్పత్తిపై ఋణాలను యివ్వటం (రూపాయలు, లక్షలలో)	11-00
2.	మార్కెటింగు సంఘాలచే నిర్మించబడే గిడ్డంగులు (సంఖ్య)	1
3.	పెద్దతరహా సంఘాలచే నిర్మించబడే గిడ్డంగులు (సంఖ్య)	4
4.	నెలకొల్పబడే ప్రాసెసింగు యంత్రాలు (సంఖ్య)	2

పై కార్యక్రమాన్ని అమలు జరపటం కోసం యీ జిల్లాకు రు. 3.800 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ డబ్బు క్రిందివిధంగా వినియోగించబడుతుంది.

		రూపాయలు లక్షలలో
1.	మార్కెటింగు సంఘాలకు వాటామూల ధనం క్రింద విరాళం	1.700
2.	జిల్లా మార్కెటింగు సంఘాలకు వాటా మూలధనం క్రింద విరాళం	0.350

3. ప్రాథమిక మార్కెటింగు సంఘాలయొక్క నిర్వాహక సిబ్బంది ఖర్చుక్రింద సబ్సిడి.

(ఎ) గత మూడు సంవత్సరాలుగా సిబ్బందిని నియమించిన సంఘాలకు	0.100
(బి) 1959—60 లో సిబ్బందిని నియమించే సంఘాలకు	—

4. పెద్దతరహా సంఘాలకు గిడ్డంగులు

(ఎ) గత సంవత్సరాలలో నిర్మాణం ప్రారంభించబడిన గిడ్డంగులను పూర్తి చేయుటకు.	0.530
(బి) 1959—60 లో నిర్మాణం ప్రారంభించబడే క్రొత్తగిడ్డంగులకు	0.450

5. మార్కెటింగు సంఘాలచే గిడ్డంగులనిర్మాణం.

(ఎ) పాతగిడ్డంగుల నిర్మాణాన్ని పూర్తిచేయుటకు	0.370
(బి) క్రొత్త గిడ్డంగుల నిర్మాణానికి	0.300
6. ప్రోసెసింగు యంత్రాల స్థాపనకు	1.000
మొత్తం	3.800

పరిశోధన, పరిశీలన, గణాంక వివరాలు.

ఈ పథకం క్రింద సహకార శాఖలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయబడుతుంది. సహకార శాఖద్వారా అమలు జరుప బడే వివిధ పథకాల మూలంగా ప్రజలకు కలిగిన లాభాలను, ఆ పథకాలను అమలు జరపడంలో తెలియవచ్చిన అనుభవాలను పరిశీలించడానికి, సూత్రవిధానాలను రూపొందిం

చటానికి, సహకార వ్యవస్థలో లోటుపాట్లు ఏవైనాఉంటే వాటిని సరిదిద్దుకొనే టందుకు మార్గాలను సూచించడానికి యీ ప్రత్యేక విభాగం కృషి చేస్తుంది. 1957—58 లో యీ పథకం అమలు జరప బడింది. గణాంక వివరాల సేకరణ, సంకలనానికి సంబంధించిన పనిని నిర్వహించుటకుగాను జిల్లాలలో 20 మంది సీనియరు ఇనస్పెక్టర్లను నియమించడం, ప్రధాన కార్యాలయంలో ఒక సెక్షను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పథకం 1958—59 లో కొనసాగించబడింది.

జిల్లాలలో పని చేస్తున్న సిబ్బందికి సూచనలు యివ్వడానికి, వారిపై అజమాయిషీ వహించడానికిగాను 1959—60 లో రిజిస్ట్రారు కార్యాలయంలో డిప్యూటీ రిజిస్ట్రారు గ్రేడులో ఒక స్టాటస్టీషియనును, ఇద్దరు సీనియరు ఇనస్పెక్టర్లు, ఇద్దరు జూనియరు ఇనస్పెక్టర్లు, యిద్దరు జవానులతోకూడిన సిబ్బందిని నియమించడానికి, క్రొత్త సర్కిళ్లకుగాను 12 మంది సీనియరు ఇనస్పెక్టర్లను, ప్రతి సర్కిలుకు ఆఫీసుకు ఒక్కొక్కరు చొప్పున 46మంది లోయరు డివిజను గుమాస్తాలను నియమించడానికి ప్రతిపాదింప బడింది, క్రొత్త విధానాలను రూపొందించడానికి, వాటిని అమలు పరచుటకు తగిన కార్య విధానాన్ని రూపొందించటానికిగాను సహకారశాఖలో పరిశీలన, పరిశోధన ప్రచార విభాగం ఒకటి ఏర్పాటు చేయబడుతుంది. మొదట యీ విభాగం కోసం ముగ్గురు సహకార సబ్ రిజిస్ట్రార్లను, ముగ్గురు జవానులను నియమించ టానికి ప్రతిపాదింప బడింది. పై కార్యక్రమాన్ని అమలు జరపడం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.70 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.34 లక్ష ప్రధాన కార్యాలయంలో నియమించబడే సిబ్బంది ఖర్చు క్రింద ప్రచారం మొదలైన వాటిక్రింద అయ్యే ఖర్చులకుగాను ప్రత్యేకించబడింది. మిగత రు. 0.34 లక్ష మొత్తంలో రు. 6,044 లు యీ జిల్లాలో నియమించ బడే సిబ్బంది క్రింద అయ్యే ఖర్చుకుగాను ప్రత్యేకించ బడినాయి.

సహకార సంఘాల సభ్యులు. పంచాయితీదారులు మొదలైన వారికి శిక్షణ

అఖిల భారత సహకార సంఘంద్వారా భారత ప్రభుత్వంచే ప్రారంభించబడిన పథకం పద్ధతుల్లోనే యీ పథకం కూడ రూపొందించ బడింది.

సహకార సూత్రాలను గురించి, నిర్వహణా విధానంగురించి గ్రామీణ పరపతి సంఘాల సభ్యులకు రెండు మూడు రోజులపాటు, పంచాయితీ దారులకు ఒక వారం రోజులపాటు, సంఘాల నిర్వాహకులకు, జీతం చెల్లింపై పనిచేసే ఉద్యోగులకు 5 లేక 6 వారాల పాటు శిక్షణ యివ్వటానికి యీ పథకం కింద ఉద్దేశింప బడింది. ఈ జిల్లాలో 1,000 మంది సహకార సంఘాల సభ్యులకు, 300 మంది పంచాయతీదార్లకు, 40 మంది కార్యనిర్వాహకులకు శిక్షణ యివ్వటం కోసం 1959—60 సంవత్సరానికి యీ జిల్లాకు రు. 5,356 లు కేటాయించ బడినాయి.

సహకార వ్యవసాయం.

ఈ పథకం క్రింద భూముల్లేని వ్యవసాయ కూలీలను, సహకార వ్యవసాయ సంఘాలను స్థాపించడం ద్వారా వ్యవసాయంలో స్థిరపడేటట్టు చేసి వారికి పునరావాసం కల్పించటానికి, వాటా మూలధనం క్రింద, ఎద్దులను కొనుక్కోవడానికి అయ్యే ఖర్చు క్రింద, భూమిని వ్యవసాయ యోగ్యంగా చేసి అభివృద్ధి పరచడానికి అయ్యే ఖర్చు క్రింద, వ్యవసాయ పనిముట్లను మొదలయిన వాటిని కొనుక్కోవడానికి అయ్యే ఖర్చు క్రింద ఋణాలు, గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఈ సంవత్సరం ప్రణాళికలో ఆంధ్ర ప్రాంతానికి రు. 1.34 లక్షలు, తెలంగాణా ప్రాంతానికి రు. 0.89 లక్ష. మొత్తం రు. 2.88 లక్షలు కేటాయించ బడినాయి. ఇందులో రు. 0.28 లక్ష సహకార వ్యవసాయానికి సంబంధించిన పనిని నిర్వహించటం కోసం హెడ్ ఆఫీసులో నియమించ బడిన సిబ్బందికి అయ్యే ఖర్చు క్రింద వినియోగించ బడుతుంది. మిగత మొత్తంలో రు. 6,500 లు యీ ఈ సంవత్సరంలో యీ జిల్లాలో ఏర్పాటు చేయబడే క్రొత్త సంఘాలకు ఆర్థిక సహాయం చేయడానికి వినియోగించ బడతాయి. ఈ జిల్లాలో ఈ సంవత్సరం 100 మంది సభ్యులతో 1 క్రొత్త సంఘం ఏర్పాటు చేయబడుతుంది. 500 ఎకరాల భూమి సాగుచేయబడుతుంది.

రాజ్య గిడ్డంగి సంస్థ
(స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్)

దేశంలో గిడ్డంగి సౌకర్యాల్ని అభివృద్ధి చేయాల్సిన అవశ్యకతను గురించి అనేక కమిటీలు, కమిషన్లు అనేకసార్లు నొక్కి చెప్పాయి. పరపతి సంఘాలు

పరపతేతర సంఘాల మధ్య యిది చక్కని సారథ్యం వహించేవిగా ఉంటాయి. ఇందువల్ల భారతప్రభుత్వం వారు కేంద్ర గిడ్డంగి కార్పొరేషను నొకదాన్ని ఏర్పాటు చేశారు. ఇందు కనుగుణంగా రాజ్యగిడ్డంగి కార్పొరేషన్లను తమతమ రాజ్యాలలో స్థాపించ వలసిందిగా రాజ్య ప్రభుత్వాలు కోర బడినాయి. ఈ రాజ్య గిడ్డంగి కార్పొరేషనులు గిడ్డంగుల మండలి ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద పనిచేస్తాయి. గిడ్డంగులలో సరకులు నిలువచేయబడినట్లుగా యివ్వబడే రసీదులు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్లుగా పరిగణించ బడతాయి. గిడ్డంగులలో వ్యవసాయోత్పత్తులను నిలువ చేసిన వారికి పై రసీదుల నాధారం చేసికొని బ్యాంకింగు సంస్థలు ఋణాలను యిస్తాయి. 1958—59లో రాజ్య గిడ్డంగి కార్పొరేషను ఒకటి యీ రాజ్యంలో స్థాపించ బడింది. ఈకార్పొరేషను వాటా మూలధనం క్రింద రాజ్యప్రభుత్వం రు. 2.50 లక్షల మొత్తం యిచ్చింది. ఈ కార్పొరేషనుకు వాటా మూలధనం క్రింద యింకా ఎక్కువ డబ్బును సమకూర్చటంకోసం ఆంధ్ర ప్రణాళికలో రు. 5 లక్షలు, తెలంగాణా ప్రణాళికలో రు. 5 లక్షలు ఈ సంవత్సరంలో కేటాయించ బడినాయి. ఈ జిల్లాలోని రైతులకుకూడ యీ పథకం క్రింద లభ్యమయ్యే సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

వివిధ విషయాలు

కమతాల ఏకీకరణ

ఆంధ్రప్రాంతంలో కమతాల ఏకీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం కోసం కొన్ని ఆంధ్రజిల్లాల్లో ఉన్న పరిస్థితులను పరిశీలించి పరిపాలన, శాసన నిర్మాణానికి సంబంధించి తగిన ప్రతిపాదనలను అందచేయవలసిందిగా రాజ్య కమతాల ఏకీకరణ డైరెక్టరును కోరడం జరిగింది. హైదరాబాదు కమతాల ఏకీకరణ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికికూడ వర్తింపచేయడంకోసం విధాన సభలో ఒక బిల్లుకూడ ప్రవేశపెట్టబడింది. శాసనం జరిగినవెంటనే 1959—60లో చిత్తూరు, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో కమతాల ఏకీకరణ కార్యక్రమం ప్రారంభించబడుతుంది. ఇందుకు 1959—60 ప్రణాళికలో రు. 3.00 లక్షల మొత్తం (జిల్లాకు లక్ష రూపాయలచొప్పున) కేటాయించ బడింది.

జాతీయ విస్తరణ సేవా కేంద్రాలు, సామూజికాభివృద్ధి కేంద్రాలు

1959 వ సంవత్సరం మార్చి నెల అంతంనాటికి యీ జిల్లాలో 9 మొదటిదశ బ్లాకులు, ఒక రెండవదశబ్లాకు, 2 సామూజికాభివృద్ధి బ్లాకులు, రెండు ప్రీ-ఎక్స్‌టెన్‌షన్ బ్లాకులు ఉన్నాయి. వీటి వైశాల్యం 1483.31 చదరపు మైళ్లు. జనాభా 10,51,481; ఈ కేంద్రాలలోని గ్రామాల సంఖ్య 1,726. భారత ప్రభుత్వంవారి నిర్ణయానుసారం 1959 సంవత్సరం ఏప్రిల్ నెల నుండి ఏర్పాటుచేయబడే ప్రతి బ్లాకులోకూడ ప్రత్యేకంగా వ్యవసాయరంగంలో ఒక సంవత్సరంపాటు తీవ్ర కృషి (ప్రీ-ఎక్స్‌టెన్షన్ కార్యక్రమము) జరిగి ఉండాలి. అదేప్రకారం యీ జిల్లాలోని మురపాక, రామభద్రాపురం బ్లాకుల్లో వరుసగా 1-4-58, 2—10—58 తేదీల నుండి ప్రీ-ఎక్స్‌టెన్షన్ కార్యక్రమం మొదలు పెట్టబడింది. 1—4—58 నాటినుండి యీ కార్యక్రమాన్ని ప్రారంభించిన బ్లాకు 1—4—59 నుండి మొదటిదశ బ్లాకుగా ప్రారంభించబడింది. 2—10—58 నుండి యీ కార్యక్రమం ప్రారంభించిన బ్లాకు 2—10—59 నాడు మొదటిదశ బ్లాకుగా రూపొందుతుంది. ఇంతేకాక ఆముదాల వలస, గార సామూజికాభివృద్ధి బ్లాకులు 1—4—1959 తేదీనుండి రెండవదశ బ్లాకులుగా రూపొందాయి. 1959–60 లో యీ రాజ్యానికి 36 ప్రీ-ఎక్స్‌టెన్షన్ బ్లాకులు కేటాయించబడినాయి. ఇందులో 18 బ్లాకులు 1—4—59 నాడు, మిగతావి 2–10–1959 నాడు ప్రారంభించబడినాయి: ఇందులో బొబ్బిలి, టెక్కలిబ్లాకులు యీ జిల్లాలో ఉన్నాయి. బొబ్బిలి బ్లాకు 1—4—1959 న, టెక్కలి బ్లాకు 2—10—1959 వ తేదీన ప్రారంభించబడినాయి. ఈ విధంగా 1—4—1959 నాటికియీ జిల్లాలో 1 మొదటిదశ బ్లాకు, 4 రెండవదశ బ్లాకులు, రెండు ప్రీ-ఎక్స్‌టెన్షన్ బ్లాకులు ఉన్నాయి.

ఈ జిల్లాలో సామూజికాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు పరచటంకోసం ఈ సంవత్సరం ప్రణాళికలో ఋణాల పద్దుక్రింద రు. 6,61,600 లు, గ్రాంట్ల పద్దుక్రింద రు. 13,00,900లు,—మొత్తం రు. 19,62,500లు కేటాయించబడినాయి.

1—4—1959 నాటికి యీ జిల్లాలో ఉన్న బ్లాకులను చూపే పటం ప్రక్కపుటలో యివ్వబడింది.



పంచాయితీలను పటిష్ఠం చేయడం

సిబ్బంది పథకం

పంచాయతీలను పటిష్ఠం చేసే ఉద్దేశంతో పంచాయతీ పాలకు సంబంధించిన పర్యవేక్షక సిబ్బందిని 1958—59లో పునర్వ్యవస్థీకరించడం జరిగింది. జిల్లా పంచాయతీ ఆఫీసర్ల కార్యాలయాల్లోని సిబ్బందిని పెంచడంతో పాటు జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీ అఫీసరును, రెవిన్యూ డివిజను స్థాయిలో డివిజనలు పంచాయితీ అఫీసరును, తాలూకాస్థాయిలో (బ్లాకు ప్రాంతాలుమినహా) డిప్యూటీ పంచాయతీ అఫీసరును, బ్లాకు స్థాయిలో పంచాయతీల ఎక్స్టెన్షన్ ఆఫీసర్లను నియమించడంద్వారా ఈ పునర్వ్యవస్థీకరణ జరిగింది. 1959—60 ప్రణాళికలో రు. 8.00 లక్షల మొత్తం కేటాయించ బడింది. అందులో రు. 0.120 లక్ష మొత్తం స్థానిక పరిపాలన శాఖ ఇనస్పెక్టరుజనరలు కార్యాలయంలో నియమించ బడ్డ అదనపు సిబ్బందిని కొనసాగించడానికి, రు. 0.191లక్ష మొత్తం ఇనస్పెక్టింగ్ ఆఫీసర్ల (పశ్చిమం, తూర్పు) కార్యాలయాలలోను నియమింప బడిన సిబ్బందిని కొనసాగించడానికి ప్రత్యేకించ బడింది. ఖర్చుఎక్కువ జరిగే జిల్లాలకు పంచే టందుకు రు. 0.524లక్ష మొత్తంస్థానిక పరిపాలన శాఖఇనస్పెక్టర్ జనరలు వద్ద వుంచబడింది. మిగిలిన రు.7.165 లక్షల మొత్తంలో రు. 0.3320 లక్ష మొత్తం 1958—59లో ఈ జిల్లాలో నియమించ బడిన సిబ్బందిని కొనసాగించడానికి కేటాయించ బడింది.

శిక్షణ పథకం

ఈ పథకం క్రింద, సామర్లకోట, రాజేంద్రనగరులోలలో వున్న రెండు ఎక్స్టెన్షన్ ట్రైనింగు సెంటర్లలోను డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్లకు పంచాయతీల ఎక్స్టెన్షన్ ఆఫీసర్లకు, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లకు పరిపాలక విషయాలలో శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశింప బడింది. జట్టుకు 40మంది ఉద్యోగుల చొప్పున జట్లు, జట్లుగా యీ శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ సుమారు రెండు మాసాలపాటు ఇవ్వబడుతుంది. మొత్తంమీద సుమారు 390 మంది ఆఫీసర్లకు 1959—60 లో శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశింపబడింది. అందుకు రు. 2.90 లక్షల మొత్తం ప్రణాళికలో కేటాయించబడింది. ఈ జిల్లాలోని ఆఫీసర్లకుకూడా ఈ పథకంక్రింద శిక్షణ ఇవ్వబడుతుంది.

పెద్దతరహా, మధ్యతరహా
నీటిపారుదల పనులు

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనుల నిర్వహణకోసం 1959—60 సంవత్సరానికి యీజిల్లాకు రు. 26.66లక్షల మొత్తం కేటాయించ బడింది. వీటి వివరాలు క్రిందయివ్వ బడినాయి:—

వరుస సంఖ్య	ప్రాజెక్టు పేరు	1959—60 లో కేటాయింపు. (రు. లక్షలలో)	కేటాయింపుకు కారణం	నీటిపారుదల జరిగే ప్రదేశం (ఎకరాలలో)
1.	నారాయణపురం ఆనకట్ట పథకం	21.16	పనిపూర్తి చేయుటకు	15,000
2.	నాగావళి కుడికాలువ	2 00	గండ్లుపూడ్చుటకు	5,000
3.	వేగవతి ఆనకట్ట పథకం	0.30	పనికొనసాగింపుకు	3,000
4.	సీతానగరం ఆనకట్ట పథకం	0.20	పనికొనసాగింపుకు	3 000
5.	వొట్టిగెడ్డ ప్రాజెక్టు	1.00	పని మొదలు పెట్టుటకు	—
6.	పైడిగం ప్రాజెక్టు	2.0	పనిమొదలు పెట్టుటకు	—

విద్యుచ్ఛక్తి

మాచ్‌కండ్ జల విద్యుచ్ఛక్తి పథకం (బకాయ పథకాలు, క్రొత్త పథకాలు)

1957—58 సంవత్సరానికి పూర్వం ఒక్కొక్కటి 17,000 కిలోవాట్ల శక్తిగల 3 విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రాలు (జనరేటింగు యూనిట్లు) ప్రారంభించబడ్డాయి. ఒక్కొక్కటి 21,250 కిలోవాట్లశక్తిగల మిగిలిన రెండు యూనిట్లను సెకొల్పే పనికూడా 1957—58 లో ప్రారంభించబడింది. 21,250 కిలోవాట్ల శక్తిగల ఆరవ యూనిట్‌తోపాటు ఈ రెండు యూనిట్లు గూడా 1958—59 లోనే ప్రారంభించ బడతాయని మొదట్లో ఆశించడం జరిగింది. కాని మాచ్‌కండ్‌లో సమ్మె మూలంగా 51,250 కిలోవాట్ల శక్తిగల నాల్గవ యూనిట్ మాత్రమే 1959 జనవరి మాసంలో ప్రారంభించబడింది ఐదో యూనిట్‌కూడా 1959—60 లో ప్రారంభించ బడుతుందని ఆశింప బడుతున్నది. ఆరవ యూనిటు స్థాపించడానికి సంబంధించిన పని, 4,5 యూనిట్ల స్థాపనతోపాటు ప్రారంభించబడింది. 1959—60 లో అది ప్రారంభం అవుతుందనికూడా ఆశింపబడుతున్నది. జాలాపుట్ డాం సర్ప్లస్ కోర్సును పూర్తిచేయడానికి, 5,6 జనరేటింగు యూనిట్ల స్థాపనకు, చిన్న చిన్న ఇతర బకాయి పనులకు సంబంధించిన పనులకోసం 1959—60 లో ప్రణాళికలో రూ. 79.07 లక్షల మొత్తం కేటాయించబడింది. కేటాయించబడిన రూ. 79.07 లక్షల మొత్తంలోను రూ. 32.49 లక్షల మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ పథకం పూర్వపు ఆంధ్ర రాష్ట్రంలోని 7 జిల్లాలు అంటే శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు నెల్లూరు జిల్లాల అవసరాలను ప్రస్తుతం తీరుస్తున్నది.

ఎగువ సీలేరు జల విద్యుత్ పథకం

ప్రథమ దశక్రింద ఒక్కొక్కటి 60,000 కి. వా. శక్తిగల 2 జనరేటింగు యూనిట్లు స్థాపించడం ద్వారా సీలేరు నది ఎగువభాగం వద్ద విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఈపథకం ఉద్దేశిస్తున్నది. పథకానికి సంబంధించిన వివరమైన పరిశీలనపూర్తి చేయబడింది. కార్యాలయాలను, కాలనీలను ఏర్పాటు చేసే ప్రాథమిక కార్యాలు

సాగుతున్నాయి. ఈ సంవత్సరంలోనే ఈ పథకపు పనిని ప్రారంభించడానికి ఉద్దేశింప బడింది. 1959—60 లో కేటాయించబడ్డ రూ. 73.00 లక్షల మొత్తం క్యాంపుల నిర్మాణం, పునాదులు త్రవ్వడానికి, మట్టిగట్లు మొదలైనవి వేయడం వంటి సివిలు పనులకే ప్రధానంగా ఉద్దేశింపబడింది. పై కేటాయింపులో రూ. 10.42 లక్షల మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది.

గ్రామీణ విద్యుతీ కరణ

ఈ పథకం కేవలం గ్రామీణ విద్యుతీకరణకే కాకుండా గిరివిడిలోని ఫెర్రో మాంగనీసు ఫ్యాక్టరీ, నాగార్జునసాగర్ కు సంబంధించిన పనులకుకూడ విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ఉద్దేశింపబడింది. రూ. 10 లక్షల మించి ఖర్చయ్యే విస్తరణ పనులకుకూడ ఈ పథకం ఉద్దేశిస్తున్నది. 1959—60 లో ఆంధ్ర ప్రాంతంలోని 100 గ్రామాల విద్యుతీకరణకు రూ. 100 లక్షల మొత్తం కేటాయించబడింది. అందులో రూ. 3.00 లక్షల మొత్తం 3 గ్రామాల విద్యుతీకరణకుగాను ఈ జిల్లాకు కేటాయించబడింది.

గ్రామీణ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు

చిన్నతరహాపరిశ్రమల

వడ్రంగంలో 6 ఉత్పత్తి-శిక్షణ కేంద్రాలు

అనుభవజ్ఞులైన వడ్రంగులకు మేలురకం ఉపకరణాలను వాడటంలోను ఆధునిక పద్ధతులలో మంచిరకం కర్రసామాను తయారు చేయటంలోను శిక్షణ ఇవ్వడంకోసం 1956—57 లో శ్రీకాకుళం, ఏలూరు, గుంటూరు, నెల్లూరు కడప, కర్నూలులలో 6 వడ్రంగపు ఉత్పత్తి-శిక్షణ కేంద్రాలు స్థాపించబడ్డాయి. వాటికోసం ప్రత్యేకంగా భవనాలు కట్టబడ్డాయి. ఈ కేంద్రాలు అశాశ్వత భవనాల్లోనే ప్రస్తుతం ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి కేంద్రంలోను 12 మందికి శిక్షణ నివ్వడానికి ఉద్దేశింపబడింది. శిక్షణ కాలంలో అభ్యర్థికి నెలకు రూ. 30 చొప్పున స్టయిఫండు ఇవ్వడానికికూడ ఏర్పాటు ఉంది. మొదటి 3 సంవత్సరాలలో 173 మంది అభ్యర్థులు 3 జట్టులుగా ఈ 6 కేంద్రాలలోను శిక్షణపొందారు.

ఈ సంవత్సరపు ప్రణాళికలో రూ. 0.95 లక్ష మొత్తం ఈ కేంద్రాలను కొనసాగించడానికి 72 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి కేటాయించబడింది. అందులో రూ. 0.15 లక్ష మొత్తం, ఈ జిల్లాలోని కేంద్రాన్ని కొనసాగించడానికి 12 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేకించబడింది.

కమ్మరంలో అరుఉత్పత్తి-శిక్షణ కేంద్రాలు

అనుభవజ్ఞులైన కమ్మరి పనివారికి మేలురకం పద్ధతులమీద వ్యవసాయ పనిముట్లను, చేతి ఉపకరణాలను మొదలైనవాటిని మరమ్మతు చేయడంలోను, తయారుచేయడంలోను శిక్షణ గరపడానికి 1956—57 లో 6 ఉత్పత్తి-శిక్షణ కేంద్రాలు స్థాపించబడ్డాయి. అవి శ్రీకాకుళం, ఏలూరు, గుంటూరు, నెల్లూరు కడప, కర్నూలులలో ఉన్నాయి. వాటికోసం శాశ్వతభవనాలు కట్టబడ్డాయి. వాటిలోనే ఈ కేంద్రాలను ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కొక్క కేంద్రంలోను ప్రతి సంవత్సరం 12 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది. ఒక్కొక్కరికి రూ. 30 ల చొప్పున ప్రతినెలా స్టయిపెండు ఇవ్వబడుతుంది. శిక్షణ పొందేవారికి, శిక్షణ పూర్తిఅయిన మీదట చిన్న చిన్న తయారీ యూనిట్లను స్థాపించకోడానికి లేక పారిశ్రామిక సహకార సంస్థలను నెలకొల్పకోవడానికి వీలుకలుగచేయబడుతుంది. ఇంతవరకు 175 మంది అభ్యర్థులు 3 బట్లుగా యీ 6 కేంద్రాల్లోను శిక్షణ పొందారు. ఈ సంవత్సరంలో ఈ కేంద్రాలను కొనసాగించడానికి, 72మందిఅభ్యర్థులకు శిక్షణగరపడానికి ప్రణాళికలో రూ. 0.89 లక్ష మొత్తం కేటాయించబడింది. అందులో రూ. 0.14 లక్ష ఈ జిల్లాలో ఈ కేంద్రాన్ని కొనసాగించడానికి, 12 గురు అభ్యర్థులకు శిక్షణ గరప వినియోగించబడుతుంది.

పరిశ్రమలకు రాజ్యప్రభుత్వ సహాయం చట్టంక్రింద ఋణాలు

ప్రణాళికలోని మొదటి 3 సంవత్సరాలలో పరిశ్రమలకు ప్రభుత్వ సహాయచట్టం క్రింద చిన్నతరహా పరిశ్రమలకు ఋణాల రూపంలో రూ. 13.11 లక్షలమొత్తంపంచిపెట్టబడింది. ఈసంవత్సరంలో పారిశ్రామికులకు ఋణాలుగా మరొక రూ. 7 లక్షల మొత్తం ఇవ్వబడుతుంది. ఈ జిల్లాలోని పారిశ్రామికులను కూడా ఈ పథకంక్రింద లాభం చేకూరుతుంది.

పారిశ్రామిక శాఖను పటిష్ఠం చేయడం

రెండవ ప్రణాళికా కాలంలో పరిశ్రమల శాఖలో పనిబాగా పెరిగింది అందువల్ల రూ. 7.95 లక్షల వ్యయంతో డైరక్టరు కార్యాలయంలోను జిల్లాలలోనుకూడా సిబ్బందిని పెంచడానికి ఉద్దేశింపబడింది. రెండవ ప్రణాళిలో ఈ మొత్తం కేటాయించబడింది. మొదటి మూడు సంవత్సరాలలో రూ. 3.45 లక్షల మొత్తం వ్యయంతో అదనపు సాంకేతిక సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బందికూడా నియమించబడింది ఈ సంవత్సరంలో ఇంతకుముందు నియమించబడిన సిబ్బందిని కొనసాగించడానికి, మరికొంత అదనపు సిబ్బందిని నియమించడానికి ఆంధ్ర ప్రణాళికలో రూ. 2.25 లక్షల మొత్తం కేటాయించబడింది.

బ్లాకు ప్రాంతాలలోని పారిశ్రామిక శాఖ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల జీతాలు

బ్లాకు ప్రాంతాలలో నియమించబడిన పారిశ్రామిక శాఖ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల జీతాలక్రింద రెండవ ప్రణాళికలో రూ. 10.17 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరపు ప్రణాళికలో ఇందుకోసం రూ. 3.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

పారిశ్రామిక, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టర్లకు జీపులు

తలపెట్టిన అనేక పథకాలను త్వరితంగాను, కట్టుదిట్టంగాను అమలు పరచాలంటే అందుకు సంబంధించిన అధికారులు తరచు పర్యవేక్షణ జరపడం, సాంకేతిక సహాయం అందచేయడం అవసరం. ఈ అధికారులు త్వరితంగా పర్యటించడానికివీలుగా వీరికిజీపులను సరఫరాచేయడం అవసరంఅని భావించబడింది. 1958—59 చివరకు ఆంధ్రప్రాంతంలోని పారిశ్రామిక, వాణిజ్య శాఖ అసిస్టెంటు డైరక్టర్లందరికి జీపులు ఇవ్వబడ్డాయి. ఈ సంవత్సరంలో రూ. 0.30 లక్ష మొత్తం ఈ జీపుల నిర్వహణకు కేటాయించబడింది. ఒకజీపు ఈ జిల్లాలో అసిస్టెంటు డైరక్టరుచే ఉపయోగింపబడుతున్నది.

హస్తకళలు

బొబ్బిలి, జగ్గయ్యపేటలో వాద్యపరికరాల తయారి అభివృద్ధి

వాద్యపరికరాల తయారిని అభివృద్ధి పరచటంకోసం బొబ్బిలి, జగ్గయ్యపేటలలో 2 తయారి కేంద్రాలను స్థాపించటానికి ప్రతిపాదింపబడింది. బొబ్బిలిలో స్థాపించటానికి ప్రతిపాదింపబడిన కేంద్రం 1958—59 లో స్థాపించటానికి ఈ సంవత్సరం ప్రణాళికలో రు. 0.13 లక్ష కేటాయించబడింది ఇందులో బొబ్బిలి కేంద్రాన్ని కొనసాగించుటకుగాను రు. 0.05 లక్ష, జగ్గయ్యపేటలో కేంద్రాన్ని స్థాపించటంకోసం రు. 0.08 లక్ష ప్రత్యేకించబడినాయి. ఈ కేంద్రాలు యీసంవత్సరంలో సహకార పద్ధతులపై రూపొందించ బడతాయి.

క్రొత్త పథకాలు

ఈ సంవత్సరంలో రాజ్యస్థాయిలో హస్తకళలకు సంబంధించి ఈక్రింది క్రొత్త పథకాలు అమలుపరచ బడతాయి. వీటివల్ల వచ్చేలాభాలు ఆంధ్ర ప్రాంతలోని జిల్లాలన్నిటికి లభిస్తాయి.

	పథకం పేరు	1959-60లో కేటాయింపు (రూ. లక్షలలో)
1.	హస్తకళలకు ఉపయోగింప బడవలసిన దేవాలయాలలోని డిజైనులను కాపీచేయడం	0.05
2.	విడి విడిగాఉంటూ, సహకార సంఘాలుగా ఏర్పడ్డానికి వీలులేని పనివారికి గ్రాంటులు, ఋణాలు.	0.05

పీచుపరిశ్రమ

బారువలోని ప్రభుత్వ పీచుపరిశ్రమ పాఠశాలలో ఉత్పత్తివిభాగాన్ని స్థాపించటం

బారువలోని పీచుపరిశ్రమ పాఠశాలలో 1958–59లో ఉత్పత్తివిభాగం ఒకటి ఏర్పాటు చేయబడింది.

ఈ సంవత్సరం ప్రణాళికలో భవనాలనిర్మాణం మొదలైనవాటికి, యీ యూనిట్లును కొనసాగించటనికిగాను రు. 0.20 లక్ష కేటాయించబడింది.

గ్రామీణ పరిశ్రమలు

బెల్లం, ఖండసారి పరిశ్రమలు.

ఈ పథకం క్రింద రైతులకు మేలు రకంపనిముట్లను కొనుక్కోవటానికి గాను వడ్డీ లేకుండా ఋణాలు యివ్వబడతాయి. ఈ ఋణాలు 5 సంవత్సరాల కాలంలో వసూలు చేయబడతాయి. ఇంతేకాక మేలురకం బెల్లం, ఖండసారిలను తయారు చేయటం గురించి ప్రదర్శన పూర్వకంగా వివరించ బడుతుంది. అనకాపల్లి, చోడవరం, రామచంద్రపురం, చిత్తూరు, హిందూపురం తాలూకాలలో యీ పథకం మొదటి పంచవర్ష ప్రణాళికాకాలంలో (1955) అమలు పరచబడింది. ఇందుకుగాను ప్రత్యేక ఫీల్డు సిబ్బంది నియమించబడింది. మేలు రకం బెల్లం, ఖండసారి తయారు చేయటంలో పేరు శిక్షణ పొందారు. 1956-57, 1957—58 లలో యీపథకం కొనసాగించ బడింది. అయితే 1958—59 లో యిది అమలు పరచ బడలేదు. ఈ సంవత్సరంలో ఈ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ తాలూకాకు, పశ్చిమగోదావరి జిల్లా తణుకుతాలూకాకు, కృష్ణా జిల్లా దివి తాలూకాకు, గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాకు, చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకాకు విస్తరింప చేయడానికి, ఇంతేకాక ప్రస్తుతము యీ పథకం అమలులో ఉన్న ప్రాంతాలలో దీనిని కొనసాగించడానికి ప్రతిపాదింప బడింది. ఈ పథకం క్రింద కార్యక్రమాలను క్రొత్త ప్రాంతాలకు విస్తరింప చేయటంద్వారా యిప్పుడున్న 30,000 ఎకరాలేకాక అదనంగా 32,650 ఎకరాలమేర భూమి యీ పథకం క్రిందకు తీసుకురాబడుతుంది. ప్రస్తుతం యీ పథకం పరిశ్రమలశాఖవారి నియంత్రణలో అమలుపరబడుతున్నది. ఇపుడు దీన్ని ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డుక్రిందకు మార్చడానికి ప్రతిపాదింపబడింది. ఈ బోర్డు 1958 నవంబరులో ఏర్పాటు చేయబడింది. ఈ సంవత్సరంలో యీ పథకం కోసం రు. 6-00 లక్షలు కేటాయించ బడినాయి.

కుటీర పరిశ్రమలకు ఋణాలు, సబ్సిడీల నివ్వటానికి సంబంధించిన 1948 సంవత్సరపు నిబంధనల క్రింద ఋణాలు.

వడ్రంగం, నేతపని, కమ్మరం మొదలయిన వివిధ కుటీర, గ్రామీణ పరిశ్రమలలో పనిచేస్తున్న పని వారికి సహాయం చేసే ఉద్దేశంతో రెండవ ప్రణా

ళిక యొక్క మొదటి రెండు సంవత్సరాలకాలంలో రు. 1.64 లక్షల మొత్తం ఋణాలుగా పంపకం చేయబడింది. 1958—59 లో యీ పథకం అమలు పరచ బడలేదు. ఈ సంవత్సరంలో రు. 2.00 లక్షల వరకు ఋణాలు మంజూరు చేయడానికి ప్రతిపాదించ బడింది. ఈ జిల్లాలోని పనివారికికూడ యీ పథకం వల్ల లాభం చేకూరుతుంది.

పారిశ్రామిక సహకార సంఘాలు.

గ్రామీణ పరిశ్రమలకు సుస్థిరత్వం చేకూర్చడం, వాటి ఉత్పత్తి విధానాల్ని మెరగు పరచడం ద్వారా అవి అధికోత్పత్తిని సాధించేటట్లు చేయడమే యీ పథకం యొక్క ఉద్దేశం. ఇందుకుగాను సహకార సంఘాల ద్వారా దంపుడు బియ్యం పరిశ్రమను అభివృద్ధి పరచేటందుకు 10 కేంద్రాలను ప్రారంభించటం, కలంకారి అద్దకం పరిశ్రమకు నిర్వహణ మూలధనం, యితర ఖర్చుల క్రింద గ్రాంట్లు యివ్వటం, మేలురకం పరికరాలు కొనుక్కోవటానికి గాను గుంటూరు కమ్మరం సహకార సంఘం వారికి ఆర్థిక సహాయం చేయటం, పరికరాలు మొదలయినవి కొనుక్కోవటానికిగాను కుటీర పరిశ్రమల సహకార సంఘము లకు సబ్సిడీలు యివ్వటంవంటి పథకాలు రూపొందించ బడినాయి. ఇందుకు గాను యీ పథకంక్రింద ఇంతవరకు రు. 2.72 లక్షల మొత్తం ఖర్చుపెట్ట బడింది. ఈ పథకం కొనసాగింపుకోసం ఈ సంవత్సరానికి రు. 1.58 లక్షల మొత్తం కేటాయించబడింది. క్రొత్తగా ఏర్పాటు చేయబడిన ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమలబోర్డు ఆధ్వర్యంక్రిందకు యీ పథకాన్ని మార్చటానికి కూడ ప్రతిపాదింపబడింది.

చేనేతపరిశ్రమ

సహకారసంఘాలకువాటామూలధనం,

నిర్వహణమూలధనంక్రింద ఋణాలు

చేనేత సహకార సంఘాలలో వాటాలు తీసికొని అందులో సభ్యులుగా అయ్యేటందుకు వీలు కల్పించే నిమిత్తం చేనేత పనివారికి ఋణాలను యివ్వ టానికి యీ పథకంక్రింద ఉద్దేశించబడింది. ఈ సంవత్సరపు ఆంధ్ర ప్రణా

శికలో యీ పథకమునకుగాను రు. 2.25 లక్షల మొత్తం కేటాయించబడింది ఇందులో రు. 0.15 లక్ష వాటా మూలధనం క్రిందబుణాలు యివ్వటంకోసం యీ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ సంవత్సరంలో యీ జిల్లాలో 300 క్రొత్త మగ్గాలు సహకార సంఘాల క్రిందకు తీసుకు రాబడతాయని. 20 లక్షల గజాల గుడ్డ ఉత్పత్తి చేయబడుతుందని ఆశించబడుతున్నది.

ఆంధ్ర చేనేత సహకార సంఘం యొక్క మార్కెటింగు వ్యవస్థ విస్తరణ

ఇంకా ఎక్కువగా విక్రయశాలలను ప్రారంభించటంద్వారాను, చేనేత గుడ్డలను గురించి తీవ్ర ప్రచారము చేయటంద్వారాను ఆంధ్ర చేనేత సహకార సంఘంవారి మార్కెటింగు వ్యవస్థను పటిష్ఠం చేయటానికి యీ పథకం క్రింద ఉద్దేశించబడింది. ఈ పథకమునకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 3.31 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు 0.26 లక్ష యీ జిల్లాలో అదనంగా 2 విక్రయశాలలు, 2 కేంద్రడిపోలను ప్రారంభించటానికిగాను వినియోగించబడుతుంది. ఈ సంవత్సరంలో విక్రయశాలలద్వారా 10 లక్షలగజాల గుడ్డ అమ్మబడుతుందని ఆశించబడుతున్నది.

ఉత్పత్తి విధానాల అభివృద్ధి, వ్యవస్థ వ్యయాలు

మంచిరకం చేనేత గుడ్డలను ప్రజారంజకంగా ఉండే నమూనాలలో ఉత్పత్తి చేయుటకుగాను చేనేత పరిశ్రమయొక్క సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి పరచటానికి ప్రతిపాదింపబడింది. ప్రణాళికయొక్క మొదటి మూడు సంవత్సరాలకాలంలో ఈ పథకం అమలుపరచబడింది. స్టాండర్డు రీడ్లు, వార్పింగు యంత్రాలు మొదలయిన మేలురకం పరికరాలు చేనేత పనివారికి సరఫరా చేయబడినాయి. యీ సంవత్సరంలో ఆంధ్రకుగాను ప్రణాళికలో రు. 4.80 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.31 లక్ష యీ జిల్లాకు కేటాయించబడింది. చేనేత పనివారికి 60 స్టాండర్డు రీడ్లను, 6 వార్పింగు యంత్రాలను, 50 స్లేలను, ఒక ప్రెస్ మిషనును సరఫరా చేయటానికి, గుడ్డల నాణ్యతను పరిచూడడానికి నియమించబడిన ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లను కొనసాగించటానికి యీ డబ్బు వినియోగించబడుతుంది.

ముదరా

చేనేత గుడ్డ అమ్మకాన్ని ప్రోత్సహించేటందుకు. తద్వారా చేనేతగుడ్డ ఉత్పత్తిని ఎక్కువచేసేటందుకుగాను ఆంధ్ర చేనేత సహకార సంఘం యొక్క విక్రయశాలల ద్వారాను, ప్రాథమిక చేనేత సహకార సంఘాలద్వారాను జరిగే చేనేత గుడ్డ అమ్మకంపై ముదరా యివ్వబడుతున్నది, సామాన్యంగా ఈ ముదరా రూపాయకు 6 నయాపైసలు చొప్పున యివ్వబడుతుంది. సరుకు మిగిలిపోయి ఉన్న సంవత్సరాలలో సంఘాలు తమదగ్గర నిలువ ఉండిపోయిన సరకును అమ్మేటందుకుగాను అప్పుడప్పుడు ప్రత్యేక ముదరాకూడ యివ్వబడుతుంది. ఈ పథకంకోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. **35.00** లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 2.00 లక్ష మొత్తం ఈ జిల్లాలో ముదరా యిచ్చుటకుగాను వినియోగించబడుతుంది.

రోడ్లు

ప్రభుత్వ రోడ్లు (బకాయి పనులు)

ఆంధ్ర ప్రాంతంలో బకాయి రోడ్డు పనులను కొనసాగించుటకుగాను 1959—60 సంవత్సరానికి రు. 2.93 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.25 లక్షలమొత్తం ఈ జిల్లాకు క్రింది పనుల నిమిత్తం కేటాయించబడింది.

వరుస సంఖ్య	పని వివరం	1959—60లో కేటాయించబడిన మొత్తం (రూపాయలు, లక్షలలో)
1.	విజయనగరం—పాలకొండ రోడ్డులో కల్లి మర్లకు దగ్గరగా మై. 41/3 వద్ద నాగావళి నదిపై వంతెన నిర్మాణం	0.250

ప్రభుత్వ రోడ్లు (క్రొత్త పనులు)

ఆంధ్ర ప్రాంతానికి 1959—60 సంవత్సరానికి యీ పథకంకోసం రు. 41.69 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.286 లక్షల మొత్తం ఈ జిల్లాకు క్రింది పనుల నిమిత్తం ప్రత్యేకించబడింది.

వరుస సంఖ్య	పని వివరం	1959—60లో కేటాయించ బడిన మొత్తం (రూపాయలు లక్షలలో)
1.	పార్వతీపురం-పాలకొండ రోడ్డులో %—28/5 మైళ్ళమధ్య యింతకుముందే తారువేయ బడిన భాగాలను మినహాయించి 12 అడుగుల వెడల్పున తారువేయటం (18 మైళ్ళు)	0.810
2.	రాజాం—చిలకంపాలెం రోడ్డులో 10/0—17/2 మైళ్ళమధ్య 6—4 "రీచి" లలో 12 అడుగుల వెడల్పున తారువేయటం	0.001
3.	బొబ్బిలి—బలిజపేట రోడ్డులో %—14/2 మైళ్ళ మధ్యముఖ్యమైన "రీచి" లలో తారు వేయటం మై. 12—4	0.500

ప్రభుత్వం స్వాధీనంచేసుకున్న రోడ్లు:

ఇంతకు ముందు ప్రభుత్వంవారు స్వాధీన పరచుకొన్న జిల్లాబోర్డు రోడ్ల స్థాయిని పెంచేటందుకు 1959—60 ప్రణాళికలో రు. 20.00 లక్షల మొత్తం కేటాయించబడింది. అందులో రు. 0.58 లక్ష మొత్తం ఈ జిల్లాలోని క్రింది రోడ్ల స్థాయిని పెంచడంకోసం కేటాయించబడింది.

వరుస సంఖ్య	పథకం పేరు	1959—60 లో కేటాయింపు (రూ. లక్షలలో)
1.	ఖజరియా—కాశిబి-సోంపేట రోడ్డుమీద వంతెనలను, కల్వర్టులను నిర్మించడం	0.13
2.	పాలూరు—నక్కన రోడ్డ మీద వంతెనలను నిర్మించడం	0.50
3.	బండ్లబాటను వెడల్పుచేయడం, వంతెనలను వెడల్పుచేసి పటిష్ఠం చేయడం	0.25

4. పాలూరు-నక్కనరోడ్డుమీద వంతెనలను, కల్వర్టులను నిర్మించడం ... 0.20

5. చీపురుపల్లి--లావేరు రోడ్డుమీద వంతెనలను, కల్వర్టులను నిర్మించడం 0.05

6. చీపురుపల్లి--లావేరు రోడ్డుమీద బండ్లబాటను వెడల్పు చేయడం, వంతెనలను, కల్వర్టులను వెడల్పుచేసి పటిష్ఠం చేయడం 0 55

7. శ్రీకాకుళం--కళింగపట్నంరోడ్డును రాజ్య రహదార్ల స్థాయికి పెంచడంకోసం వెడల్పు చేయడం 0.05

ఈ పథకం క్రింద క్రింది జిల్లాబోర్డు రోడ్లనుకూడ స్వాధీనపరచుకోవడానికి ప్రతిపాదింపబడింది. ఇందుకగాను డబ్బు కేటాయింపు అవసరంలేదు.

వరుస సంఖ్య	రోడ్డు పేరు	పొడవు మైళ్ళలో మై. ఫ. అ.
1.	కొర్లాం--బారువ రోడ్డు ఎం.డి.ఆర్. 0-0-0నుండి 3-4-0 వరకు	3-4-0
2.	టెక్కలి-తాంబూర రోడ్డు ఒ.డి.ఆర్ 0-0-0 నుండి 8-2-0 వరకు	8-2-0
3.	కావలినుండి ఏసుపురంమీదుగాపోయే ప్రక్క రోడ్డుమై 63 1/2 వరకు ఒ.డి.ఆర్ 0-0-0 నుండి 7-4-380 వరకు	7-4-380
4.	కసిమోగ్గ నుండి అక్కుపల్లిమీదుగా వజ్రపురంకున్న రోడ్డు ఒ.డి.ఆర్ 0-0-0 నుండి 10-0-330 వరకు	10-0-330

రోడ్ల ప్రక్కనచెట్లు.

రోడ్ల కిరువైపులా చెట్లను నాటటం కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో యీ జిల్లాకు రు. 0.04 లక్ష మొత్తం కేటాయించ బడింది.

ఇతర రోడ్లు (బకాయి పనులు)

ఈ పథకం క్రింద 1959-60 ప్రణాళికలో రు. 15.00 లక్షల మొత్తం కేటాయించ బడింది. మొదటి ప్రణాళికా కాలంలో ప్రారంభించ బడి ముగింప బడకుండా ఉన్నటువంటి పి. డబ్ల్యు. ఆర్. డి. రోడ్డు పనులను పూర్తి చేసే నిమిత్తం ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా బోర్డులకు పూర్తి గ్రాంట్లు యివ్వటం కోసం పై డబ్బు వినియోగించ బడుతుంది. ఇందులో రు. 0.50 లక్ష మొత్తం యీ జిల్లాకు ప్రత్యేకించ బడింది.

ఇతర రోడ్లు (క్రొత్త పనులు.)

పి. డబ్ల్యు. ఆర్. డి. రోడ్డు పనులను చేకొనే నిమిత్తం యీ పథకం క్రింద ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా బోర్డులకు సగం గ్రాంట్లు యివ్వబడతాయి. జిల్లా బోర్డులు, యీ రోడ్లవల్ల ప్రయోజనం పొందేవారు మిగతసగం ఖర్చును భరించాలి. క్రొత్త పనుల నిర్వహణ నిమిత్తం ఆంధ్రలోని జిల్లా బోర్డులకు గ్రాంట్లు యివ్వటం కోసం 1959-60 లో రు. 6.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.20 లక్ష యీ జిల్లాకు ప్రత్యేకించ బడింది.

గ్రామ ప్రణాళికలలో రోడ్లు.

ఈ పథకం క్రింద కల్వర్టులు, వంతెనలు, గ్రామాలకు క్రొత్త రోడ్లు, గ్రామాలకు గ్రామాలకు మధ్య రోడ్లు నిర్మించటం జరుగుతుంది. జిల్లా కలెక్టర్లు యీ పథకం క్రింద చేయవలసిన పనులను నిర్ణయించి నిర్వహిస్తారు. ఖర్చులో సగం ప్రభుత్వంవారు భరిస్తారు. మిగత సగం ఖర్చుయీ రోడ్లవల్ల ప్రయోజనం పొందే ప్రజలు భరించాలి. ఆంధ్రలో యీ పథకం క్రింద 1959—60 లో రు. 15.00 లక్షల మొత్తం ఖర్చు పెట్టటానికి ప్రతిపాదింపబడింది. ఇందులో రు. 1.185 లక్షల మొత్తం యీ జిల్లాకు ప్రత్యేకించ బడింది.

(బి) ఎయిడెడ్ వి (4 సెక్షనులు) 0.010

10. 1957—58 లో ప్రారంభించిన మాధ్యమిక పాఠశాలలు, అదనపు సెక్షన్లు.

(ఎ) ప్రభుత్వంవారివి (2 పాఠశాల) 0.160

(బి) స్థానిక సంస్థలవి (12 పాఠశాలలు, 12 సెక్షనులు) 0.160

(సి) ఎయిడెడ్ వి (1 సెక్షను) 0.030

11. 1958—59 లో ప్రారంభించబడిన మాధ్యమిక పాఠశాలలకు, అదనపు సెక్షనులకు (ప్రభుత్వంవారివి.) (ఒకపాఠశాల, ఒక సెక్షను) 0.100

12. 1957—58, 1958—59 సంవత్సరాలలో ప్రారంభించబడిన ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలకు భవనాలు, ఆటస్థలాలు 0.180

13. 1956—57 లో సెకండరీగ్రేడు ట్రైనింగు సెక్షన్లుగా మార్చబడిన హైయరు ఎలిమెంటరీ గ్రేడు ట్రైనింగు సెక్షనులు 0.005

14. 1958—59 లో కొన్ని ప్రభుత్వ ట్రైనింగ్ పాఠశాలలో నియమించబడిన డ్రాయింగు, హిందీ టీచర్లు (ఒక ఉపాధ్యాయుడు) 0.020

15. 1957-58 లో ఇనస్పెక్టరేటులలో నియమించబడిన గుమాస్తాలు, టైపిస్టులు (ఇద్దరికి) ... 0.010

16. 1958—59 లో నియమించబడిన సీనియరు డిప్యూటీ ఇన్స్పెక్టర్లు. జవానులతోసహా (11 పదవులు) ... 0.200

17.	IIIఫారం వరకు ఉచిత విద్యా పథకాన్ని అమలు పరచటానికి ఇన్స్పెక్టరేట్లలో నియమించబడిన అప్పరు డివిజను గుమాస్తాలు (ఒక గుమాస్తా)	0.010

క్రొత్త పథకాలు

18.	విద్యావంతులలో నిరుద్యోగాన్ని నివారించడానికి పథకం	1.090
19.	ప్రాథమిక పాఠశాలల్లో అదనపు ఉపాధ్యాయుల నియామకం (2రేసురు ఉపాధ్యాయులు)	0.120
20.	ప్రాథమిక పాఠశాలలను జూనియరు బేసిక్ పాఠశాలలుగా మార్చడం	
	(ఎ) స్థానిక సంస్థలవి (21 పాఠశాలలు)	0.060
	(బి) ఎయిడెడ్వి (6 పాఠశాలలు) ...	0.020
21.	గ్రామ గ్రంథాలయలు ——	0.150
22.	జిల్లాబోర్డులు ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను స్వాధీన పరచుకోవడం ——	1.240
23.	1958—59 లో ప్రారంభించబడిన మాధ్యమిక పాఠశాలలకు, అదనపు సెక్షనులకు గ్రాంట్లు	
	(ఎ) ఎయిడెడ్వి (4 పాఠశాలలు)	0.005
	(బి) స్థానికసంస్థలవి (14 పాఠశాలలు)	0.370
24.	మాధ్యమిక పాఠశాలలలో అదనపు సెక్షనులు ప్రారంభించటం (ఎయిడెడ్) 5 పాఠశాలలు—కాంపెన్సేటరీ గ్రాంటు	0.050

25. 1958—59 లో ప్రారంభించబడిన ప్రాచ్య విద్యా మాధ్యమిక పాఠశాలలకు, అదనపు సెక్షన్లకు గ్రాంట్లు

(ఎ) ఎయిడెడ్ (ఒక సెక్షను) — 0.010

26. ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలలో అదనపు సెక్షనులను ప్రారంభించటం (ఒక సెక్షను).... 0.020

27. ఏజెన్సీ ప్రాంతాల్లో మాధ్యమిక పాఠశాలలను ప్రారంభించడం లేక హైయర్ ఎలిమెంటరీ పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగా మార్చడం

(ప్రభుత్వంవారివి) (ఒక పాఠశాల) — 0.090

28. ఒమరవల్లిలోని ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలలకు భవనాలు 0.980

29. ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలలలో అంబర్ చర్ఖా పథకం (2 పాఠశాలలు.) 0.010

30. జిల్లా విద్యాశాఖాధికార్లకు జీపుల సరఫరా (3 జీపులు) 0.160

31. అదనపు జిల్లా విద్యాశాఖాధికారిని నియమించటం(ఒకరు) 0.290

32. ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలల్లో అదనపు సెక్షనులను ప్రారంభించడం (2 సెక్షనులు) 0.160

మొత్తం 10.381

సెకండరీ విద్య

సెకండరీ విద్యాభివృద్ధికోసం యీ జిల్లాకు రు. 1.493 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ డబ్బు క్రిందివిధంగా వినియోగించబడుతుంది.

వరుస సంఖ్య.	పథకం పేరు.	కేటాయించబడిన మొత్తం (రూ. లక్షలతో)
	కొనసాగుతున్న పథకాలు	
1.	1956—57 లో ప్రారంభించబడిన ఉన్నత పాఠశాలలు, అదనపు సెక్షనులు	
	(ఎ) స్థానిక సంస్థలవి (2 పాఠశాలలు 9 సెక్షనులు)	0.050
2.	1957—58లో ప్రారంభించబడిన ఉన్నత పాఠశాలలు, అదనపు సెక్షనులు	
	(ఎ) స్థానిక సంస్థలవి (8 సెక్షనులు)	0.120
	(బి) ఎయిడెడ్‌వి (1 సెక్షను)	0.010
3.	1957—58లో హైయర్ సెకండరీ పాఠశాలల స్థాయికి మార్చబడిన ఉన్నత పాఠశాలలు.	
	(ఎ) స్థానిక సంస్థలవి (ఒక పాఠశాల)	0.020
4.	ఉన్నత పాఠశాలలకు భవనాలకోసం గ్రాంట్లు	
	(ఎ) స్థానిక సంస్థలు (ఒక పాఠశాల)	0.040
	(బి) ఎయిడెడ్ వాటికి	0.020
5.	హైయర్ సెకండరీ పాఠశాలలకు భవనాలు	

	(ఎ) స్థానిక సంస్థలవి (ఒకపాఠశాల)	0.050
6.	సెకండరీపాఠశాలల్లో ఉపాధ్యాయుల జీతాలు పెంచటానికి	0.820

క్రొత్త పథకాలు

7.	1958—59లో ప్రారంభించబడిన ఉన్నత పాఠశాలలకు, అదనపు సెక్షనులకు గ్రాంట్లు	
	(ఎ) స్థానిక సంస్థలవి	0.030
	(బి) ఎయిడెడ్‌వి	0.020
8.	మాధ్యమిక పాఠశాలలను (ప్రభుత్వంవారివి) ఉన్నత పాఠశాలల స్థాయికి పెంచటం; సెకండరీ పాఠశాలలలో అదనపు సెక్షనులను ప్రారంభించటం	0.010
9.	ఉన్నత పాఠశాలలకు భవనాల క్రింద గ్రాంట్లు	
	(ఎ) స్థానిక సంస్థలవి. ...	0.050
	(బి) ఎయిడెడ్‌వి	0.100
10.	ఉన్నత పాఠశాలలకు కుర్చీలు, బల్లలు మొదలగు కొయ్య పరికరాలకు గాను గ్రాంట్లు	
	(ఎ) స్థానిక సంస్థలకు	0.100
	(బి) ఎయిడెడ్ వాటికి	0.050

11.	XI, XII తరగతుల్లో చదువుకొనే విద్యార్థులకు స్కాలరు షిప్పులు.	0.003
	మొత్తం	1.493

యూనివర్సిటీ విద్య

ఆంధ్ర ప్రాంతంలో యూనివర్సిటీ విద్యాభివృద్ధికిగాను ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలోను రు. 34.64 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడింది. ఈ సంవత్సరమునకుగాను ఆంధ్ర ప్రాంతానికి ప్రణాళికలో రు. 24.56 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.76 లక్ష క్రింద పథకాలకుగాను యీ జిల్లాకు కేటాయించ బడింది.

వరుస సంఖ్య	పథకం పేరు	కేటాయించబడిన మొత్తం (రూపాయలు లక్షలలో)
	కొనసాగుతున్న పథకాలు	
1.	ప్రభుత్వ కళాశాలల్లో ప్రి-యూనివర్శిటీ కోర్సులు (1956—57 లో ప్రారంభించబడినట్టివి.)	0.10
2.	ప్రభుత్వ ఆర్ట్సు, ట్రైనింగు కళాశాలల్లో నియమింపబడిన అదనపు సిబ్బంది	0.01
3.	శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆర్ట్సు కళాశాలకు భవనాలు	1.00
	క్రొత్త పథకాలు	
4.	ప్రభుత్వ కళాశాలల్లో మూడేళ్ల డిగ్రీ కోర్సును ప్రవేశ పెట్టటం.	0.65
	మొత్తం	1.76

ఇతర పథకాలు

క్రింద చూపిన విధంగా ఇతర పథకాలకోసం యీ జిల్లాలో రు. 0.72 లక్ష మొత్తం ఖర్చు పెట్టబడుతుంది.

వరుస సంఖ్య	పథకం పేరు	కేటాయించబడిన మొత్తం (రూపాయలు లక్షలలో)
	కొనసాగుతున్న పథకాలు	
1.	ఎన్. సి. సి., ఎ. సి. సి. ల విస్తృతికి ...	0.059
2.	స్కాటింగు, గర్ల్‌గైడింగు అభివృద్ధికి	0.02
	క్రొత్త పథకాలు	
3.	పంచాయితీలకు, ప్రయివేటువారికి, సహకార సంఘాలకు, గ్రామ సంఘాలకు, స్థానిక సంస్థలకు చెందిన గ్రంథాలయాలకు గ్రాంట్లు....	0.07
4.	ఎన్.సి.సి., యూనిట్లకు "ఏరోమాడలింగ్" మరియు "షిప్ మాడలింగ్" పరికరాలను సరఫరా చేయుటం	0.01
5.	హిందీ ప్రేమీ మండలుల గ్రంథాలయాలకు గ్రాంట్లు ...	0.010
6.	యువజన సంక్షేమ కార్యకలాపాలు	0.010
7.	ఎన్. సి. సి., ఏ.సి.సి. యూనిట్లలో పనిచేసే చౌకీదార్ల జీతాల సవరింపుకు.	0.010
	మొత్తం	0.720

వైద్యం

మంత్రసానులకు శిక్షణ

అదనంగా మంత్రసానులకు శిక్షణ యివ్వటంకోసం ఈసంవత్సరపు ప్రణాళికలో రు. 1.26 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో 18 మంది మంత్రసానులకు రు. 0.26 లక్షవ్యయంతో శ్రీకాకుళంలోని జిల్లా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో శిక్షణ యివ్వబడుతుంది.

జిల్లా కేంద్రాలలోని ఆసుపత్రుల అభివృద్ధి

రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలో రు. 13.00 లక్షల మొత్తం ఖర్చుతో అదనంగా భవనాలు నిర్మించటంద్వారాను, పరికరాలను సమకూర్చటంద్వారాను, సిబ్బందినినియమించటంద్వారాను ఆంధ్ర ప్రాంతంలోని జిల్లా ఆసుపత్రులకు అనేకమైన అభివృద్ధిపనులు చేయబడినాయి. జిల్లా ఆసుపత్రులను అభివృద్ధి పరచటంకోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 9.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.74 లక్ష మొత్తం శ్రీకాకుళంలోని జిల్లా ఆసుపత్రికి అభివృద్ధిపనుల నిమిత్తం వినియోగించ బడుతుంది.

తాలూకా కేంద్రాలలోని ఆసుపత్రులకు అభివృద్ధి పనులు.

పడకల సంఖ్యను పెంచడం, అదనంగా భవనాలను నిర్మించడంద్వారా ఆంధ్ర ప్రాంతంలోని తాలూకా ఆసుపత్రులనుఅభివృద్ధి చేయుటంకోసం రెండవ ప్రణాళికయొక్క మొదటి 3 సంవత్సరాల కాలంలో రు. 4.71 లక్షల మొత్తం ఖర్చు పెట్టబడింది. తాలూకా ఆసుపత్రుల అభివృద్ధికిగాను ఈ సంవత్సరంలో రు. 1.60 లక్షల మొత్తం ప్రణాళికలో కేటాయించబడింది. ఇందులో రు. 0.15 లక్ష యీ జిల్లాకు ప్రత్యేకించబడింది. పడకల సంఖ్యను పెంచటం మూలంగా ఈ జిల్లాలోని తాలూకా ఆసుపత్రులలో యింతకుముందు నియమించబడిన సిబ్బందిని కొనసాగించడానికి, మరికొన్ని తాలూకా ఆసుపత్రులను ఈ సంవత్సరంలో అభివృద్ధిపరచటానికిగాను పైడబ్బు వినియోగించబడుతుంది.

లోకల్ ఫండు ఆసుపత్రులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం.

ఈ పథకం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 3.95 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.24 లక్ష యీ జిల్లాకు కేటాయించ బడింది. 1958—59లలో స్వాధీనం చేసికోబడినట్టి ఇచ్ఛాపురం, బొబ్బిలి దుర్గం ఆసుపత్రుల నిర్వహణకు పై డబ్బు వినియోగించబడుతుంది.

కుటుంబ నియంత్రణ కేంద్రాలు.

దేశంలో త్వరితగతిని జనాభా పెరగటం మూలంగా దేశం యొక్క పరిమితమైన ఆదాయ మార్గాల పై అధికమైన ఒత్తిడి కలుగచేయబడుతున్నది. ఈ కారణాలవల్ల కుటుంబ నియంత్రణ, జనాభా పెరుగుదలను అరికట్టడం అవసర మయ్యింది. ఇందువల్ల 1957—59 సంవత్సరాలలో ఆంధ్ర ప్రాంతంలో 13, తెలంగాణా ప్రాంతంలో 7— మొత్తం 20 కుటుంబ నియంత్రణ కేంద్రాలు స్థాపించ బడినాయి. ఈ సంవత్సరంలో యింకా 15 కేంద్రాలను— 10 ఆంధ్రలోను, 5 తెలంగాణాలోను— ప్రారంభించటానికి, ఇంతకుముందు ప్రారంభించిన వాటిని కొనసాగించ టానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు 1959—60 ప్రణాళికలో రు. 0.66లక్ష కేటాయించబడింది. ఇందులో రు.0.03 లక్ష ఈ జిల్లాలో వినియోగించబడుతుంది. శ్రీకాకుళంలో ఉన్న జిల్లా ఆసుపత్రిలో ఒకకుటుంబ నియంత్రణ కేంద్రం స్థాపించబడుతుంది.

క్షయ చికిత్సా కేంద్రాలు

రెండవ ప్రణాళిక యొక్క మొదటి 3 సంవత్సరాల కాలంలోను ఆంధ్ర ప్రాంతంలో 10 క్షయ చికిత్సా కేంద్రాలు నెలకొల్పబడినాయి. ఈ సంవత్సరంలో యింకా 4 కేంద్రాలను ఏర్పాటు చేయటానికి, ఇంతకుముందు ప్రారంభించిన వాటిని కొనసాగించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను 1959—60 ప్రణాళికలో రు. 3.00 లక్షల మొత్తం కేటాయించబడింది ఇందులో రు. 0.20లక్ష మొత్తం1958—59లో శ్రీకాకుళంలోని హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో ఏర్పాటుచేయబడిన క్షయ చికిత్సా కేంద్రాన్ని కొనసాగించుటకుగాను ప్రత్యేకించబడింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

ఈ పథకంక్రింద, గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చటంకోసం బ్లాకు ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. ఈ సంవత్సరపు ప్రణాళికలో యీ పథకంక్రింద రు. 15.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.50 లక్ష మొత్తం యీ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ జిల్లాలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయటానికి, ఇంతకుముందు ఏర్పాటు చేయబడిన కేంద్రాలను కొనసాగించటానికి పై డబ్బు వినియోగించబడుతుంది

కుష్ఠరోగ నివారణ

1957—58, 1958—59 సంవత్సరాలలో ప్రారంభించబడిన 4 కుష్ఠు వ్యాధి నివారణ సహాయక కేంద్రాలను కొనసాగించటానికి, క్రొత్తగా మరో 2 కేంద్రాలను ప్రారంభించటానికిగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 2.55 లక్షల మొత్తం కేటాయించబడింది, ఇందులో రు. 0.50 లక్ష శ్రీకాకుళంలో ఒక కుష్ఠు వ్యాధి నివారణ కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకుగాను ప్రత్యేకించబడింది.

ప్రజారోగ్యం

దాయీలకు శిక్షణ

గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లలోనే కాన్పులు జరిగే పద్ధతిని మెరుగుపరచడానికిగాను 1956—57 సంవత్సరంలో యీ శిక్షణ పథకం ప్రారంభించబడింది. నాటు మంత్రసానులు పురుళ్లు పోయడంలో ఉత్తమ పద్ధతుల నవలంబించి తమవృత్తిని నిర్వహించడానికిగాను యీపథకం క్రింద శిక్షణ యివ్వబడుతుంది. రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాలలో 1.329 మంది ఈ పథకంక్రింద శిక్షణకోసం చేర్చుకోబడ్డారు. ఈ సంవత్సరంలో ఆ పథకం కొనసాగింపబడడమే కాకుండా మరొక 720 మంది అభ్యర్థులు చేర్చుకోబడతారు. అందుకోసం రు. 0.81 లక్ష మొత్తం రాజ్య ప్రణాళికలో

-కేటాయించబడింది. 60 మంది దాయీలకు శిక్షణ నిచ్చేటందుకు ఆ మొత్తంలో 5,500 రూపాయలు ఈ జిల్లాలో వినియోగించ బడితాయి.

మలేరియా బ్యూరో విస్తరణ

మొదటి ప్రణాళికా కాలంలో స్థాపించబడిన 2 మలేరియా నివారణ యూనిట్లు 1955—57లో కొనసాగించ బడినాయి. 1957—58 లో మరో 4 యూనిట్లు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ 4 యూనిట్లు 1958—59 లో కొనసాగించ బడ్డాయి. ఈ వ్యాధిరాకుండా 40 లక్షల మందికి రక్షణ చేకూర్చ టానికి ఈ యూనిట్లు ఉపకరించాయి. నేషనల్ మలేరియా నివారణ కార్య క్రమం మలేరియా నిర్మూలనా కార్యక్రమంగా 1—4—1958 నుండి మూర్చ బడింది. అదనంగా స్ప్రేయింగు పరికరాలు, డి.డి.టి. ని సరఫరా చేయడం ద్వారా మలేరియా సోకని ప్రాంతాలతోసహా రాజ్యం అంతటా మందు చల్లడం తీవ్రం చేయబడుతుంది. 17 సబ్ యూనిట్లతో ప్రస్తుతం ఉన్న 4 యూనిట్లను కొనసాగించడానికి, 16 హైపో-ఎండమిక్ యూనిట్లను తెరవడానికి, ప్రజారోగ్య శాఖ రీజనల్ అసిస్టెంటు డైరక్టర్ల కార్యాలయాలను మూడింటిని నెలకొల్ప డానికి 1959—60 ప్రణాళికలో రాజ్య ప్రభుత్వం వాటాక్రింద రూ. 22.29 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రూ. 2.71 లక్షల మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. ప్రస్తుతం ఉన్న సబ్‌యూనిట్లను కొనసాగించ డానికి, 2 హైపో ఎండమిక్ యూనిట్లను ప్రారంభించడానికి ఈ మొత్తం వినియోగించ బడుతుంది.

ఆరోగ్య ప్రచారం

ప్రజలకు ఆరోగ్యవిషయాలను తెలియ చెప్పేటందుకు 1957—58 లో ప్రజారోగ్యశాఖ డైరక్టరు కార్యాలయంలో ఒక కేంద్ర ఆరోగ్య ప్రచార సంస్థ స్థాపించబడింది. రెండు వ్యాన్లు కొనబడ్డాయి. ఇంతకుముందుకొన్న 11 జీపులను, అంటువ్యాధుల నివారణగురించి ప్రచారంచేయడానికి ఉపకరించే రెండు వ్యానులను నిర్వహించడం జరిగింది. 1958—59 లో ఈ పథకాన్ని కొనసాగించడానికి న్యూఢిల్లీలోని వర్కింగు గ్రూపు సమ్మతించలేదు. అయి

నప్పటికి జిల్లాలలో ప్రస్తుతం ఉన్న 11 జీపులను, 4 వ్యానులను నిర్వహించడానికి, హైదరాబాదులోని కేంద్ర ఆరోగ్య ప్రచారసంస్థను కొనసాగించడానికి, 8 క్రొత్త వ్యానులను కొనడానికిగాను 1959—60 లో రూ. 4.15 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో 0.12 లక్ష యీ జిల్లాలో ఉన్న ఒక జీపు, ఒక వ్యాను నిర్వహణకోసం ప్రత్యేకించబడింది.

గ్రామీణ, పట్టణ నీటి సరఫరా

పట్టణ నీటిసరఫరా, మురుగు పారుదల పథకాలు

స్థానికసంస్థలకు సంబంధించిన పట్టణ నీటిసరఫరా, మురుగుపారుదల పథకాలకోసం భారత ప్రభుత్వంవారు రు. 102.446 లక్షల మొత్తాన్ని (రు. *82.446 లక్షల మొత్తం కేంద్రప్రణాళికక్రింద, రు. 20.00 లక్షల మొత్తం రాజ్యప్రణాళికక్రింద) ఋణ సహాయంగా యిస్తారని ఆశించబడుతున్నది. ఇందులో రు. 41.270 లక్షల మొత్తం కార్పొరేషను పథకాలకుగాను ప్రత్యేకించబడింది. మిగత మొత్తంలో రు. 5.353 లక్షల మొత్తం క్రిందిపథకాలకుగాను యీ జిల్లాలో వినియోగించబడుతుంది.

పథకం పేరు		కేటాయించబడిన మొత్తం (రూ. లక్షలలో)
1. సాలూరు నీటి సరఫరా పథకం	....	1.350
2. పార్వతీపురం నీటి సరఫరా అభివృద్ధి పనులు....		4.000
	మొత్తం	5.350

---

*ఇందులో రు. 5.446 లక్షల మొత్తం యీ పథకానికిగాను గత సంవత్సరం కేటాయించబడిన మొత్తంలో ఖర్చు పెట్టబడకుండా మిగిలిపోయినట్టిది.

గ్రామ ప్రాంతాలకు నీటి సరఫరా, పారిశుధ్య సౌకర్యాలకోసం జాతీయ పథకం

గ్రామీణ ప్రజలకు మంచినీటి, పారిశుధ్య సౌకర్యాలను కలుగచేయడమే ఈ పథకం ఉద్దేశం. ఆంధ్ర ప్రాంతానికి ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 16.34 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయుటంకోసం పై కేటాయింపులో రు. 3.86 లక్షల మొత్తం శ్రీకాకుళం యూనిట్టుకు కేటాయించబడింది. ఈ యూనిట్టు 958—59లో ప్రారంభించ బడింది.

గృహ నిర్మాణం

పట్టణాలలో గృహ వసతి

సహకార సంఘాలు

పట్టణ గృహ నిర్మాణ సహకార సంఘాల సభ్యులకు ఇండ్లను నిర్మించు కోవడానికి దీర్ఘకాలిక ఋణాల నివ్వడంద్వారా పట్టణ ప్రాంతాలలోని ఇండ్ల కొరతను తీర్చడానికి ఉద్దేశించ బడింది. ఈ సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతంలో క్రొత్తగా 340 ఇండ్లను నిర్మించు కోవడానికి ఋణాల క్రింద ఇచ్చేటందుకు రు. 20.00 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.60 లక్ష మొత్తం యీ జిల్లాలో 10 ఇళ్ళ నిర్మాణానికిగాను ప్రత్యేకించ బడింది.

కార్మికులు - కార్మిక సంక్షేమం

ఉద్యోగ సాధక కేంద్రం స్థాపన

శ్రీకాకుళంలో జిల్లా ఉద్యోగ సాధక కేంద్ర మొకటి 1956—57 లో స్థాపించబడింది. దీనితో ఆంధ్ర ప్రాంతమంతటినీ ఉద్యోగ సాధక వ్యవస్థల యొక్క కార్యక్రమం క్రిందకు తీసుక రావడంజరిగింది. ఆంధ్రలోని ప్రతి జిల్లాకు ఒక్కొక్క ఉద్యోగ సాధక కేంద్రం ఏర్పడింది. రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల్లో పై ఉద్యోగ సాధక కేంద్రం కొనసాగింపుకు రు. 0.27 లక్ష ఖర్చుపెట్టబడింది. రు. 0.10 లక్ష వ్యయంతో యీ కేంద్రాన్ని 1959—60 లో కూడ కొనసాగించడానికి ప్రతిపాదింపబడింది.

ఈ కేంద్రం కొనసాగింపుకుగాను రాజ్యప్రభుత్వం భరించాల్సిన 40 వంతుల ఖర్చు క్రింద రు. 0.04 లక్ష 1959—60 ప్రణాళికలో కేటాయించబడింది.

ఉద్యోగ సమాచార సేకరణ

ఈ పథకం యొక్క లక్ష్యాలేవంటే:

1. ఏ రకం ఉద్యోగులు కొరతగా ఉన్నారన్నవిషయాన్ని ఎంప్లాయిమెంటు అధికారులు ఖచ్చితంగా నిర్ణయించడం కోసం ఇంకా ఎక్కువ వివరాలను వారికిఅంద చేయడం.

2. విద్యాభ్యాసం పూర్తిచేసిన వారికి, ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి ఉద్యోగాల విషయంలోను, ఉద్యోగ అవకాశాల విషయంలోను సలహానిచ్చేటందుకు సమాచారాన్ని లభ్యం చేయడం.

3. ఉద్యోగ సాధక కేంద్రం యొక్క పరిధిలో ఉండే ప్రాంతంలో గాని, నిర్ణీత ఎంప్లాయిమెంటు మార్కెట్లుగా పరిగణింప బడే ఇతర ప్రాంతాలలో గాని ఉద్యోగ నియమావకాశాలలో వచ్చే మార్పులు గమనించడానికి తగిన విధానాన్ని రూపొందించడం.

4. ప్రతి పరిశ్రమ, వృత్తులలో ఉండే ఉద్యోగ, నిరుద్యోగాల పోకడలను ముందుగా సూచించడం.

ఈ పథకం, 1957-58లో 5 ప్రధాన ఉద్యోగ సాధక కేంద్రాల్లో అమలు పరచబడింది ఆ కేంద్రాలేవంటే హైదరాబాదు, వరంగల్లు, విశాఖపట్టణం, విజయవాడ, కర్నూలు. వీటి కేంద్రయూనిట్టు హైదరాబాదులో ఉన్న నేషనల్ ఎంప్లాయిమెంటు సర్వీసు డైరెక్టరేటులో ఏర్పాటు చేయబడింది. 1958-59లో ఈ పథకం, కాకినాడ, గుంటూరు, నిజమాబాదులలోని జిల్లా ఉద్యోగ సాధక కేంద్రాలకు విస్తరింప చేయబడింది. 1959-60లో విశాఖపట్టణం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, వరంగల్లులలోని ప్రైవేటు రంగాన్ని పరిశీలించడానికి తలపెట్టబడింది. ఇందుకోసం, పైన తెలుప బడిన ఎక్స్ఛేంజిలలో అదనపు సిబ్బందిని నియమించడం, డైరెక్టరేటులోని సెంట్రల్ యూనిట్టును ఒక సీనియరు అధికారి ఆజ్ఞాయిషి క్రింద ఉంచడంద్వారా సెంట్రల్ యూనిట్టును

ప్రతిష్ఠం చేయటం జరుగుతుంది. మిగిలిన అన్ని కేంద్రాలలోకూడ సిబ్బందిని పెంచడానికి ఉద్దేశింప బడింది. ఈ కేంద్రాలన్నిటిలోను ఒక్కొక్క గుమస్తాను అదనంగా నియమిస్తారు. ఈ పథకానికి అయ్యేఖర్చులో కేంద్ర ప్రభుత్వం వారు భరించే రు. 0.47 లక్షకు తోడుగా రాజ్య ప్రభుత్వ వాటా క్రింద 1959—60 ప్రణాళికలో రు. 0.31 లక్ష మొత్తం కేటాయించ బడింది. మొత్తం రు. 0.78 లక్షలోను రు. 0.012 లక్ష మొత్తం ఈ జిల్లాలోని కార్యక్రమం క్రింద వినియోగించ బడుతుంది.

వెనుకబడినతరగతులు, షెడ్యూల్డుకులాలసంక్షేమం.

షెడ్యూల్డు కులాలు-షెడ్యూల్డు కులాల విద్యార్థులకు స్కాలరుషిప్పులు

ఈ పథకంక్రింద హరిజన విద్యార్థులకు ఇతర అర్హమైన కులాల విద్యార్థులకు అన్ని తరగతులలోను స్కాలరు షిప్పులు మంజూరు చేయబడుతున్నాయి. తల్లి దండ్రుల ఆదాయం ఉన్నత పాఠశాల విద్యార్థుల విషయంలో రు. 1,500లకు, కళాశాల విద్యార్థుల విషయంలో రు. 1,800లకు మించకుండా ఉంటే రుసుం చెల్లించనవసరంలేకుండా మాఫీ చేయబడుతుంది. 1959—60 లో ఇదివరకు మంజూరుచేసిన స్కాలరుషిప్పులను కొనసాగించడమే కాకుండా సుమారు 1,600 అదనపు స్కాలరు షిప్పులను మంజూరుచేయడానికిగాను రు. 4.90 లక్షల మొత్తం కేటాయించబడింది. స్కాలరుషిప్పులు ఈ జిల్లాలోని అర్హులైన విద్యార్థులకుకూడా ఇవ్వబడతాయి.

షెడ్యూల్డు కులాలవారికి సబ్సిడైజుడు హాస్టళ్ళు

ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వ సహాయంతో నడుపబడే హాస్టళ్లు 438 ఉన్నాయి. విద్యా సంవత్సరానికి విద్యార్థికి రు. 150 చొప్పున బోర్డింగు గ్రాంట్లు వెనుకబడిన తరగతుల, హరిజనుల విద్యార్థులకు ఏటా ఇవ్వబడుతున్నాయి. ఈ సంవత్సరపు ప్రణాళికలో 670 అదనపు బోర్డింగు గ్రాంట్లు మంజూరు చేయ్యడానికి రు. 1.00 లక్ష మొత్తం కేటాయించ బడింది. బోర్డింగు గ్రాంట్లు ఈ జిల్లాలోని హాస్టళ్లకు కూడ ఇవ్వబడతాయి.

షెడ్యూల్డు కులాలవారికి ప్రభుత్వ హాస్టళ్లు.

ఈ జిల్లాలోని మందస, పార్వతీపురం, బారువలలో ఉన్న హాస్టళ్ళు 1959-60లో రు. 0.180 లక్ష వ్యయంతో నిర్వహించ బడతాయి.

పాఠశాలలు, హాస్టళ్ళ భవనాల నిర్మాణం, మరమ్మతులు.

ఆంధ్ర ప్రాంతంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ శాఖ అజ్మాయిషీ క్రిందగల సబ్సిడీ పొందే హాస్టళ్లు అద్దె భవనాలలో నెలకొల్ప బడ్డాయి. అందువల్ల హరిజనుల సౌకర్యార్థం నడపబడే సాంఘిక సంక్షేమ పాఠశాలలకు సబ్సిడీపొందే హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మించడానికి తలపెట్ట బడింది. 1959-60లో 25 పాఠశాలభవనాల నిర్మాణం కోసం రు. 1.00 లక్ష మొత్తం కేటాయించబడింది. అందులో ఒక భవనం రు. 0.06 లక్షవ్యయంతో ఈ జిల్లాలోనిర్మించ బడతాయి.

పారిశుధ్య సౌకర్యాల ఏర్పాటు

హరిజనవాడలు సామాన్యంగా అపరిశుభ్రంగా ఉంటాయి. ఈ వాడలను ఆరోగ్యకరంగా చేయటానికి బాటలు, మరుగుదొడ్లు, స్నానపుగదులు, మంచినీటి బావులు మొదలయినవాటిని ఏర్పాటుచేయటం అవసరం. ఇందుకుగాను ఆంధ్ర ప్రాంతంలో 217 మంచినీటి బావులను త్రవ్వటానికి 1959-60లో రు. 4.37 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో 17 బావులు యీ జిల్లాలో రు. 0.34 లక్ష వ్యయంతో త్రవ్వబడతాయి.

ఇళ్ల స్థలాల సేకరణ

ఈ పథకంక్రింద ఇళ్ల స్థలాలను సేకరించి వాటినిఉచితంగా హరిజనులకు యివ్వటంకోసం 1959—60 సంవత్సరానికి రు. 8.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0. 65 లక్ష యీ జిల్లాకు ప్రత్యేకించబడింది.

ప్రచారం

అస్పృశ్యతను నిర్మూలించటంకోసం దానివల్ల కలిగే అనర్థకాలను గురించి ప్రచారం చేయడానికి, వీటికి సంబంధించి వ్రాయబడిన ఉత్తమమయిన

నాటకాలకు, యక్షగానాలకు బహుమతుల నివ్వటానికి, పత్రికలకు సబ్సిడీలు ఇవ్వటానికి, పోస్టర్లు, కరపత్రాలను ముద్రించటానికి, హరిజన దినోత్సవాలు వర్ణాంతర భోజనాలు ఏర్పాటు చేయటానికిగాను 1959—60 ప్రణాళికలో రు. 0.40 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో యీ పథకాన్ని అమలు పరచటంకోసం రు. 0.035 లక్ష ప్రత్యేకించబడింది.

స్వచ్ఛంద సంస్థలకు సహాయం

హరిజన సేవక సంఘము, భారత సేవక సమాజము, గిల్డ్ ఆఫ్ సర్వీసు రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్బులు మొదలయిన అనేక స్వచ్ఛంద సంస్థలు హరిజనోద్ధరణకు పాటు పడుతున్నాయి. ఈ సంస్థలకు తగు ప్రోత్సాహం యిచ్చేటందుకు ఆర్థిక సహాయం చేయబడుతుంది. ఇందుకుగాను 1959—60 ప్రణాళికలో రు. 0.60 లక్ష కేటాయించబడింది. ఈ జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలుకూడ యీ సహాయాన్ని పొందవచ్చు.

గృహనిర్మాణ పథకం

హరిజనులు ఎంత బీదవారంటే వారికి యిళ్ల స్థలాలను ఉచితంగా యిచ్చినప్పటికీ యిళ్లు స్వంతంగా కట్టుకోలేని స్థితిలో వారున్నారు. ఇందువల్ల హరిజనులు యిళ్లు కట్టుకొనేటందుకు వారికి సబ్సిడీలను, ఋణాలను యివ్వటానికి ప్రతిపాదింపబడింది. ఒక్కొక్క యింటికి రు. 750లు ధన సహాయం చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందులో రు. 250 లు సబ్సిడీగాను, రు. 500 లు ఋణంగాను ఇవ్వటం జరుగుతుంది. అయితే యీ సౌకర్యం పొందే ప్రతివ్యక్తీ కొంత లేబరుని, సామాగ్రిని సమకూర్చుకొనవలసి ఉంటుంది. వాటివిలువ పై మొత్తంలో చేరదు. హరిజనులతోకలిసి నివసించేటందుకు యితర కులాలవారిని ప్రోత్సహించేనిమిత్తం, నిర్మించటానికి తలపెట్టిన ఇండ్లలో నూటికి 10 యిళ్లు వెనుకబడిన తరగతులవారికి ప్రత్యేకించబడుతున్నాయి. ఈ జిల్లాలో 54 యిళ్లను నిర్మించటంకోసం 1959—60 సంవత్సరానికి ప్రణాళికలో రు. 0.48 లక్ష కేటాయించబడింది.

వెనుకబడిన తరగతులు

వెనుకబడినతరగతుల విద్యార్థులకు స్కాలరుషిప్పులు

వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలరుషిప్పులు యివ్వటంకోసం రాజ్యప్రభుత్వంవారు ఏటా రు. 4.00 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలోని వివిధ పాఠశాలల్లోను, కళాశాలల్లోను చదువుకొంటున్న వెనుకబడిన తరగతుల విద్యార్థులకు అదనంగా యింకా 920 స్కాలరుషిప్పులు యివ్వటంకోసం ఈ సంవత్సరానికి రు. 2.74 లక్షల మొత్తం కేటాయించబడింది ఈ జిల్లాలోని వెనుకబడినతరగతుల విద్యార్థులకుకూడ యీ స్కాలరుషిప్పులు లభ్యమవుతాయి

వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు బోర్డింగు గ్రాంటులు

ఉన్నత పాఠశాలల్లోను, కళాశాలల్లోను చదువుకొంటున్న వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు సబ్సిడైజుడు హాస్టళ్లలో బోర్డింగు గ్రాంట్లు యివ్వబడుతున్నాయి. ఒక్కొక్క విద్యార్థికి విద్యా సంవత్సరానికి రు. 150 లు చొప్పున యీ బోర్డింగు గ్రాంటులు యివ్వబడతాయి. అదనంగా 445 బోర్డింగు గ్రాంటులు మంజూరు చేయటంకోసం 1959—60 సంవత్సరానికి ప్రణాళికలో రు. 0.67 లక్ష కేటాయించబడింది. ఈ జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకుకూడ యీ బోర్డింగు గ్రాంటులు లభ్యమవుతాయి.

వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలకు మధ్యాహ్న భోజనం

సాంఘిక సంక్షేమ శాఖవారిచే నిర్వహింపబడుతున్న పాఠశాలలలో వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలు చేరటాన్ని ప్రోత్సహించేటందుకు, తద్వారా అస్పృశ్యతా నివారణకు దోహదం చేసేటందుకుగాను రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించబడినానాటినుండి సాంఘిక సంక్షేమశాఖ పాఠశాలల్లో చదువుకొంటున్న వెనుకబడిన తరగతుల పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయబడింది. ఈ పథకంకోసం 1959—60 లో రు. 0.50

లక్ష ఖర్చు పెట్టటానికి ప్రతిపాదింపబడింది. ఈ జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలకుకూడ యిందుమూలంగా లాభం చేకూరుతుంది.

విముక్త జాతులు

విద్య

విముక్త జాతులకు చెందిన పిల్లల తలిదండ్రులు తమ పిల్లల విద్యకు కావలసిన సదుపాయాలను కలుగచేసే స్థితిలో లేనందువల్ల యీ పిల్లలు పాఠశాలలకు హాజరు కారు. ఇందువల్లయీ పిల్లలకు పుస్తకాలు, పలకలు మొదలగునవి సరఫరా చేయటానికి, స్కాలరు షిప్పులు మంజూరుచేయడానికి, యింతేకాక చిత్తూరు జిల్లాలో విముక్త జాతులవారికోసం నిర్మించబడిన కాలనీలలో ఏర్పాటు చేయబడిన రెండు పార్కులను, రెండు రేడియో సెట్లను నిర్వహించటానికిగాను 1959—60 ప్రణాళికలో రు. 0.09 లక్ష కేటాయించబడింది. ఈ జిల్లాలోని విముక్తజాతులకు చెందిన పిల్లలకుకూడ యీ పథకం క్రింద లాభం చేకూరుతుంది.

గృహ నిర్మాణం

విముక్తజాతులవారు తమ నివాస గృహాలను నిర్మించుకోవటానికి యీ పథకంక్రింద సహాయం చేయబడుతుంది. వారు తమ పాకలను క్రొత్తగా నిర్మించుకోదలచినట్లయితే రు. 100 లు విలువచేసే నిర్మాణ సామగ్రి సరఫరా చేయబడుతుంది. ప్రస్తుతమున్న యిళ్లనే వారు మరమ్మతు చేసికోదలచి నట్లయితే ప్రతి కుటుంబానికి రు. 30 లు నగదు రూపంలో చెల్లించబడుతుంది. ఈ సంవత్సరంలో యీ జిల్లాలో 40 క్రొత్త యిళ్ల నిర్మాణానికి, 40 పాత యిళ్ల మరమ్మతుకుగాను రు. 0.052 లక్ష కేటాయించబడింది.

కుటీర పరిశ్రమలు

విముక్తజాతులవారు తమ వృత్తులను కొనసాగించుకోవటంకోసం యీ పథకంక్రింద వారికి సహాయం చేయబడుతుంది. పరికరాలు, పనిముట్లు, ముడిపదార్థాల రూపంలో ప్రతివ్యక్తికి రు. 50ల వరకు యీ సహాయం చేయబడుతుంది. ఇందుకు గాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.15 లక్ష

కేటాయించబడింది. ఇందులో రు. 750/-లు యీ జిల్లాకు ప్రత్యేకించబడి నాయి. ఇందుమూలంగా 15 మందికి లాభం చేకూరుతుంది.

వైద్య సహాయం

ఈ పథకం క్రింద, విముక్త జాతులకు చెందిన వ్యాధిగ్రస్తులయినట్టి అర్హులైన 50మంది వ్యక్తులకు "డిస్క్రిషనరీ" గ్రాంటులు యివ్వబడతాయి. పై వ్యక్తులు తమకు కావలసిన మందులనుకొనుక్కోవటానికి, యితర ఖర్చులకుగాను ఒక్కొక్కరికి రు. 40/-లు చొప్పున యీ గ్రాంటు యివ్వబడుతుంది. ఇందుకుగాను 1959—60 ప్రణాళికలో రు. 0.02 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 80 లు యీజిల్లాకు ప్రత్యేకించబడినాయి. ఈ జిల్లాలో విముక్త జాతులకుచెందిన ఇద్దరికి "డిస్క్రిషనరీ" గ్రాంటులు యివ్వటంకోసం యీ డబ్బు వినియోగించబడుతుంది.

షెడ్యూల్డు తెగల సంక్షేమం

పాఠశాలల్లో చదువుకొంటున్న ట్రయిబలు పిల్లలకు పుస్తకాలు, పలకల సరఫరా

ట్రయిబలు ప్రజలు తమపిల్లలను విద్యావంతులుగా చేసేటందుకు ప్రోత్సహించే నిమిత్తం ప్రాథమిక, హైయర్ ఎలిమెంటరీ పాఠశాలల్లో చదువుకొంటున్న ట్రయిబలు పిల్లలకు పుస్తకాలను, పలకలను సరఫరా చేయటానికి సంబంధించిన పథకాన్ని 1959—60లో రు. 0.2434 లక్షవ్యయంతో కొనసాగించటానికి ప్రతిపాదింపబడింది. ఈ పథకంవల్ల 4,057 మందిపిల్లలు లాభం పొందగలరని ఆశించబడుతున్నది.

ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలలను కొనసాగించటం; క్రొత్త ప్రాథమిక పాఠశాలలను స్థాపించటం

ట్రయిబలు పిల్లల సౌకర్యార్థం యీజిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో యింతకుముందు స్థాపించిన 6 ప్రాథమిక పాఠశాలలను కొనసాగించటానికి,

3 ప్రాథమిక పాఠశాలలను క్రొత్తగా స్థాపించటానికిగాను 1959-60 ప్రణాళికలో రు. 0.17204 లక్ష కేటాయించబడింది.

ఏజెన్సీ ప్రాంతాలలో పాఠశాలలకు, హాస్టళ్ళకు పక్కా-భవనాల నిర్మాణం

ఏజెన్సీ ప్రాంతాల్లోని పాఠశాలలకు పక్కా భవనాలు లేనందువల్ల యీ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో 4 పక్కా-భవనాలు 1959-60లో నిర్మించటానికి ప్రతిపాదించబడింది. ఇందుకు రు. 0.36 లక్ష యీసంవత్సరపు ప్రణాళికలో కేటాయించబడింది.

గుమ్మలక్ష్మీపురంలో మాధ్యమిక పాఠశాలను కొనసాగించటం

శ్రీకాకుళం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురంలో ప్రభుత్వమాధ్యమిక పాఠశాలను యీ సంవత్సరంలో కొనసాగించే నిమిత్తం రు. 0.05 లక్ష కేటాయించబడింది.

గుమ్మలక్ష్మీపురం, దుమ్ముగూడెంలలో ఉన్న మాధ్యమిక పాఠశాలలను ఉన్నతపాఠశాలల స్థాయికి పెంచటం

శ్రీకాకుళం జిల్లా గుమ్మలక్ష్మీపురంలోను, తూర్పుగోదావరిజిల్లా దుమ్ముగూడెంలోను ఉన్న మాధ్యమిక పాఠశాలలను ఉన్నతపాఠశాలల స్థాయికి మార్చటంకోసం రు. 0.05 లక్ష కేటాయించబడింది.

వ్యవసాయం

ప్రదర్శన క్షేత్రాలను ప్రారంభించటం

ట్రయిబలు ప్రజలకు మేలురకం వ్యవసాయ విధానాలలో శిక్షణయిచ్చేటందుకు 1957-58లో పైలట్ ప్రదర్శనక్షేత్ర మొకటి యీజిల్లాలోని సీతంపేటలో ఏర్పాటు చేయబడింది. రు. 0.107 లక్ష వ్యయంతోయిది 1959-60లో కొనసాగించబడుతుంది. మేలురకం విత్తనాలు, అంట్లు, పండ్లమొక్కలు మొద.

లైనవి గిరిజనులకు పంపకం చేసేనిమిత్తం యీక్షేత్రంలో ఉత్పత్తి చేయబడతాయి.

శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట, గుమ్మలక్ష్మీపురాలలో వ్యవసాయ సౌకర్యాలను అభివృద్ధి చేయటం

ఈ పథకం క్రింద ట్రయిబలు తెగల వ్యవసాయదారులకు మేలురకం విత్తనాలు ఎరువులు వాటి అసలుధరలో సగం వెలకు అమ్మబడతాయి. (ఇలా ఒక్కొక్క ట్రయిబలు కుటుంబానికి సరఫరా చేయబడే విత్తనాలు, ఎరువుల ఖరీదు రు. 750/—లకు మించదు) ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 0.20 లక్ష కేటాయించబడింది.

ఏజెన్సీ ప్రాంతాలలో ప్రదర్శన యూనిట్లను ఏర్పాటుచేయటం

మేలురకం వ్యవసాయ పద్ధతుల్లో ట్రయిబలు ప్రజలకు శిక్షణ యివ్వటం కోసం ఆంధ్రలోని ఏజెన్సీ జిలాల్లో 1958-59 నుంచి మొదలు పెట్టి 8 ప్రదర్శన యూనిట్లను పారంభించటానికి ప్రతిపాదింపబడింది. అదేప్రకారం 1958-59లో విశాఖపట్టణం జిల్లాలోని చింతపల్లిలో ఒకప్రదర్శన యూనిట్టు ఏర్పాటు చేయబడింది. 1959-60 ప్రణాళికలో రు. 1.55 లక్షల మొత్తం ఆంధ్రలో 7 ప్రదర్శన యూనిట్లను ఏర్పాటు చేయటానికి, యింతకుముందు ప్రారంభించిన క్షేత్రాన్ని కొనసాగించుటకుగాను కేటాయించబడింది. ఇందులో రు 0.197 లక్షమొత్తం తోనంలో ఒకప్రదర్శన యూనిట్టును ఏర్పాటు చేయటానికిగాను యీజిల్లాకుకేటాయించబడింది.

కుటీరపరిశ్రమలు

శ్రీకాకుళం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో తోళ్ళు పదునుచేయటానికి సంబంధించిన ప్రదర్శనయూనిట్టు

ఈ పథకంక్రింద, తోళ్ళను పదును చేయటం, పాదరక్షలను తయారుచేయటానికి సంబంధించిన మేలురకం పద్ధతుల్ని గురించి ట్రయిబలు ప్రజలకు

శిక్షణ యివ్వటంకోసం ఏజెన్సీ ప్రాంతాల్లో తోళ్ళ పదును చేయటానికి సంబంధించిన ప్రదర్శన యూనిట్టునొకదాన్ని స్థాపించటానికి ప్రతిపాదింపబడింది ఆదే ప్రకారం తోళ్ళపదును ప్రదర్శన యూనిట్టొకటి శ్రీకాకుళం జిల్లాలోని తెవ్వాడ్డిలో స్థాపించబడింది. 1957-59 సంవత్సరాల కాలంలో 26 మందిట్రయిబలు ప్రజలకు యిక్కడ శిక్షణ యివ్వబడింది. ఇంకా 12 మందిట్రయిబలు అభ్యర్థులకు యీసంవత్సరం రు. 0.054 లక్షవ్యయంతో శిక్షణ యివ్వటానికి ప్రతిపాదింపబడింది.

పశుగణాభివృద్ధి

సంచార పశువైద్యదళాలు, పశువైద్యశాలలు స్థాపించటం

ఏజెన్సీ ప్రదేశాల్లోని పశువులకు వైద్యసహాయం చేయుడానికి, వాటికి వ్యాధులుతగలకుండా నివారణచర్యలు తీసికొనేటందుకుగాను 1957-58 లో యీ జిల్లాలో ఒకసంచార వైద్యదళం, ఒకపశువైద్యశాల స్థాపించబడినాయి. అవసరమయిన సిబ్బందిని నియమించబడింది. కావలసిన మందులు, కుర్చీలు, బల్లలు మొదలయిన కొయ్యసామాను సమకూర్చబడింది. ఈ సిబ్బంది కొనసాగింపుకు, మందులు మొదలయినవాటిని సరఫర చేయుటకుగాను యీ సంవత్సరం రు. 0.0875 లక్ష కేటాయించబడింది.

పశుప్రథమ చికిత్సాకేంద్రాలు స్థాపించటం

ఈ జిల్లాలో పశుప్రథమ చికిత్సా కేంద్రాన్నొకదాన్ని స్థాపించటంకోసం 1959-60 ప్రణాళికలో రు. 0.02 లక్ష కేటాయించబడింది.

పశువులపంపకం

ఆంధ్ర ప్రాంతంలోని ఏజెన్సీ ప్రదేశాల్లో పచ్చికబయళ్ళు కావలసినన్ని ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో పెంచేటందుకు పశువులను సరఫరాచేయటానికి సంబంధించిన పథకం మొదటిప్రణాళిక కాలంలో అమలునందుండినది. ఈ ప్రాంతాల్లో పశుగణాభివృద్ధిని కొనసాగించే నిమిత్తం ఒకఆబోతును, ఒక

ఆవును, 10 గొర్రెలను, 50 కోళ్ళు యీ జిల్లాలో పంపకం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు 1959-60 ప్రణాళికలో రు. 0.0382 లక్ష కేటాయించబడింది.

శ్రీకాకుళం జిల్లాలో "హ్యాచరీ", కోళ్ళపెంపకం యూనిట్టులను స్థాపించటం

ఏజెన్సీప్రాంతాల్లో కోళ్ళపెంపకాన్ని పోత్సహించే నిమిత్తం శ్రీకాకుళం జిల్లాలో ఒక "హ్యాచరీ" ని స్థాపించేటందుకు, 1958-59 లో స్థాపించబడిన కోళ్ళ పెంపకం యూనిట్టును కొనసాగించేటందుకుగాను 1959-60 సంవత్సరానికి రు. 0.02 లక్ష కేటాయించబడింది.

రవాణాసౌకర్యాలు (రోడ్లు)

ఏజెన్సీ ప్రాంతాల్లో రవాణాసౌకర్యాలను అభివృద్ధి చేసేనిమిత్తం క్రింది పనులనిర్వహణకుగాను 1959-60 ప్రణాళికలో రు. 0.50 లక్ష కేటాయించబడింది.

వరుససంఖ్య	పనిపేరు	1959-60 లో కేటాయించబడినమొత్తం (రూపాయలు, లక్షలో)
1.	కురుపంనుండి ములగేడుకు రోడ్డు నిర్మించటం —	0.50

ఏజెన్సీ గ్రామాలలో చిన్నగ్రామీణ రోడ్లను నిర్మించటం; ప్రస్తుతమున్నరోడ్లకు మరమ్మతులు

ఈ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చిన్నగ్రామీణ రోడ్లనునిర్మించటానికి, ప్రస్తుతమున్న చిన్నరోడ్లకు మరమ్మతులు చేయటానికగాను, 1959-60 ప్రణాళికలో రు. 0.12 లక్ష కేటాయించబడింది.

ఏజెన్సీ ప్రాంతాల్లో మత్స్య పరిశ్రమాభివృద్ధి

ట్రయిబలు ప్రజలుమత్స్య పరిశ్రమను శాస్త్రీయపద్ధతుల్లో చేపట్టుటను ప్రోత్సహించటానికి, వారికి యీ విషయాలను గురించి శిక్షణయిచ్చేటందుకు గాను యీ జిల్లాలో చేపపిల్లలపెంపకానికి, మత్స్య పరిశ్రమాభివృద్ధికి 1959-60లో రు. 0.015 లక్ష కేటాయించబడింది.

ఏజెన్సీ ప్రాంతాల్లో రేడియోసెట్ల స్థాపన

ఏజెన్సీ గ్రామాల్లో 8 రేడియో సెట్లు నెలకొల్ప టానికి, ఇంతకు ముందే నెలకొల్ప బడిన 14 రేడియో సెట్లను నిర్వహించుటకు గాను యీ జిల్లాకు 1959—60 సంవత్సరానికి రు॥ 0·039లక్ష కేటయించ బడింది.

స్త్రీసంక్షేమం

ఏజెన్సీ ప్రాంతాల్లో స్త్రీసంక్షేమ శాఖలను ఏర్పాటు చేయటం

ట్రయిబలు స్త్రీలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన పద్ధతుల్లో నివసించటాన్నిగూర్చి బోధించే టందుకు, యింతేకాక వారికి తమకుటుంబాలను పొదుపుగా ఎలాసాగించాలి అన్నవిషయాన్ని గురించి, తమ తీరికకాలాన్ని ఎలా సద్వినియోగం చేసికోవాలి అన్నవిషయాన్ని గురించి వివరించటానికి గాను మొదటి ప్రణాళికా కాలాంలో ఆరు స్త్రీసంక్షేమ కేంద్రాలు నెలకొల్పబడినాయి. రెండవ ప్రణాళికాకాలంలో ఇంకా 3 కేంద్రాలు 1956—59లలో నెలకొల్ప బడినాయి. ఈ సంవత్సరం యింకా 3 కేంద్రాలను నెలకొల్పటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.58లక్ష కేటాయించ బడింది. ఇందులో రు. 0.187లక్ష యీ జిల్లాలో ఒక కేంద్రాన్ని కొత్తగాస్థాపించ టానికి, యింతకు ముందుస్థాపించిన కేంద్రాన్ని కొనసాగించటానికి గాను ప్రత్యేకించ బడింది.

ఫీల్డుసిబ్బందికి పునశ్చరణ తరగతులు

ప్రభుత్వం వారిచే నిర్వహింప బడుతున్న వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్ని గురించి స్త్రీసంక్షేమ శాఖయొక్క ఫీల్డుసిబ్బంది తమపరిజ్ఞా

నాన్ని ఎక్కువచేసి కొనేటందుకు గాను యీ పథకం క్రింద ఏజెన్సీ ప్రాంతాల్లో పునశ్చరణ తరగతులు నిర్వహించ బడతాయి. ఈ సంవత్సరం 5 మందికి శిక్షణయివ్వటం కోసం రు. 0.005లక్ష కేటాయించ బడింది.

రోగులు, అవిటివారు మొదలైనవారికి సహాయం

కాయకష్టం చేయలేనట్టి ట్రయిబలు స్త్రీరోగులకు సహాయం చేయటానికి, అవిటివారికి పునరావాసం కల్పించేటందుకు గాను యీ పథకం ఉద్దేశించ బడింది. ఇందుకుగాను యీజిల్లాకు యీ సంవత్సరం రు 0.025లక్ష కేటాయించ బడింది. 13 మంది స్త్రీలకు యీ పథకం క్రింద లాభం చేకూరుతుంది.

వైద్యం

విశాఖపట్టణం జిల్లాలో వైద్యాధికారులచే పర్యటన

ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలకు వైద్య సహాయం చేయటం కోసం పెద్దవలస, సీతంపేటలలో ఉన్న ప్రధాన వైద్యాలయాల వైద్యాధికారి మెటర్నిటీ అసిస్టెంటుతో కలసి పదుంరోజుల కొకసారి శ్రీకాకుళం, విశాఖపట్టణంజిల్లాల్లోని ఏజెన్సీగ్రామాల్లో పర్యటిస్తారు. 1957—58లో యీ పథకం ప్రారంభించ బడింది. ఈసంవత్సరం కూడ కొనసాగించ బడుతుంది. ఇందుకు రు. 0.012లక్ష కేటాయించ బడింది.

తోనంలో వైద్యశాల ప్రారంభించటం

శ్రీకాకుళం జిల్లాలోని తోనంలో ఒకవైద్యశాల 1957—58లో, యీ ప్రాంతంలో ట్రయిబలు ప్రజలకు యింక ఎక్కువవైద్య సౌకర్యాలను కలిగించటంకోసం, ప్రారంభించబడింది. రు. 0.20లక్ష ఖర్చుతో యీ సంవత్సరంలో కూడ యీ వైద్యశాలను కొనసాగించటానికి ప్రతిపాదించ బడింది.

సీతంపేటలో సంచార వైద్యదళం

ఏజెన్సీ ప్రాంతాల్లోని, ట్రయిబలు ప్రజలకువైద్య సహాయం అందచేయటం కోసం సీతంపేటలో 1958—59లో ప్రారంభించ బడిన సంచారవైద్య దళం రు. 0.67లక్ష ఖర్చుతో యీ సంవత్సరం కూడ కొనసాగించ బడుతుంది.

సీతంపేటలో వైద్యాలయ భవననిర్మాణం
సిబ్బందికి వసతిగృహాల నిర్మాణం

ప్రస్తుతం సీతంపేటలోని వైద్యాలయం పాకలో నెలకొల్పబడిఉన్నది. ఇందువల్లయీ వైద్యాలయానికి పక్కాభవనాన్ని, సిబ్బందికి వసతిగృహాలను నిర్మించటం 1958—59లో ప్రారంభించ బడింది. ఈభవనాల నిర్మాణంపూర్తి చేయటంకోసం 1959—60 సంవత్సరానికి రు. 0.16లక్ష కేటాయించ బడింది.

భద్రగిరిలో ఆసుపత్రిని ఏర్పాటు చేయటం

ఈపథకం క్రింద ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలవైద్యావసరాలను అదుకొనేటందుకు గాను భద్రగిరి(ఎల్విన్ పేట)లో ఒక ఆసుపత్రిని ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు ప్రణాళికలో రు. 0.28లక్ష కేటాయించ బడింది.

ప్రజారోగ్యం
ఏజెన్సీ ప్రాంతాలలో మలేరియా వ్యాధినివారణ కార్యక్రమం

ఆంధ్రలోని ఏజెన్సీప్రాంతాల్లో మలేరియావ్యాధి ఎక్కువగా ప్రబలిఉన్నది. మలేరియావ్యాధి నివారణచర్యలు మొదటి ప్రణాళికా కాలంలో ప్రారంభించ బడినాయి. రెండవ ప్రణాళికా కాలంలో కూడకొనసాగించ బడుతున్నాయి. ఈ సంవత్సరం రు. 5.00లక్షల మొత్తం ఆంధ్రలోని యితర ఏజెన్సీ ప్రాంతాలకు కూడ యీ చర్యల్ని విస్తరింపచేసే నిమిత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.62లక్ష యీజిల్లాకు ప్రత్యేకించ బడింది.

ఏజెన్సీ ప్రాంతా లలోప్రసూతి, శిశుఆరోగ్య కేంద్రాలు

శిశుమరణాలను అరికట్టేటందుకుగాను 1957-59 సంవత్సరాల్లో 3 ప్రసూతి, శిశుఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేయబడినాయి. ఈ సంవత్సరం

యింకా ఒక కేంద్రాన్ని స్థాపించటానికి ప్రతిపాదింపబడింది. పాతకేంద్రాన్ని కొనసాగించటానికీ, క్రొత్తకేంద్రాన్ని స్థాపించటానికిగాను 1959-60 ప్రణాళికలో రు. 0.73 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 0.15 లక్ష యీ జిల్లాకు ప్రత్యేకించబడింది.

ఏజెన్సీ ప్రాంతాలలో బావుల త్రవ్వకం

ఏజెన్సీ ప్రాంతాలలో పరిశుభ్రమైన మంచినీటి సరఫరా సౌకర్యాలు లేనందువల్ల, ట్రయిబల్ ప్రజలు వాగులనుండి, కుంటలనుండి లభ్యమయ్యే నీటిని వాడుకొంటున్నారు. ఈ నీరు ఆరోగ్యానికి చాలహానికరం. ట్రయిబలు ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటి సౌకర్యాన్ని కలిగించేనిమిత్తం రు. 0.51 లక్షవ్యయంతో యీ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో 12 బావులను త్రవ్వటానికి ప్రతిపాదింపబడింది.

స్వచ్ఛంద సంస్థలకు సహాయం

ఆంధ్రలోని ఏజెన్సీ ప్రాంతాలలో సంక్షేమ కార్యక్రమాల్ని అమలు జరుపుతున్న స్వచ్ఛందసంస్థలకు ఆర్థికసహాయం చేయటానికిగాను 1959-60 సంవత్సరానికి రు. 0.10 లక్ష కేటాయించబడింది. ఈ జిల్లాలోని స్వచ్ఛందసంస్థలకు కూడ యీ పథకంక్రింద సహాయం లభిస్తుంది.

స్త్రీ సంక్షేమం

వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలు

విద్యావంతులయికూడ నిరుద్యోగులుగానున్న తక్కువ ఆదాయం వచ్చే తరగతి కుటుంబాలకు చెందిన బాలికలకు సహాయం చేయటంకోసం 1958-59 సంవత్సరంలో యీ జిల్లాలోని శ్రీకాకుళంలో వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ఒకటి ఏర్పాటు చేయబడింది. ఇందులో టైపురైటింగు, షార్టుహ్యాండు, బుక్-కీపింగు, అకౌంటెన్సీ, సెక్రటేరియల్ కోర్సులలో శిక్షణ యివ్వబడుతుంది. ఈ కేంద్రాన్ని కొనసాగించటానికి, 30 మంది అభ్యర్థులను చేర్చుకోవటానికి.

అభ్యర్థులు చేరటానికివచ్చేపక్షంలో యింకా ఎక్కువమందిని చేర్చుకోవటానికి గాను 1959—60 సంవత్సరానికి రు. 0·160 లక్షకేటాయించ బడింది:

ప్రస్తుతమున్న స్త్రీ సంక్షేమ శాఖ విభాగాల అభివృద్ధి

స్త్రీ సంక్షేమ శాఖ కార్యక్రమాలను తీవ్రతరం చేయటానికి, అవి మరింత ప్రయోజనకరంగా ఉండేటట్లు చేయటానికిగాను దృశ్యశ్రవణ పరికరాలు, సౌండు ప్రాజెక్టర్లు, విద్యాబోధన పటాలు, కెమేరాలు, రేడియోలు, సైకిళ్లు, కుట్టు మిషనులు మొదలయినటువంటి పరికరాలను, ఇతర ముఖ్య సామగ్రిని ఆంధ్రలో ప్రస్తుతమున్న 12 స్త్రీసంక్షేమ శాఖ విభాగాలకు రు. 0.10 లక్ష వ్యయంతో 1959—60 లో సరఫరాచేయటానికి ప్రతిపాదించబడింది. ఇందుకోరు. 300 లు యీ జిల్లాకు కేటాయించబడినాయి

సాంఘిక సంక్షేమం

సాంఘిక సంక్షేమ విస్తరణ కేంద్రాలు

ప్రస్తుతమున్న 2 సంక్షేమ విస్తరణ కేంద్రాలను, కో-ఆర్డినేటెడ్ ప్యాటర్న్ సంక్షేమవిస్తరణ కేంద్రాన్ని నిర్వహించటానికి, ఈ జిల్లాలోని మొదటి దశ బ్లాకుల్లో అదనంగా ఒక కో-ఆర్డినేటెడ్ ప్యాటర్న్ పద్ధతిని మరొక ప్రాజెక్టును ప్రారంభించడానికి రాజ్య ప్రభుత్వవాటాక్రింద ప్రణాళికలో ఈసంవత్సరం రు· 0.386 లక్ష మొత్తం కేటాయించ బడింది. వీటికి అయ్యే ఖర్చును బ్లాకులు, కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డు, రాజ్యప్రభుత్వం 5:12:6 నిష్పత్తిలో భరిస్తాయి. ప్రజలనుండి సేకరించబడే మాచింగు విరాళాలు కూడ ఇందుకు తోడవుతాయి.

సాంఘిక, నైతిక పునరుద్ధరణ, సంరక్షణ కార్యక్రమాలు

నైతిక పునరుద్ధరణ కేంద్రాలనుండి విడుదల చేయబడిన స్త్రీలకోసం రాజ్యస్థాయిలో ఒకసదనాన్ని, 14 జిల్లా ఆశ్రయ కేంద్రాలను (3 పురుషులకు, 11 స్త్రీలకు) ప్రారంభించడానికి, ఇంతేకాక రాజ్యంలో యిదివరకే నెలకొల్ప బడిన రాజ్యస్థాయి సదనాలను, జిల్లా ఆశ్రయ కేంద్రాలను కొనసాగించేటందుకు

ఆయ్యేకట్టులో రాజ్య ప్రభుత్వం వాటా క్రింద 1959-60 ప్రణాళికలో రు. 6.32 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందు రు. 0.153 లో లక్ష యీ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ జిల్లాలో శ్రీకాకుళం నెలకొల్పబడిన ఒక జిల్లా ఆశ్రయ కేంద్రం కొనసాగింపుకు పై సొమ్ము వినియోగించ బడుతుంది.

మునిసిపలు రోడ్లు, అభివృద్ధి పనులు

మునిసిపాలిటీల, రెండు పట్టణ పంచాయతీల యొక్క ఆదాయమార్గాలను అభివృద్ధిపరచే ఉద్దేశంతోను, స్థానిక ప్రజలకు మరికొన్ని సౌకర్యాలను కలగ చేసే ఉద్దేశంతోను రెండవ ప్రణాళికలో రు. 47.54 లక్షల మొత్తం కేటాయించ బడింది. దీర్ఘకాలిక ఋణాల రూపంలో ఆర్థిక సహాయం కలుగచేయడానికి ఈ మొత్తం వినియోగించ బడుతుంది. ఇందులో రు. 21.42 లక్షలు మొదటి మూడు సంవత్సరాలలో ఖర్చుచేయబడ్డాయి. ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 11.59 లక్షల మొత్తం కేటాయించ బడింది. అందులో రు. 0.15 లక్ష మొత్తం 1958—59లో టౌను ప్లానింగు డైరెక్టరు కార్యాలయంలో నియమించబడిన అవసరపు సిబ్బందిని కొనసాగించడానికి వినియోగించ బడుతుంది. మిగిలిన రు. 11.44 లక్షలలోను, రు. 0.40 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. ఋణం మొత్తం, స్థానికసంస్థ పేరు, పని వివరం ఈ దిగువ తెలుప బడ్డాయి.

స్థానికసంస్థ పేరు	పని వివరము	అప్పు మొత్తం (రూపాయలు లక్షలలో)
శ్రీకాకుళం పురపాలకసంఘం	మార్కెటుకు అభివృద్ధి పనులు	0.10

రేడియో ప్రసారం

కమ్యూనిటీ రేడియోసెట్ల స్థాపన, నిర్వహణ

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 420 కమ్యూనిటీ రేడియో సెట్లను నెలకొల్పటానికి ప్రతిపాదించబడింది. ఇందులో 212 సెట్లు మాత్రం

1956—59 సంవత్సరాల కాలంలో యీ జిల్లాలో నెలకొల్పబడినాయి. ఈ సంవత్సరంలో యీ జిల్లాలో 100 కమ్యూనిటీ రేడియో సెట్లను నెలకొల్పటానికి, 1-4-1959 తేదీకి పూర్వం నెలకొల్పబడిన అన్ని సెట్లనూ నిర్వహించడానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.312 లక్ష మొత్తం కేటాయించబడింది.

ప్రచారం

రెండవ పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా అమలుపరచటం కోసం ప్రణాళికను గురించి ప్రజలలో శ్రద్ధాసక్తులు కలిగేటట్లు చేసేటందుకు, వారి సంపూర్ణసహకారాన్ని పొందేటందుకు, వారు యీ కార్యక్రమంలో ఎక్కువగా పాల్గొనేటట్లు చేసేటందుకుగాను వివిధ ప్రచార సాధనాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలనుగురించి ప్రచారంచేయటం కోసం 1956—57 లో ఏకీకృత కార్యక్రమం ఒకటి ప్రారంభించ బడింది. ఈ కార్యక్రమాన్ని కొనసాగించటానికి ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 6.80 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 43,917 లు యీ జిల్లాలో క్రిందివిధంగా వినియోగించ బడతాయి.

		రూపాయలు
1.	పర్సనల్ అసిస్టెంట్లు, యితర సిబ్బందికి జీతాలు	5,987
2.	సంచార ప్రచార వ్యానులకు పెట్రోలు, యితర ఖర్చులకు... ...	1,200
3.	జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయబడే ప్రదర్శనలో పాల్గొనేటందుకు ...	250
4.	సంగీత నాటకోత్సవాలు ఏర్పాటుచేయడానికి	500
5.	జిల్లా, తాలూకా కేంద్రాలలో ప్రణాళికా వార్షికోత్సవాలు ఏర్పాటు చేయటానికి ...	900

6.	జిల్లాలో పనిచేస్తున్న బుర్రకథ దళాల నిర్వహణకు.	....	2,280
7.	సంచార వ్యానులకు పరికరాలు	...	32,800
	మొత్తం		43,917

అర్థగణాంకశాఖ

1959—60 లో యీ జిల్లాలో ఒక జిల్లా గణాంకశాఖ ఏర్పాటు చేయబడుతుంది. ఒక జిల్లా గణాంకాధికారి (గెజిటెడ్), ఒక ఎకనామిక్ ఇన్వెస్టిగేటరు, ఒక అప్పరు డివిజనుగుమాస్తా, ఇద్దరు జవానులు యిందులో నియమించబడతారు. జిల్లాస్థాయిలో రాజ్యంయొక్క గణాంక సేకరణ కార్యక్రమాలను సమన్వయ పరచటానికి, సేకరించబడి సంకలనం చేయబడే గణాంక వివరాలలో లోపాలులేకుండా ఉండేటట్టు చేయటానికి "లయజన్ ఏజెన్సీ"గా జిల్లా గణాంక విభాగం పనిచేస్తుంది. ఇందుకోసం 1959—60 ప్రణాళికలో రు. 0.10 లక్ష యీ జిల్లాకు కేటాయించబడింది.

తంతి తపాలా సౌకర్యాలు

1959—60 లో 32 తపాలా ఆఫీసులను ప్రారంభించటానికి, యింతేకాక మూడు (సంయుక్త) తంతి కార్యాలయాలను సీతంపేట, గుమ్మలక్ష్మీపురం, గారలలో ప్రారంభించటానికి ప్రతిపాదింపబడింది. నౌపాడ, సోంపేటలలో మూడు టెలిఫోను ఎక్స్ఛేంజీలను, పాలకొండలో ఒక పబ్లిక్ కాల్ ప్రారంభించటానికికూడ ప్రతిపాదింపబడింది.

రైలు మార్గాలు

శ్రీకాకుళం జిల్లాలో రైలు మార్గాలకు సంబంధించి 1959—60 లో క్రింది కార్యక్రమం అమలు జరుప బడుతుంది.

వరుస సంఖ్య — పనివివరము

ఇచ్ఛాపురం—వాల్తేరు సెక్షను

1. ఇచ్ఛాపురంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని విస్తరింప చేయటం, నాలుగు సీట్ల సెప్టిక్ ట్యాంకు మురుగు దొడ్లను ఏర్పాటు చేయటం.

2. ఝాడుపూడులో ప్రయాణీకుల ప్లాటుఫారంను విస్తరింప చేయటం, చుట్టూరా తీగ కంచెవేయటం.

3 సోంపేటలో గూడ్సుషెడ్డుసౌకర్యాలను కలిగించటం; వాటరుషెల్టరును ఏర్పాటు చేయటం.

4. బారువలో తీగకంచె వేయటం; వాటరు షెల్టరు ఏర్పాటు చేయటం.

5. పలాసలో నీటిసరఫరాను అధికం చేయటం; రెండు టపరు లైట్లను ఏర్పాటు చేయటం; ఇనస్పెక్టింగు సిబ్బందికి రెస్టుహౌస్ నిర్మాణం; ప్లాటుఫారం మీద, అప్రోచ్ రోడ్డుమీద అదనంగా లైట్లను ఏర్పాటు చేయటం;

6. పూండిలో 4అం. వ్యాసం ఉండే గొట్టపు బావి ఏర్పాటు చేయటం;

7, రౌతుపురంలో వెయిటింగు హాలు నిర్మాణం;

8. నౌపడలో మూడవ రిసెప్షన్ లైను నిర్మించటం; నీటిసౌకర్యం కలిగించటం; రెండవ తరగతి వైద్యాలయం ఏర్పాటు చేయటం; కొత్తసహకార స్టోరు భవన నిర్మాణం; ప్లాటుఫారం మీద అదనంగా లైటింగు సౌకర్యాల ఏర్పాటు; అప్రోచ్ రోడ్డు నిర్మాణం.

9. దండుగోపాలపురంలో వెయిటింగు హాలు నిర్మాణం ;

10. కోటబొమ్మళిలో క్రొత్త పార్సెల్ మరియు గూడ్సు గిడ్డంగి నిర్మాణం:

11. ఉర్లాంలో ప్లాటుఫారంకు గచ్చు చేయటం;

12. శ్రీకాకుళం రోడ్డు స్టేషన్‌లో మూడవ రిసెప్షన్ లైను, జి.ఆర్.పి. ఔటుపోస్టు. జి. ఆర్. పి. ముఖ్యసిబ్బందికిగాను ఒకయూనిట్టు రెండవ తరగతి, నాలుగు యూనిట్లు ఒకటవ తరగతి ఇళ్ళ నిర్మాణం.

13. దుసిలో పార్సెళ్ళను నిలువచేయుటకు గాను పనికిరాని రెండు వాగను బాడీలను నెలకొల్పటం.

14. పుందూరు స్టేషనులో కంబైండు గూడ్సుషెడ్డు, పార్సెల్ గిడ్డంగి నిర్మాణం; స్టేషనులోను, గూడ్సు షెడ్డులోను విద్యుచ్ఛక్తి దీపాలను సమకూర్చటం: ప్లాటుఫారం మీద మూడు సీట్ల సెప్టిక్ ట్యాంకు లెట్రిన్ ఏర్పాటు చేయటం.

15. సిగడంలో మూడవ రిసెప్షను లైను నిర్మించడం, ప్లాటుఫారంకు గచ్చు చేయటం.

16. గరివిడిలో మూడవ రిసెప్షను లైనును ఏర్పాటు చేయటం; ప్రస్తుత మున్న తూనిక యంత్రాన్ని మార్చి 40 టన్నుల క్రొత్తతూనిక యంత్రాన్ని నెలకొల్పడం.

17. నెల్లిమర్లలో మూడవ రిసెప్షను లైనును ఏర్పాటు చేయటం: స్టేషను చుట్టు పొట్టిగోడపై తీగ కంచెను వేయడం; ప్లాటుఫారం మీద నీటి కొళాయి ఏర్పాటు చేయడం.

18 పార్వతీపురంలో గూడ్సు షెడ్డు సౌకర్యాలు కలిగించటం విద్యుతీకరణాన్ని విస్తృత పరచటం; ప్లాటుఫారం మీద రెండు సీట్ల సెప్టిక్ ట్యాంకు లెట్రిన్‌ను ఏర్పాటు చేయడం

19. సీతానగరంలో మూడవ రిసెప్షను లైనును ఏర్పాటు చేయటం; మంచి నీటి సౌకర్యాలను కలిగించటం.

20. బొబ్బిలిలో గూడ్సుషెడ్డు సౌకర్యాలను కలిగించడం; వెయిటింగు హాలుచుట్టూరా జాఫరీతో పొట్టిగోడ నిర్మించడం; వెయిటింగు హాలును విస్తృత పరచడం; గూడ్సుషెడ్డు దగ్గర కొళాయి, నీటి సౌకర్యాలు

కలిగించడం; డ్రెయినులను సమకూర్చడం; లోడింగ్ ప్లాటుఫారంను విస్తృత పరచడం; జి. ఆర్. పి. ఔట్ పోస్టును ఏర్పాటు చేయడం, జి. ఆర్. పి. ముఖ్యసిబ్బందికి రెండు యూనిట్ల మొదటి తరగతి ఇళ్ళ నిర్మాణం; ప్లాటుఫారం మీద నీటి సౌకర్యాలు, లైటింగు సౌకర్యాలు కలిగించడం; అప్రోచ్ రోడ్డు నిర్మాణం.

21. డొంకిన వలసలో మూడవ తరగతి వెయిటింగు హాలును 500 చదరపు అడుగులకు విస్తృత పరచటం: నీటి సౌకర్యాలు కలిగించడం; నాలుగు దీప స్తంభాలను నెలకొల్పటం, (ఒకటి వెయిటింగు హాలు వద్ద, ఒకటి బుకింగ్ ఆఫీసువద్ద).

22. కోమటిపల్లిలో వాటరు షెల్టరు నెలకొల్పటం.

23. గజపతినగరం వెయిటింగు హాలును విస్తృత పరచటం.
సిగడం—చీపురుపల్లి మధ్య క్రాసింగ్ స్టేషను నెలకొల్పటం.
పలాస—పూండి మధ్య క్రాసింగ్ స్టేషను నెలకొల్పటం.
కోట బొమ్మలి—తిలారు మధ్య క్రాసింగ్ స్టేషను నెలకొల్పటం.

శ్రీకాకుళం జిల్లా ప్రణాళిక, అభివృద్ధిసంఘం సభ్యుల జాబితా

జిల్లాకలెక్టరు — అధ్యక్షుడు
జిల్లాప్లానింగు ఆఫీసరు — కార్యదర్శి

1. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు. డి. శ్రీకాకుళం
2. జిల్లా వ్యవసాయశాఖాధికారి, శ్రీకాకుళం
3. అదనపు జిల్లా వ్యవసాయశాఖాధికారి, శ్రీకాకుళం
4. సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు, శ్రీకాకుళం
5. సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు, పార్వతీపురం
6. జిల్లా వైద్యశాఖాధికారి, శ్రీకాకుళం

7. జిల్లా పశువైద్యశాఖాధికారి, శ్రీకాకుళం
8. జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం
9. ప్రత్యేక జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీకాకుళం
10. జిల్లా విద్యాశాఖాధికారి, విజయనగరం
11. డివిజనల్ ఇంజనీరు (విద్యుచ్ఛక్తి) శ్రీకాకుళం
12. జిల్లా పంచాయతి ఆఫీసరు, శ్రీకాకుళం
13. డివిజనల్ ఇంజనీరు(ప్రైవేట్) శ్రీకాకుళం
14. వాణిజ్య, పరిశ్రమలశాఖ అసిస్టెంటుడైరెక్టరు, శ్రీకాకుళం
15. జిల్లా సంక్షేమశాఖాధికారి, శ్రీకాకుళం
16. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్, విజయనగరం
17. పోలీసు సూపరింటెండెంటు, విజయనగరం
18. జిల్లా అటవీశాఖాధికారి, విజయనగరం
19. జిల్లా ఆర్గనైజరు, జాతీయ పొదుపుపథకం, శ్రీకాకుళం
20. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, నారాయణపురం ప్రాజెక్టు
21. ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టరు, విశాఖపట్టణం
22. అసిస్టెంటు రేడియోఇంజనీరు, విశాఖపట్టణం
23. అసిస్టెంటుఇంజనీరు, స్థానికాభివృద్ధిపనులు, శ్రీకాకుళం
24. అసిస్టెంటు ఉమన్ వెల్‌ఫేర్ ఆఫీసరు, శ్రీకాకుళం
25. అసిస్టెంటుకలెక్టరు, టెక్కలి
26. సబ్‌కలెక్టరు, పార్వతీపురం
27. రెవిన్యూడివిజనల్ ఆఫీసరు, శ్రీకాకుళం
28. శ్రీకాకుళం జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుయొక్క పర్సనల్ అసిస్టెంటు -

29. బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు, గారబ్లాకు
30. ,, ఇచ్ఛాపురం
31. ,, ఆముదాలవలస
32. ,, పాలకొండ
33. ,, సోంపేట
34. ,, మందస
35. ,, నరసన్నపేట
36. ,, సర్వకోట
37. ,, కోటబొమ్మలి
38. ,, సీతంపేట
39. ,, భద్రగిరి
40. ,, షేర్‌మహమ్మద్‌పురం
41. ,, మురపాక
42. ,, రామభద్రాపురం
43. ,, బొబ్బిలి
44. ,, సరిబుజ్జలి
45. శ్రీకాకుళం సహకార సెంట్రల్‌బ్యాంకు స్పెషల్‌ఆఫీసరు
46. విజయనగరం సహకార సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షుడు
47. అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరు (ఇన్‌స్పెక్షన్) విశాఖపట్టణం
48. ప్రత్యేక జిల్లావిద్యాశాఖాధికారి (ఏజెన్సీ) కాకి ‧ డ
49. ఏజెన్సీ వ్యవసాయశాఖాధికారి, కాకినాడ
50. జిల్లా ఆరోగ్యశాఖాధికారి, శ్రీకాకుళం
51. సహకార సంఘాల ప్రత్యేకడిప్యూటి రిజిస్ట్రారు, ఆముదాలవలస
52. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు (బిల్డింగ్ విశాఖపట్టణం)

అనధికారసభ్యులు

1. శ్రీ రాజగోపాలరావు, ఎం.పి., ఆముదాలవలస
2. శ్రీ బి. సత్యనారాయణరావు, ఎం.పి., రాజాపురం
3. శ్రీ డి. సూరిదొర, ఎం.పి., సరికి
4. శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు, ఎం.ఎల్ సి., పార్వతీపురం
5. శ్రీ బి. కూర్మన్న, ఎం.ఎల్.సి., టెక్కలి
6. శ్రీ టి రాఘవదాస్, ఎం.ఎల్.సి., సిద్ధాంతం
7. శ్రీ పి సూర్యనారాయణ, ఎం.ఎల్.ఎ., శ్రీకాకుళం
8. శ్రీ టి. పాపారావు, ఎం.ఎల్.ఎ., తొగరం
9. శ్రీ ఎం. సత్యనారాయణరాజు, ఎం.ఎల్.ఎ., మెరకముడిదం
10. శ్రీ కె. పున్నయ్య, ఎం.ఎల్.ఎ., శ్రీకాకుళం
11. శ్రీ పి. యన్. అప్పారావు, ఎం ఎల్.ఎ., పాలకొండ
12. శ్రీ సి. హెచ్. శ్రీరంగనాయకులు, ఎం.ఎల్.ఎ., రాజాం
13. శ్రీ సి. హెచ్. సత్యనారాయణ, ఎం.ఎల్.ఎ., షెర్ మహమ్మద్ పురం
14. శ్రీ ఎ. లక్ష్మనాయుడు, ఎం.ఎల్.ఎ., తాడికొండ
15. శ్రీ వి. చంద్రచూడమణిదేవ్, ఎం.ఎల్.ఎ., కురుపం
16. శ్రీ కె. సీతారామస్వామి, ఎం.ఎల్.ఎ., బొబ్బిలి
17. శ్రీ పి. రామస్వామి, ఎం.ఎల్.ఎ., రివిటి
18. శ్రీ బి రాజయ్య, ఎం ఎల్.ఎ., సాలూరు
19. శ్రీ ఎ. ఎరుకునాయుడు, ఎం.ఎల్.ఎ., సాలూరు
20. శ్రీ యస్ జగన్నాథం, ఎం.ఎల్.ఎ., శ్రీకాకుళం
21. శ్రీ పి. గున్నయ్య, ఎం.ఎల్.ఎ., చినబొండపల్లి
22. శ్రీ ఎల్. లక్ష్మణదాసు, ఎం.ఎల్.ఎ., పాతపట్నం

23. శ్రీ ఎన్. రాములు, ఎం.ఎల్ ఎ.. పలాస
24. శ్రీ ఆర్. ఎల్. నరసింహం, ఎం.ఎస్.ఎ., శ్రీకాకుళం
25. శ్రీ జి. లచ్చన్న, ఎం.ఎల్.ఎ., బారువ
26. శ్రీ వి. రంగబాబు, ఎం.ఎల్.ఎ., ఇచ్ఛాపురం
27. శ్రీ పి. మోహనరావు. జగతి
28. శ్రీ ఎ. అప్పారావు, సోరుబిజ్జ
29. శ్రీ టి. సత్యనారాయణ, అధ్యక్షుడు, పంచాయతిసమితి, గార
30. శ్రీ వై. కుప్పేశ్వరరావు, పాలకొండ
31. శ్రీ జి. ఎల్. నాయుడు, రామచంద్రపల్లి
32. శ్రీ ఎస్. శ్రీనివాసశెట్టి, వొమ్మిరిపల్లి
33. శ్రీ మహమ్మద్ సమీఉద్దీన్ సాహెబ్, ఇచ్ఛాపురం
34. శ్రీ కె. నరసయ్య, బారువ
35. శ్రీ జి. రాజారావు, గుటువిల్లి
36. శ్రీ ఆర్. రామమూర్తి, కుర్రుడు
37. శ్రీ ఎం. చంద్రశేఖరరావు. చల్లవాని పేట
38. శ్రీ వి. జగన్నాథం, కడుము
39. శ్రీ ఎం. స్వామినాయుడు, పిదంగి
40. శ్రీ టి. ఎస్. గుప్త, నరసన్నపేట
41. శ్రీ హెచ్. హరికృష్ణచౌదరి, బ్రాహ్మణతర్ల
42. శ్రీ సి. హెచ్. అచ్యుతరావు, బొబ్బిలి
43. శ్రీ బి. ఎం. రెడ్డి, టెక్కలి
44. శ్రీ జి. భోగయ్య, బారువ
45. శ్రీ సి. హెచ్. నరసింహం, శ్రీకాకుళం
46. శ్రీ ఎ. గంగయ్య, ఛైర్మెన్, బొబ్బిలి
47. శ్రీమతి మజీద్ హాషీమ్ ఆలిఖాన్, స్త్రీలప్రతినిధి

PRINTED AT OSMANIA PRINTING WORKS, SECUNDERABAD,
FOR THE DIRECTOR, GOVERNMENT PRESS,
ANDHRA PRADESH.